www.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 13-12-2024 | సంపుటి: 21 | సంచిక: 85 | పేజీలు: 12+12 వెల: రూ. 7/-

Published from Vijayawada Circulated from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



రాజధాని అభివృద్ధికి

## అడుగులు

- ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు భారీగా నిధులు మంజూరు
- అమరావతిని గ్రీన్ అండ్ స్మార్ట్ సిటీగా మార్చేందుకు నిధులు
- వివిధ బ్యాంకుల నుంచి రూ. 15 వేల కోట్ల రుణాలకు వెసులుబాటు
- వెసులుబాటు కల్పిస్తూ కేంద్రం బడ్జెట్‌లో ఆమోదం

2

12మంది మావోల మృతి

# ఛత్తీస్‌ఘఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్..

**బస్తర్ (నినాదం):** ఛత్తీస్‌గఢ్‌లోని అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో పోలీసులు, మావోయిస్టులకు మధ్య భీకర ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు మృతిచెందారు. దంతేవాడ, నారాయణపూర్ సరిహద్దుల్లోని దక్షిణ అబూజ్‌మడ్ అడవుల్లో భద్రతా సిబ్బంది మావోయిస్టుల కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులకు ఎదురుపడిన మావోయిస్టులు కాల్పులకు పాల్పడ్డారు. ప్రతిగా భద్రతా బలగాలు జరిపిన కాల్పుల్లో మావోయిస్టులు మరణించారు. గురువారం ఉదయం 3 గంటల నుంచి ఎదురుకాల్పులు కొనసాగుతున్నా యని బస్తర్ పోలీసులు వెల్లడించారు. కూంబింగ్‌లో నారాయణ పూర్, దంతెవాడ, జగదల్‌పూర్, కొండగాల్ జిల్లా భద్రతా బలగాలతోపాటు డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, సీఆర్‌పీఎఫ్ బలగాలు పాల్గొన్నాయి. కాగా, నవంబర్ 30న ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం చెల్పాక-ఐలాపూర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్ జరిగిన విషయం తెలిసిందే. మావోయిస్టులు, పోలీసులకు మధ్య భీకరపోరులో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు.



ఇందులో ఒకరు మహిళా మావోయిస్టు ఉన్నారు. రెండు ఏకే 47 తుపాకులతో పాటు మరో ఐదు ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతుల్లో ఆరుగురు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారు కాగా, తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం రాణాపూర్ గ్రామానికి చెందిన ఏగోలపు మల్లయ్య ఉన్నారు.

వజ్రాల కిరీటం

## విరాళం



2

న్యూఢిల్లీ: మతసామరస్యానికి ప్రతీకగా ఓ ముస్లిం కళాకారుడు భక్తిని చాటుకున్నాడు. తమిళనాడులోని తిరుచ్చిలో గల ప్రఖ్యాత శ్రీరంగం రంగనాథర్ ఆలయానికి 600 వజ్రాలతో ప్రత్యేకంగా తయారు చేసిన కిరీటాన్ని విరాళంగా ఇచ్చారు.

మతపరమైన పిటిషన్ల

## నిరాకరణ



- మతపరమైన స్థలాలపై వ్యాజ్యాలను స్వీకరించకూడదు
- పెండింగ్ కేసులపైనా తీర్పులు ఇవ్వొద్దు!
- దిగువ న్యాయస్థానాలకు సుప్రీం కోర్టు ఆదేశాలు

2

వైసీపీని వీడుతున్న

## ముఖ్యనేతలు

అదే కోవలో భీమవరం

మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

2

18 ఏళ్లకే ప్రపంచ

## చెస్ ఛాంపియన్

పిన్నవయస్సులో ఛాంపియన్‌గా అవతరించిన గుకేశ్



- గుకేశ్‌కు రాష్ట్రపతి, ప్రధాని అభినందనలు
- మన దేశం గర్వపడేలా చేశారంటూ రాష్ట్రపతి ట్వీట్
- గుకేశ్ పేరు సుస్థిరంగా నిలుస్తుందన్న ప్రధాని మోదీ

2

జీరో డ్రాపవుట్స్, ఎన్ రోల్ మెంట్‌పై

## దృష్టి సారించాలి

2

కలెక్టర్లకు మంత్రి నారా లోకేశ్ ఆదేశం

అమరావతిలో జిల్లా కలెక్టర్లతో సమావేశం



**అమరావతి:** గత ఐదేళ్లలో విద్యారంగాన్ని పట్టించుకోలేదని, రాబోయే ఐదేళ్లలో మౌలిక సదుపాయాలు, ఫలితాలపై దృష్టిసారించి ఏపీ మోడల్ విద్యావ్యవస్థ రూపకల్పనకు అధికారులంతా నడుంబిగించాలని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. సచివాలయంలో కలెక్టర్ల సమావేశంలో మానవవనరుల శాఖపై సమీక్షలో మంత్రి స్పష్టం చేశారు.

విద్యార్థులపైకి

## దూసుకెళ్లిన లారీ..

నలుగురు పిల్లలు మృతి



రోడ్డుపై వేగంగా వెళ్లిన లారీ అదుపుతప్పింది. విద్యార్థుల మీదకు దూసుకెళ్లి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో నలుగురు పిల్లలు మరణించారు. కేరళలోని పాలక్కాడ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది.

– తిరువనంతపురం

2

వన్ నేషన్

## వన్ ఎలక్షన్

జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం

పార్లమెంట్‌లో బిల్లు పెట్టేందుకు సిద్దమైన కేంద్రం



**న్యూఢిల్లీ, (నినాదం):**

జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం లభించింది. ఈ మేరకు పార్లమెంట్‌లో వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు పెట్టేందుకు కేంద్రం సిద్దమైంది. గతంలోనే జమిలి ఎన్నికలకు సంబంధించి కోవింద్ కమిటీ సిఫార్సులకు కేబినెట్ ఆమోదముద్ర వేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం కొనసాగుతున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే జమిలి ఎన్నికల బిల్లు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. మొత్తం రెండు దశల్లో ఈఎన్నికలు... తొలిదశలో పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు.. అవిపూర్తైన వందరోజుల్లోపు స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుగుతాయి. దీనికోసం దేశవ్యాప్తంగా ఒకే ఓటరు జాబితాను ఉపయోగించబోతున్నారు. జమిలి ఎన్నికలు.. అంటే.. వన్‌నేషన్, వన్ ఎలక్షన్. దేశానికి ఒక్కసారే ఎన్నికలు.. మిగిలిన ఐదేళ్లు పరిపాలనపై దృష్టిపెట్టాలన్న దృక్పథంతో జమిలిని తెరపైకి తీసుకొచ్చారు.

2

## వైసీపీ మరో దెబ్బ

- పార్టీని వీడిన మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి వరుస దెబ్బలు తగులుతున్నాయి. కీలక నేతలు పార్టీని వీడుతున్నారు. ఆ క్రమంలో మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు మీడియా సమావేశంలో వెల్లడించారు. తన రాజీనామా లేఖను పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్, పార్టీ ఉత్తరాంధ్ర సమన్వయకర్త విజయసాయిరెడ్డికి పంపానన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాలని వైఎస్ జగన్‌కు అవంతి శ్రీనివాస్ సూచించారు. ఐదేండ్లు పాలించాలని కూటమికి రాష్ట్ర ప్రజలు తీర్పు చెబితే కనీసం ఐదు నెలలు కూడా టైం ఇవ్వకుండా ధర్నాలు అంటే ఎలా అని ప్రశ్నించారు. పార్టీ అంటే ప్రజాస్వామ్య బద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. గత ఐదేండ్లు పార్టీ కార్యకర్తలు నలిగిపోయారన్నారు. తాడేపల్లిలో కూర్చుని ఆయన (జగన్) ఆదేశాలిస్తే.. క్షేత్రస్థాయిలో కార్యకర్తలు ఇబ్బంది పడ్డారని పేర్కొన్నారు.

2

## రాజమండ్రి నుంచి ఢిల్లీకి విమాన సర్వీసులు



**అమరావతి:** ఏపీలోని రాజమండ్రి నుంచి నేరుగా ఢిల్లీ, ముంబాయి విమాన సర్వీస్ గురువారం నుంచి ప్రారంభ మయ్యింది. ఢిల్లీ నుంచి రాజమండ్రి మధురపూడి ఎయిర్‌పోర్టుకు మొదటిసారిగా వచ్చిన ఇండిగో ఎయిర్ బస్‌లో కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, పార్లమెంట్ సభ్యురాలు పురందేశ్వరి రాజమండ్రికి వచ్చారు. ఈ సందర్భంగా విమానానికి వాటర్ కెనాన్లతో సిబ్బందితో స్వాగతం పలికారు. కేంద్ర మంత్రి మాట్లాడుతూ ఇంతకుముందు ఢిల్లీకి, విదేశాలకు వెళ్లాలంటే విజయవాడ, విశాఖ, హైదరాబాద్‌కు వెళ్లాల్సివచ్చేదని అన్నారు. ఇకపై ముంబాయి, ఢిల్లీకి వెళ్లి అక్కడి నుంచి విదేశాలకు వెళ్లవచ్చని తెలిపారు. కాకినాడు ఎయిర్‌పోర్టు విషయంలో ల్యాండ్‌తో సహా ఫిజిబిల్టిని పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు. భవిష్యత్‌లోనూ తిరుపతి, షిర్డీ, జైపూర్, గుజరాత్ రాష్ట్రాలకు, ప్రధాన నగరాలకు బిజినెస్ కనెక్టివిటీని పెంచడానికి అవకాశముందని అన్నారు. 2027లో రాజమండ్రి పుష్కరాలకు కూడా విమానశ్రయాలు ఎంతగానో దోహదపడుతాయని తెలిపారు.

మార్చి 1నుంచి

## ఇంటర్ పరీక్షలు



- మార్చి 3నుంచి ఇంటర్ రెండో సంవత్సరం
- పరీక్ష షెడ్యూల్‌ను విడుదల చేసిన విద్యాశాఖ

**అమరావతి,:** ఏపీ ఇంటర్మీడియేట్ పరీక్ష షెడ్యూల్ విడుదలైంది. వచ్చే ఏడాది మార్చి 1నుంచి 19 వరకు ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు కొనసాగనున్నాయని విద్యాశాఖ తెలిపింది. అలాగే మార్చి 3 నుంచి 20 వరకు ఇంటర్ రెండో సంవత్సరం పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపింది. ఈ సందర్భంగా పరీక్ష షెడ్యూల్‌ను విడుదల చేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ .. పరీక్షలు రాసే విద్యార్థులందరికీ ఆల్ ది బెస్ట్ చెప్పారు.

ఐదేళ్లలో 20 లక్షల

# ఉద్యోగాలే లక్ష్యం

## ఏపీకి టాప్ 10 వర్సిటీలు, ఆస్పత్రులు..

### కలెక్టర్ల సమావేశంలో సీఎం

**అమరావతి, (నినాదం):**

ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కలెక్టర్ల సమావేశం గురువారం నిర్వహించారు. అమరావతి రాజధాని నిర్మాణంపై సీఎం మాట్లాడుతూ.. అమరావతి అనేది ప్రజా రాజధాని.. అలాగే యువతకు ఉపాధి కల్పించే రాజధాని అని చెప్పుకొచ్చారు. అలాగే విశాఖ, తిరుపతి, అమరావతి నగరాలపై ప్రత్యేక ఫోకస్ ఉంటుందన్నారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలను కల్పించే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఒక కుటుంబం ఒక ఎంట్రప్రెన్యూర్ అనేది అమలు కావాలన్నారు. పలు నాలెడ్జ్ ఎకానమీ యూనివర్శిటీలు ఇక్కడకు వస్తున్నాయని తెలిపారు. ప్రపంచంలోని టాప్ 10 విశ్వ విద్యాలయాలు, టాప్ 10 ఆసుపత్రులు ఇక్కడకు రానున్నాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.




- ధ్వంసం నుంచి పునర్నిర్మాణం దిశగా అడుగులు: సీఆర్డీఏ కమిషనర్
- అవుటర్ రింగ్ రోడ్ వెలుపల మాస్టర్ ప్లాన్‌ను సిద్ధం చేయాలి
- గత ప్రభుత్వం 82 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త వదిలింది
- 19న ప్రపంచబ్యాంకు బోర్డు కూడా అమరావతి రుణంపై నిర్ణయం
- జనవరి నాటికి అమరావతి నిర్మాణానికి 31 వేల కోట్ల రుణం !

AP CM CBN

అమరావతి అనేది ప్రజా రాజధాని.. అలాగే యువతకు ఉపాధి కల్పించే రాజధాని అని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. అలాగే విశాఖ, తిరుపతి, అమరావతి నగరాలపై ప్రత్యేక ఫోకస్ ఉంటుందన్నారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలను కల్పించే లక్ష్యంతో పనిచేస్తున్నామని సీఎం అన్నారు.

**రాజధాని అమరావతి వేగంగా అభివృద్ధి చెందే నగరమని సీఎం అన్నారు. విజయవాడ– గుంటూరు లాంటి సిటీలు అమరావతిలో కలిసిపోతాయన్నారు.** దానికి ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని స్పష్టం చేశారు. అర్బనైజేషన్ పెరుగుతున్న దృష్ట్యా నిరంతరాయంగా అవుటర్ రింగ్ రోడ్ వెలుపల మాస్టర్ ప్లాన్‌ను సిద్ధం చేయాలని మున్సిపల్ శాఖకు ఆదేశాలు జారీ చేశారు. స్వచ్ఛాంధ్రలో భాగంగా పచ్చదనం అనే కాన్సెప్టును ప్రజల్లో పెంచేలా చూడాలని వెల్లడించారు. స్వచ్ఛతా శుభ్రతా అనే అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఆచారాలు సంప్రదాయాల తరహాలోనే పరిసరాలు శుభ్రంగా ఉండాలన్నది అలవాటుగా మార్చాలని అధికారులకు సూచించారు.

గత ప్రభుత్వం 82 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త వదిలి వెళ్లిందని దాన్ని తొలగించే పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. వ్యర్థాలను వేస్ట్ టు ఎనర్జీ అనే విధానంలో వినియోగించాలన్నారు. పంట వ్యర్థాలు, నిర్మాణ వ్యర్థాలు, ఎలక్ట్రానిక్స్, మెటల్, ప్లాస్టిక్ ఇలా వేర్వేరు వ్యర్థాలను నిర్వహించే విధానం తయారు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. రీసైకిలింగ్ విషయంలో ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు కూడా పనిచేస్తోందని మంత్రి లోకేష్ వెల్లడించారు. సర్క్యులార్ ఎకానమీలో వీటిని భాగం చేయాలని సీఎం సూచించారు. దీనిపై స్పష్టమైన యాక్షన్ ప్లాన్ చేయాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు.

**ధ్వంసం నుంచి పునర్నిర్మాణం దిశగా అడుగులు: సీఆర్డీఏ కమిషనర్**

కలెక్టర్ల సదస్సులో సీఆర్డీఏపై సీఎం చంద్రబాబు సమీక్ష జరిపారు. సీఆర్డీఏ కమిషనర్ కాటంనేని భాస్కర్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రాజధానికి సంబంధించిన 15 వేల కోట్ల రుణాన్ని ఆసియా అభివృద్ధి

➢ 2వ పేజీలో..

## తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు పెన్షన్

అలంటి చిన్నారులను 3నెలల్లో గుర్తించాలి: కలెక్టర్లకు సీఎం ఆదేశాలు

02

రికార్డు స్థాయిలో

## మద్యం విక్రయాలు..

ప్రభుత్వానికి భారీగా సమకూరిన ఆదాయం



02

అమరావతి: కొత్తగా మద్యం విధానం అమల్లోకి రావడంతో ఆంధ్రప్రదేశ్‌లో మందుబాబులు పండుగ చేసుకుంటున్నారు. కొత్త విధానం అమల్లోకి వచ్చిన రోజే వైన్స్, బార్లకు బారులు తీరారు. ఫలితంగా మూడు నెలల్లోనే రికార్డు స్థాయిలోనే భారీగా విక్రయాలు జరిగాయి. మందుబాబులకు మందు.. ప్రభుత్వానికి భారీగా ఆదాయం సమకూరింది.

నినాదం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం । తెలంగాణ
13 డిసెంబర్ 2024
www.ninadam.co.in

# వన్ నేషన్ వన్ ఎలక్షన్

**న్యూఢిల్లీ:** జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం లభించింది. ఈ మేరకు పార్లమెంట్‌లో వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు పెట్టేందుకు కేంద్రం సిద్ధమైంది. గతంలోనే జమిలి ఎన్నికలకు సంబంధించి కోవింద్ కమిటీ సిఫార్సులకు కేబినెట్ ఆమోద్రముద్ర వేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం కొనసాగుతున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే జమిలి ఎన్నికల బిల్లు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. జమిలి దిశగా కేంద్రం తీవ్రంగా కసరత్తు చేస్తున్న విషయం తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం జమిలికే మొగ్గు చూపుతుండడంతో దీనికోసం ఉన్న అడ్డంకులన్నీ తొలగించుకునేందుకు రెడీ అవుతోంది. పార్లమెంట్ పంచాయితీ ఎన్నికలు అన్నీ ఒకేసారి నిర్వహించేందుకు సమాయత్తం చేస్తోంది. మొత్తం రెండు దశల్లో ఈ ఎన్నికలు జరగనున్నాయి. తొలి దశలో పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు.. అవిపూర్తైన వందరోజుల్లోపు స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుగుతాయి. దీనికోసం దేశవ్యాప్తంగా ఒకే ఓటరు జాబితాను ఉపయోగించబోతున్నారు. జమిలి ఎన్నికలు.. అంటే.. వన్‌నేషన్, వన్ ఎలక్షన్. దేశానికి ఒక్కసారే ఎన్నికలు.. మిగిలిన ఐదేళ్లు పరిపాలనపై దృష్టిపెట్టాలన్న దృక్పథంతో జమిలిని తెరపైకి తీసుకొచ్చారు. 1952లో తొలి సాధారణ ఎన్నికల నుంచి 1967 వరకు లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు చాలావరకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే తర్వాతి కాలంలో సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడకపోవడం, గడువుకు ముందే పలు రాష్ట్రాల శాసనసభలను బర్తరఫ్ చేయడం వంటి కారణాలతో జమిలి ఎన్నికలు పట్టాలు తప్పాయి. దీంతో లోక్‌సభ, అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు జరపడం మొదలైంది. జమిలి ఎన్నికలు జరగాలంటే దాదాపు 18 రాజ్యాంగ సవరణలు, ప్రజా ప్రాతినిధ్య చట్టంలో మార్పులు చేయాల్సిన అవసరం ఉన్నదని కోవింద్ కమిటీ చెప్పింది. ముఖ్యంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 356, ఆర్టికల్ 324, ఆర్టికల్ 83(2), ఆర్టికల్ 172(1), ఆర్టికల్ 83కు సంబంధించి పలు సవరణలు అవసరమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.జమిలి ఎన్నికలకు సంబంధించి రాజ్యాంగ సవరణలతో కూడిన బిల్లును పార్లమెంట్ ఉభయ సభలు కనీసం 67 శాతం సానుకూల ఓట్లతో ఆమోదించాల్సి ఉంటుంది. అంతేకాకుండా.. ఎన్నికల అంశం ఉమ్మడి జాబితాలో ఉన్న నేపథ్యంలో ఈ బిల్లుకు దేశంలోని కనీసం సగం రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోద ముద్రవేయాలి. అంటే 543 స్థానాలున్న లోక్‌సభలో కనీసం 67 శాతం అంటే.. 362 ఎంపీలు ఈ బిల్లుకు అనుకూలంగా ఓటువేయాలి. దీంతోపాటు రాజ్యసభలో 245 సీట్లలో 67 శాతం అంటే 164 మంది సభ్యులు ఈ బిల్లును సమర్థించాలి. దీనికి తోడు కనీసం 14 రాష్ట్రాల అసెంబ్లీలు బిల్లును ఆమోదించా ల్సిన అవసరం ఉన్నది.జమిలి ఎన్నికలు నిర్వహించాలంటే లాజిస్టిక్స్ సమస్య అడ్డంకిగా మారుతున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు. ఈవీఎం యంత్రాలతో పాటు వందశాతం వీవీప్యాట్స్ అందుబాటులో ఉంచడం అనేది పెద్ద సమస్యని అంటున్నారు. ఎన్నికల సామగ్రిని భద్రపరుచడానికి తగినన్ని గోడౌన్ల కూడా సమస్యగా మారింది. 15 ఏండ్లకోసారి ఈవీఎంలను మార్చాల్సి ఉంది. ఈవీఎంలలో 40% వరకు డెడ్‌లైన్ దాటినవేనని నిపుణులు చెబుతున్నారు. 2009 లోక్‌సభ ఎన్నికలకు వెయ్యి 115 కోట్లు, 2014లో 3వేల 870 కోట్లు ఖర్చు అయితే.. 2019లో ఈ ఖర్చు పది వేల కోట్ల రూపాయలకు పెరిగినట్లు అంచనా. ఇక శాసనసభ ఎన్నికల నిర్వహణను కూడా పరిగణనలోకి తీసుకుంటే ఒక్కొక్క రాష్ట్రానికి రూ. 250 కోట్లు ఖర్చవుతుందను కుంటే, మొత్తం 28 రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్‌సభ ఎన్నికలకు, స్థానిక సంస్థల ఎన్నికలకు కలిపి అయ్యే ఖర్చు పెద్దమొత్తంలో ఉండబోతోంది. జమిలి వల్ల లాభాలు చూస్తే.. తరచూ వచ్చే ఎన్నికల కోడ్ వంటి అడ్డంకులు తప్పడం వల్ల అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభుత్వాలు దృష్టిసారించవచ్చు.

ఎన్నికల వ్యయం, సిబ్బంది వినియోగం, నిర్వహణ భారం తగ్గుతుంది. ఓటింగ్ శాతం పెరుగుతుంది. ఒకేసారి ఎన్నికల నిర్వహణతో ఓటు వేయడానికి ప్రజలు తరుచూ వేరే ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. ఉత్పాదకత పెరుగుతుంది. నష్టాలు కూడా ఉన్నాయి. భారత్ వంటి అత్యధిక జనాభా కలిగిన దేశంలో ఒకేసారి ఎన్నికలు కష్టం. పారదర్శకతపై అనుమానాలు కలుగొచ్చు. జమిలిపై రాజ్యాంగంలో ప్రస్తావన లేదు కాబట్టి, ఇప్పటికైతే ఇది రాజ్యాంగ విరుద్ధం. గడువులోపే ప్రభుత్వాలు పడిపోతే జమిలి లక్ష్యమే దెబ్బతింటుంది. అవిశ్వాసం ఎదుర్కొనే ప్రభుత్వాల విషయంలోనూ ఇది జరుగొచ్చు. జమిలితో జాతీయ పార్టీలకు మేలు జరుగొచ్చు. జాతీయ అంశాల ఆధారంగా అసెంబ్లీకి కూడా ప్రజలు ఓటేస్తే, ప్రాంతీయ పార్టీలు ఎన్నికల్లో దెబ్బతినే ప్రమాదం ఉంది. జమిలి నిర్వహణకు భారీగా సిబ్బంది, ఈవీఎంలు, వీవీప్యాట్లు అవసరం.

### రికార్డు స్థాయిలో

## మద్యం విక్రయాలు..

**ప్రభుత్వానికి భారీగా సమకూరిన ఆదాయం**

**అమరావతి:**కొత్తగా మద్యం విధానం అమల్లోకి రావడంతో ఆంధ్రప్రదేశ్‌లో మందుబాబులు పండుగ చేసుకుంటున్నారు. కొత్త విధానం అమల్లోకి వచ్చిన రోజే వైన్స్, బార్లకు బారులు తీరారు. ఫలితంగా మూడు నెలల్లోనే రికార్డు స్థాయిలోనే భారీగా విక్రయాలు జరిగాయి. మందుబాబులకు మందు.. ప్రభుత్వానికి భారీగా ఆదాయం సమకూరింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. ఎన్నికల్లో తీవ్రంగా ప్రభావితం చేసిన మద్యం విధానం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పరిస్థితి మారిపోయింది. బ్రాండెడ్ మద్యం.. అన్ని రకాల బ్రాండ్ మద్యం అందుబాటులోకి వచ్చిన విషయం తెలిసిందే. కొత్త మద్యం విధానం అమల్లోకి రావడంతో భారీగా అమ్మకాలు జరిగాయి. ప్రైవేట్ వ్యక్తుల ఆధ్వర్యంలో అక్టోబర్ 16వ తేదీ నుంచి ఆంధ్రప్రదేశ్‌లో 3,300 దుకాణాల్లో విక్రయాలు ప్రారంభమయ్యాయి. అక్టోబర్ 16 నుంచి డిసెంబర్ 9వ తేదీ వరకు రూ.4,677 కోట్ల మేర మద్యం విక్రయాలు జరిగాయి. కొత్త మద్యం విధానం అమల్లోకి వచ్చాక 61.63 లక్షల కేసుల మద్యం తాగేశారు. 19.33 లక్షల కేసుల బీర్ల విక్రయాలు జరిగాయి. మద్యం విక్రయాలు భారీగా జరగడంతో మందుబాబులు పండుగ చేసుకోగా.. ప్రభుత్వానికి భారీగా మద్యం నుంచి ఆదాయం లభించింది. కొత్త సంవత్సరం.. సంక్రాంతి పండుగకు ఊహించని రీతిలో మద్యం విక్రయాలు ఉంటాయని ఎక్సైజ్ శాఖ భావిస్తోంది.

## నాలెడ్జి సొసైటీ లక్ష్యానికి లోబడి విద్యావ్యవస్థలో మార్పులు

**అంతర్జాతీయ విద్యాసంస్థలకు దీటుగా కరిక్యులమ్ లో మార్పులు**

**కలెక్టివ్ టీమ్ బిల్డింగ్ తో విద్యారంగ అభివృద్ధికి చర్యలు**

**మానవ వనరుల శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు**

**అమరావతి:** నాలెడ్జి సొసైటీ మన ప్రభుత్వ లక్ష్యం... ఆ లక్ష్యాన్ని చేరుకునేందుకు అధికారులంతా చిత్తశుద్ధితో పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కోరారు. మానవ వనరుల శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి మాట్లాడారు. "ఆన్ లైన్, ఆఫ్ లైన్ విధానాల ద్వారా అంతర్జాతీయంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యావ్యవస్థలో మార్పులు తేవాలి. ప్రైవేటు విద్యావ్యవస్థను తొక్కేయడం మన విధానం కాదు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ విద్యారంగాన్ని తీర్చిదిద్దాలన్నదే తమ ధ్యేయం. రాబోయే రోజుల్లో నాలెడ్జి ఎకానమీలో తెలుగు విద్యార్థులు నెం.1గా నిలవాలి. అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో పేరెన్నికగన్న విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థలకు ప్రత్యేక బృందాలను పంపి అక్కడ బోధన, అభ్యసన పద్ధతులపై అధ్యయనం చేయాలి. తదనుగుణంగా కరిక్యులమ్ లో మార్పులు చేసి, ఎన్ఐఆర్ఎఫ్, గ్లోబల్ ర్యాంకింగ్స్ మెరుగుదలకు చర్యలు చేపట్టాలి. సివిల్ ఏవియేషన్, గ్రీన్ ఎనర్జీ, టూరిజం రంగాల్లో భవిష్యత్ అవకాశాలను అంచనావేసి ఆయా యూనివర్సిటీల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి. స్కిల్స్, ఎంప్లాయ్ మెంట్ ను బ్యాలెన్స్ చేయాల్సి ఉంది. ఇందుకోసం అమరావతి రాజధానిలో ఏర్పాటుచేసే రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ తో రాష్ట్రంలోని 5 జోన్లలోని స్కిల్ డెవలప్ మెంట్ సంస్థలను అనుసంధానిస్తాం. డిజిటల్ టీచింగ్, లెర్నింగ్ పై దృష్టి సారించాలి. సొసైటీ అవసరాలను బట్టి స్కిల్ అప్ గ్రెడేషన్ చేపట్టాలి. ఒకేషనల్ విద్యపై దృష్టిసారించాలి. పాఠశాలల్లో రేటింగ్ మెరుగుదలకు కలెక్టివ్ టీమ్ బిల్డింగ్ తో ర్యాంకింగ్స్ మెరుగుదలకు కృషిచేసి, విద్యారంగాన్ని అభివృద్ధి చేసేందుకు అధికారులంతా కృషిచేయాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజ్ఞప్తిచేశారు.

### జీరో డ్రాపవుట్స్, ఎన్ రోల్ మెంట్‌పై

## దృష్టి సారించాలి

**కలెక్టర్లకు మంత్రి నారా లోకేశ్ ఆదేశం**

**అమరావతి:** గత ఐదేళ్లలో విద్యారంగాన్ని పట్టించుకోలేదని, రాబోయే ఐదేళ్లలో మౌలిక సదుపాయాలు, ఫలితాలపై దృష్టిసారించి ఏపీ మోడల్ విద్యావ్యవస్థ రూపకల్పనకు అధికారులంతా నడుంబిగించా లని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. సచివాలయంలో కలెక్టర్ల సమావేశంలో మానవవనరుల శాఖపై సమీక్షలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్ రోల్ మెంట్ పెరగాలని, జీరో డ్రాపవుట్స్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. "ప్రభుత్వ స్కూళ్లలో ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కు, ఎకడమిక్ ఫలితాలకు పొంతన ఉండటం లేదు. పారదర్శకమైన విధానాలతో మెరుగైన ఫలితాలు రాబట్టేందుకు చర్యలు తీసుకోవాలి. మౌలిక సదుపాయాలు, ఎకడమిక్ పెర్ఫార్మెన్స్ ను పొందుపరుస్తూ జిల్లాలవారీగా ప్రోగ్రెస్ రిపోర్ట్ కార్డులను అందజేస్తున్నాం. రాబోయే వంద రోజుల యాక్షన్ ప్లాన్ కు అనుగుణంగా అధికారులు దృష్టి సారించాలి. ముఖ్యంగా జిల్లా కలెక్టర్లు చిన్నారులకు అందించే మధ్యాహ్న భోజనంపై దృష్టి సారించాలి. పోషకవిలువలు కలిగిన పౌష్టికాహారం అందజేసేందుకు చర్యలు చేపట్టాల్సి ఉంది. ఇందుకోసం లోకల్ మెనూతో మధ్యాహ్న భోజనం అందించే వెసులుబాటును కలెక్టర్లకు కల్పించాం. ఉన్నత విద్యలో కూడా హాస్టల్, భోజన సౌకర్యాలపై దృష్టిపెట్టాలి. ఇటీవల కాలంలో చాలా ఫిర్యాదులు వస్తున్నాయి. హాస్టళ్లలో పారిశుద్ధ్య నిర్వహణ, కనీస మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలి. ఇందుకోసం ప్రతివారం విద్యార్థులనుంచి ఫీడ్ బ్యాక్ తీసుకునే విధానాన్ని చేపట్టాం. ఫీడ్ బ్యాక్ ఆధారంగా మెస్, సౌకర్యాల మెరుగుదలకు చర్యలు చేపట్టాలి. పాఠశాలలు, కళాశాలల్లో మత్తుపదార్థాల నివారణకు డ్రగ్స్ వద్దు బ్రో పేరుతో పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నాం. అన్ని స్కూళ్లు, కాలేజీల్లో ఈగల్ టీమ్స్, క్లబ్స్ ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావాలి. కేజీ టు పీజీ కరిక్యులమ్ ప్రక్షాళనను చర్యలు చేపడుతున్నాం. అపార్ ఐడీ విషయంలో కొన్ని సమస్యలు తలెత్తాయి. దీనివల్ల తల్లిదండ్రులు ఇబ్బంది పడ్డారు. సాంకేతిక సమస్యలు అధిగమించి పారదర్శకంగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులంతా కృషిచేయాలి" అని మంత్రి లోకేశ్ కోరారు.

### ఐదేళ్లలో 20 లక్షల

# ఉద్యోగాలే లక్ష్యం

బ్యాంకు తమ బోర్డు మీటింగ్‌లో క్లియర్ చేసిందని ఆయన తెలిపారు. డిసెంబరు 19న ప్రపంచబ్యాంకు బోర్డు కూడా అమరావతి రుణంపై నిర్ణయం తీసుకుంటుందన్నారు. జనవరి నాటికి 31 వేల కోట్ల రుణం అమరావతి నిర్మాణానికి అందుబాటులోకి వస్తుందని చెప్పారు. జూన్‌లో సీఎం చంద్రబాబు పర్యటన తర్వాత రాజధాని నిర్మాణంపై రోడ్ మ్యాప్ ఇచ్చా రని.. గడచిన మూడు నెలల్లో ధ్వంసమైన పరిస్థితుల్ని గాడిన పెట్టగలిగామన్నారు. గడచిన ఐదేళ్లలో పనులు ఆగిపోయాయని.. చాలా మెటిరియల్ దొంగిలించారన్నారు. రహదారులను కూడా తవ్వేశారని.. యంత్రాలు కూడా పాడైపోయినట్లు తెలిపారు.

మొత్తంగా అంతా ధ్వంసమైన పరిస్థితి అని.. అక్కడి నుంచి మొదలు పెట్టి పునర్నిర్మాణం దిశగా అడుగులేస్తున్నామన్నారు. రాజధాని పునర్నిర్మాణంపై ఇంజనీర్లు, ఐఐటీ చెన్నై, హైదరాబాద్ నిపుణులతో అధ్యయనం చేయించి ఓ రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేశామన్నారు. ఇప్పుడు కొత్త పనులు చేపట్టేందుకు వీలుగా కార్యాచరణ సిద్ధం చేయగలిగామని తెలిపారు. రూ.20,500 కోట్ల పనులు చేపట్టేందుకు ప్రభుత్వం నుంచి పాలనా అనుమతులు కూడా తీసుకున్నామన్నారు. హడ్కో కూడా మరో రూ. 11 వేల కోట్లు కూడా రుణం ఇచ్చేందుకు ఆమోదం తెలిపిందన్నారు. మొత్తంగా 31 వేల కోట్ల రూపాయల మేర రుణం రాజధాని నిర్మాణాలకు అందుబాటులోకి వస్తుందన్నారు. కీలకమైన నిర్మాణాలతో పాటు రైతులకు ఇచ్చే ఎల్పీఎస్ లే అవుట్‌లో చేపట్టాల్సిన మౌలిక సదుపాయాలు కూడా ఈ నిధులతోనే పూర్తి చేస్తామని చెప్పారు. రాజధానిలో పనుల్లో మానవ వనరులకు నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు కూడా ప్రపంచబ్యాంకు నిధులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందన్నారు.

ఆర్ 5 జోన్ కారణంగా మాస్టర్ ప్లాన్‌లో ఇబ్బందులు వచ్చాయన్నారు. ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలోని లబ్దిదారులకు ఆయా జిల్లాల్లోనే ఇళ్ల స్థలాలు ఇచ్చేలా ప్రణాళిక చేశామని తెలిపారు. ఆయా లబ్దిదారులకు స్థలాలు ఇచ్చేందుకు ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల కలెక్టర్లు ముందుకు రావాలన్నారు. డీపీఆర్‌లు సిద్ధం చేస్తే అందుకు అనుగుణంగా నిధులు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నట్లు సీఆర్డీఏ కమిషనర్ కాటంనేని భాస్కర్ స్పష్టం చేశారు

## 18 ఏళ్లకే ప్రపంచ చెస్ ఛాంపియన్‌గా నిలిచిన భారతీయుడు

**న్యూఢిల్లీ:**భారత యువ గ్రాండ్ మాస్టర్ గుకేశ్ ప్రపంచ చెస్ ఛాంపియన్‌గా అవతరించాడు.చివరిదైన 14వ గేమ్‌లో చైనాకు చెందిన లిరెన్‌ను ఓడించిన గుకేశ్ ప్రపంచ ఛాంపియన్ షిప్‌ను కైవసం చేసుకున్నాడు. అత్యంత చిన్న వయసులో 18 ఏళ్లకే గుకేశ్ ఈ ఘనత సాధించి చరిత్ర సృష్టించాడు. మొత్తం 14 గేమ్‌లలో గుకేశ్ 3, లిరెన్ 2 గేమ్‌లో విజయం సాధించారు. తొమ్మిది గేమ్‌లు డ్రా అయ్యాయి.ఈక్షణం కోసం తాను పదేళ్లుగా కలలు కన్నానని గుకేశ్ అన్నాడు. ఈ విజయాన్ని తాను ఊహించలేదని, ఈ ఘనత సాధించగానే భావోద్వేగానికి లోనయ్యానన్నాడు. తన దృష్టిలో లిరెన్ నిజమైన ప్రపంచ ఛాంపియన్ అని పేర్కొన్నాడు. లిరెన్‌కు అతను ధన్యవాదాలు తెలిపాడు. ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్‌గా నిలిచిన గుకేశ్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్రమోదీ అభినందనలు తెలిపారు. ఎక్స్ వేదికగా వారు ట్వీట్ చేశారు. ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ గెలిచిన అతి పిన్న వయస్కుడిగా నిలిచినందుకు గుకేశ్‌కు హృదయపూర్వక అభినందనలు... మన దేశం గర్వపడేలా చేశారంటూ రాష్ట్రపతి ట్వీట్ చేశారు. గుకేశ్ విజయం చారిత్రాత్మకమైనది... ఎంతోమంది యువతకు ప్రేరణనిచ్చేదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. గుకేశ్ అద్భుతమైన విజయం సాధించారని ప్రశంసించారు. అతడి అసమాన ప్రతిభ, కృషి, సంకల్పాల ఫలితమే ఈ విజయమని పేర్కొన్నారు. చెస్ చరిత్రలో గుకేశ్ పేరును సుస్థిరం చేయడమే కాకుండా లక్షలాది మంది యువతకు గొప్ప కలలు కనేందుకు ప్రేరణగా నిలుస్తుందన్నారు. కాగా, చెస్‌కు, భారత్‌కు, డబ్ల్యూసీఏకు, తనకూ ఇది గర్వించదగ్గ విషయమని విశ్వనాథన్ ఆనంద్ పేర్కొన్నారు.

## విద్యార్థులపైకి దూసుకెళ్లిన లారీ..

**తిరువనంతపురం:** రోడ్డుపై వేగంగా వెళ్లిన లారీ అదుపుతప్పింది. విద్యార్థుల మీదకు దూసుకెళ్లి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో నలుగురు పిల్లలు మరణించారు. కేరళలోని పాలక్కాడ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. కల్లడికోడ్ సమీపంలోని పానయంపాడు వద్ద గురువారం సాయంత్రం స్కూల్ తర్వాత బస్సు కోసం కొందరు బాలికలు రోడ్డు పక్కన వేచి ఉన్నారు. సిమెంట్ లోడ్‌తో వేగంగా వెళ్లిన లారీ అదుపుతప్పింది. రోడ్డు పక్కన వేచి ఉన్న విద్యార్థులపైకి అది దూసుకెళ్లింది. రోడ్డు దిగువన బోల్తాపడింది. దీంతో ఆ లారీ కింద నలిగి నలుగురు పిల్లలు మరణించారు.కాగా, ఈ ప్రమాదంపై స్థానికులు నిరసన వ్యక్తం చేశారు. రోడ్డును శాస్త్రీయంగా నిర్మించలేదని, పలు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపించారు. అధికారులకు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోలేదని విమర్శించారు. దీంతో పాలక్కాడ్ ఎమ్మెల్యే రాహుల్ మమ్‌కూటతిల్ ఈ సంఘటనపై స్పందించారు. ప్రమాదాలకు నిలయంగా మారిన రోడ్డు విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.

## తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు పెన్షన్

అమరావతి,డిసెంబర్ 12(ఆర్ఎన్ఎ): ఏపీ సీఎం చంద్రబాబు మానవతా దృక్పథంతో ఆలోచించి కీలక నిర్ణయం తీసుకున్నారు. తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు పెన్షన్ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్లతో రెండో రోజు కూడా సీఎం చంద్రబాబు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగానే, తల్లిదండ్రులు లేని పిల్లల పరిస్థితి పట్ల కలెక్టర్లతో చర్చించారు. రాష్ట్రంలో తల్లిదండ్రులు లేని పిల్లలను గుర్తించే ప్రక్రియ 3 నెలల్లో పూర్తి చేయాలని, వారికి నెలనెలా పెన్షన్ అందించాలని స్పష్టం చేశారు. ప్రతి ఏటా ఇలాంటి పిల్లల జాబితాను అప్ డేట్ చేయాలని సూచించారు.

## రాజధాని అభివృద్ధికి అడుగులు

**ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు భారీగా నిధులు మంజూరు**

**అమరావతిని గ్రీన్ అండ్ స్మార్ట్ సిటీగా మార్చేందుకు నిధులు**

**వివిధ బ్యాంకుల నుంచి రూ. 15 వేల కోట్లు రుణాలకు వెసులుబాటు**

**వెసులుబాటు కల్పిస్తూ కేంద్రం బడ్జెట్‌లో ఆమోదం**

**అమరావతి:** రాజధాని అభివృద్ధి కోసం ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు భారీగా నిధులు మంజూ రు చేసింది. అమరావతిని గ్రీన్ అండ్ స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయడానికి రుణం మంజూరు చేసినట్టు ఏడీబీ స్పష్టం చేసింది. మొత్తం 121.97 బిలియన్ల జపనీస్ యెన్‌లను మంజూ రు చేసినట్టు ఏడీబీ వెల్లడించింది. రాజధాని నిర్మాణానికి నిధులను సమకూర్చుకు నేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. నిధులు సమకూర్చుకునేందుకు కేంద్రానికి రాష్ట్ర ప్రభు త్వం ప్రతిపాదనలు పంపింది. ఈ నేపథ్యంలో.. వివిధ బ్యాంకుల నుంచి రూ. 15 వేల కోట్లు రుణం తీసుకునేలా వెసులుబాటు కల్పిస్తూ.. కేంద్రం బడ్జెట్‌లో ఆమోదం తెలిపింది. రూ. 15,000 కోట్లలో ప్రపంచబ్యాంకు, ఏడీబీ కలిసి రూ. 13,500 కోట్లను రుణంగా ఇస్తున్నాయి. మిగతా మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం సమకూర్చ నుంది. రూ. 13,500 కోట్ల రుణాన్ని ఐదేళ్లపా టు చెల్లించాల్సిన అవసరం ఉండదు. ఐదేళ్ల తర్వాత చెల్లింపు మొదలవుతుంది. ఆరు నెలలకు ఒక వాయిదా చొప్పున 23 సంవత్సరాలపాటు రుణం చెల్లించాలి. నిధులతో ప్రభుత్వం కీలక పనులు చేపట్టనుంది. అమరావతి ప్రాంతాన్ని గ్రోత్ హబ్‌గా తీర్చిదిద్దడానికి, ఆ ప్రాంత వాసుల జీవన ప్రమాణాలు పెంచడానికి, ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి, ల్యాండ్ పూలింగ్‌లో భూములు ఇచ్చిన రైతులకు మేలు చేయడానికి, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడానికి ఈ నిధులను ప్రభుత్వం వినియోగించనుంది.ఈ రుణం మంజూరుపై ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఇండియా కంట్రీ డైరెక్టర్ మియో ఓకా కీలక వ్యాఖ్యలు చేశారు. గ్రీన్ ఫీల్డ్ నగరాలను అభివృద్ధి చేయడానికి నిధులు కేటాయిస్తున్నట్టు వివరించారు.గ్రీన్ అండ్ స్మార్ట్ సిటీ అభివృద్ధిలో భాగంగా.. ముఖ్యంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తారు. పచ్చని ప్రదేశాలు ఉండేలా చూస్తారు. నీరు, పారిశుద్ధ్య సేవలు, తక్కువ కార్బన్ రవాణా సదుపాయాలకు ప్రాధాన్యత ఇస్తారు. వరద ప్రమాదాలను తగ్గించడానికి డ్రైనేజీ వ్యవస్థలను మెరుగుప రుస్తారు.ప్రైవేట్ పెట్టుబడిని సృష్టించి మహి ళలు, యువతకు ప్రయోజనం చేకూర్చే కొత్త ఉద్యోగాలను సృష్టిస్తారు.

## కోర్టులో మతపరమైన పిటిషన్ల నిరాకరణ

**న్యూఢిల్లీ:** దేశ వ్యాప్తంగా పలుచోట్ల వివిధ ప్రార్థనా స్థలాల్లో నిర్వహిస్తున్న సర్వేలు ఉద్రిక్త పరిస్థితులకు దారి తీస్తున్న తరుణంలో సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం కొనసాగుతున్న సర్వేలను తాత్కా లికంగా నిలిపివేయాలని ఆదేశించింది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఏ కోర్టులోనూ ప్రార్థనా స్థలాల చట్టానికి సంబంధించిన పిటిషన్లు తీసుకోరాదని, అలాగే ఎలాంటి ఆదేశాలు జారీ చేయరాదని స్పష్టం చేసింది. ప్రార్థనా స్థలాల చట్టం-1991కి సంబంధించి అనుకూలంగా, ప్రతికూలంగా దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ విశ్వనాథన్‌తో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. 1991 నాటి ప్రార్థనా స్థలాల చట్టానికి సంబంధించి బీజేపీ నేత సుబ్రహ్మణ్య స్వామి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు గురువారం విచారణ చేపట్టింది. ఆయనతోపాటు వివిధ పార్టీల నాయకులు జితేంద్ర అహ్వాద్, శరద్‌పవార్, మనోజ్ కుమార్ ఝా తదితరులు కూడా వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటన్నిం టిపై నాలుగు వారాల్లోగా సమాధానాలు ఇవ్వా లని సుప్రీం కోర్టు కేంద్రాన్ని ఆదేశించింది. కేంద్రం ప్రతిస్పందన తర్వాత ఇతర పార్టీలు రీజాయిందర్ దాఖలు చేయటానికి మరో 4 వారాల గడువు ఇచ్చింది. ఆ తర్వాతే ఈ విష యంపై విచారణ చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అంతేకాకుండా ఈ అంశానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న కేసుల్లోనూ ఎలాంటి తీర్పులు, మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వరాదని అన్ని జిల్లా కోర్టులు, హైకోర్టులను దేశ అత్యున్నత న్యాయ స్థానం ఆదేశించింది.ఈ సందర్భంగా జ్ఞానవాపి, మధుర షాహీ ఈద్గా, సంభల్ మసీదు అంశాలను ప్రస్తావించింది. కేంద్రం తన స్పందనను తెలియజేసే వరకు ఈ అంశంపై నిర్ణయం తీసుకోలేమని సుప్రీం ధర్మాసనం అభిప్రా య పడింది.1991 ప్రార్థనా స్థలాల చట్టం ఏదైనా ప్రార్థనా స్థలాన్ని మార్చటాన్ని నిషేధిస్తుంది. అయితే 1947 ఆగస్టు 15న ఉన్న ఏ ప్రార్థనా స్థలం ఏదైనా అలాగే కొనసాగేందుకు అనుమతి స్తుంది.ఈ నేపథ్యంలో ప్రార్థనా స్థలాల చట్టం 1991ని పరిశీలిస్తున్నట్లు ధర్మాసనం తెలిపింది. అయితే విచారణ చేయకుండా ఆదేశాలు జారీ చేయరాదంటూ ఇచ్చిన సుప్రీంకోర్టు ఉత్తర్వు లను హిందువుల తరఫున న్యాయవాదులు వ్యతిరేకించారు.

### ప్లాన్ ఏలా చేయాలని చూపించటానికే

## భిక్షగాడి హత్య

**ఓంకార్ అకృత్యాలు వెలుగులోకి...**

**అమరావతి:** తాను బెదిరించి లొంగదీసుకున్న మహిళతో ఆమె భర్తను హత్య చేయించేందుకు ఓ వైసీపీ నేత అమాయకుడైన ఓ బిక్షగాడిని హత్య చేశాడు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో గుంటూరు రూరల్ మండలం వెంగళాయపాలెంకు చెందిన ఆ పార్టీ నేత దేవరకొండ నాగేశ్వరరావు అలియాస్ ఓంకార్ సాగించిన అకృత్యాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఇతని ఆరాచకాలపై బాధిత కుటుంబం ఈ నెల 2న గుంటూరు జిల్లా ఎస్సీని ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. బాధితులు ఫిర్యాదుతో నగరంపాలెం పోలీస్ స్టేషన్లో ఓ కేసు, మహిళా పోలీస్ స్టేషన్లో మరో కేసు నమోదు చేశారు. ఎస్పీ కార్యాలయాన్ని ఆశ్రయించిన తర్వాత కేసులైతే నమోదు చేశారు గానీ ఇంతవరకు నిందితుడిని అదుపులోకి తీసుకోలేదు. ఇప్పటికీ కొందరు గుర్తుతెలియని వ్యక్తులు బాధిత కుటుంబం నిర్వహించే దుకాణం వద్ద, ఇంటి సమీపంలో రెకీ నిర్వహిస్తుండటంతో ఆ కుటుంబం హడలిపోతోంది. బాధిత మహిళ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నగరంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని చిలకలూరిపేట రోడ్డులో దుకాణం నిర్వాహకురాలిని లొంగదీసుకునేందుకుగానూ నిందితుడు నాగేశ్వరరావు తన అనుచరులతో మూడు దఫాలు దొంగతనాలు చేయించాడు. బాధిత మహిళ నగరంపాలెం స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసులు కూడా నమోదు చేశారు. కానీ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఓ మహిళను లొంగదీసుని వారు ఏకాంతంగా ఉన్న సమయంలో తీసిన ఫొటోలు, వీడియోలను అడ్డుపెట్టుకొని ఆమెను బ్లాక్ మెయిల్ చేసి ఆమె ద్వారానే ఆమె భర్తను హత్య చేయించేందుకు ఆ వైసీపీ నేత కుట్ర పన్నాడు. ఇందుకు గానూ ఓ బిక్షగాడిని కడతేర్చాడు. భర్తను చంపకపోతే ఆమెను, ఆమె పిల్లల్ని చంపేస్తానంటూ బెదిరించాడు. ఎవరికి అనుమానం రాకుండా, చేతికి మట్టి అంటకుండా ఎలా చంపాలి అనేది ఆమెకు తెలియజెప్పడానికి ఏకంగా ఓ బిక్షగాడిని సైనెడ్ ఇచ్చి చంపేసినట్లు బాధిత మహిళ ఆరోపిస్తుంది. చిలకలూ రిపేట వెళ్లే జాతీయ రహదారిపై కాటూరి మెడికల్ కళాశాల సమీపంలోని సర్వీసు రోడ్డులో ఓ బిక్షగాడు గోనె పట్టాలతో డేరా కట్టుకొని నివాసం ఉండేవాడు. దారిన వచ్చి పోయేవారు ఇచ్చే వాటితో కడుపు నింపుకునేవాడు. అయితే వైసీపీ నేత నాగేశ్వరరావు ఓ బంగారు షాపులో పనిచేసే వ్యక్తి వద్ద నుంచి సైనెడ్ తెప్పించి బిక్షగాడికి నీటిలో కలిపి తాగించాడు. దీంతో అతను చనిపోయాడు. ఈ మొత్తం వ్యవహారాన్ని తన సెల్ ఫోన్లో వీడియో తీసి ఆమెకు చూపించాడు. ఇదే విధంగా ఆమె భర్తను చంపాలని ఆమెను బెదిరించాడు. దీంతో భయపడిన మహిళ తన భర్తకు ఆహారంలో సైనెడ్ కలిపింది. అయితే ఆ ఆహారం నోట్లో పెట్టుకోగానే వికారంగా ఉండటంతో భర్త దానిని ఊసేశాడు. దీంతో ఏమాత్రం అనుమానం రాకుండా ఆమె వెంటనే ఆహార పదార్థాలను బయట పడేసింది. ఈ ప్రయత్నం విఫలం కావడంతో ఆ తర్వాత విజయవాడలో కుక్కలు పట్టుకునే వారి వద్ద నుంచి తీసుకొచ్చిన ఇంజక్షన్ ఆమెకు ఇచ్చి భర్త నిద్రపోయే సమయంలో చేయాలంటూ బెదిరించాడు. కానీ ఆమె ఇంజక్షన్ చేయలేకపోయింది. భర్తతో ద్విచక్ర వాహనంపై వచ్చే సమయంలో నీ చేతిలో ఉన్న సంచి కింద పడేసుకుంటే దానికోసం బండి ఆపుతాడని, ఆ సమయంలో తాము వచ్చి అతనికి ఇంజక్షన్ గుచ్చి వెళ్తామని చెప్పాడు. ఆ విధంగా చేయాలని నాగేశ్వరావు ఒత్తిడి తెచ్చినా బాధిత మహిళ అంగీకరించలేదు. దీంతో హత్య చేయడానికి నాగేశ్వరావు తన అనుచరులతో స్వయంగా రంగంలోకి దిగాడు.

## వైసీపీని వీడుతున్న ముఖ్యనేతలు

**అదే కోవలో భీమవరం మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్**

**పశ్చిమగోదావరి:** ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైన వైసీపీకి కీలక నేతలు షాక్‌ల మీద షాక్‌లు ఇస్తున్నారు ఆ పార్టీ సీనియర్ నేతలు. ఏళ్లుగా ఆ పార్టీని అంటిపెట్టుకున్న నేతలు సైతం ఇప్పుడు ఆ పార్టీని వీడేందుకు సిద్ధమవుతున్నారు. సిద్ధమవడం ఏంటి.. ఆల్రెడీ కొందరు ముఖ్య నేతలు పార్టీ వీడగా.. మరికొందరు పార్టీకి దూరంగా ఉంటూ వస్తున్నారు. గురువారం ఉదయాన్నే మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత అవంతీ శ్రీనివాస్ ఊహించని రీతిలో తన రాజీనామా నిర్ణయాన్ని ప్రకటించారు. ఇలా ఉండగానే మరో కీలక పరిణామం వైసీపీని భారీగా కుదిపేసింది. ఇదేకోవలో మరో నేత వైసీపీకి రాజీనామా చేసే యోచనలో ఉన్నారు. జగన్ పార్టీకి రాజీనామా చేసేందుకు భీమవరం మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. కొంతకాలంగా వైసీపీ కార్యక్రమాలకు గ్రంధి శ్రీనివాస్ దూరంగా ఉంటున్న విషయం తెలిసిందే. అన్నీ అనుకున్నట్లు జరిగితే త్వరలోనే మరికొన్ని రాజీనామాలు ఉంటాయని వార్తలు వస్తున్నాయి. ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఆ తర్వాత ఎమ్మెల్యేలు కూడా రాజీనామా చేస్తా రని వైసీపీలోనే పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. దీన్ని బట్టి చూస్తే రాజీనామా లు ఇప్పట్లో ఆగే పరిస్థితి అయితే కనిపించట్లేదు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత.. వైసీపీ నేతల్లో అంతర్మథనం మొదలైనట్లుంది. గత ఐదేళ్ల పాలన దృష్ట్యా రాష్ట్రంలో పార్టీకి భవిష్యత్ లేదనే నిర్ణయానికి ఆ పార్టీ నేతలు వస్తున్నారట. అందుకే.. పక్క చూపులు చూస్తున్నారట. ఇప్పటికే చాలా మంది ముఖ్య నేతలు వైసీపీని వీడగా.. మరికొందరు అదే ఆలోచనలో ఉన్నారు. ఇక కొందరు నేతలైతే అసలు పార్టీలో ఉన్నారో, లేదో కూడా తెలియడం లేదు. పార్టీతో అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. కీలక నేతలు ఎన్నికల తర్వాత వైసీపీకి దూరంగా ఉంటున్నారు. ఈ పరిస్థితి బట్టి చూస్తే వైసీపీ దుకాణం త్వరలోనే బంద్ అవడం ఖాయం అని పొలిటికల్ సర్కిల్‌లో టాక్ నడుస్తోంది.

## ఐటీలో విప్లవాత్మక మార్పులు

**మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**అమరావతి:** గూగుల్ ఒప్పందం రాష్ట్రానికి శుభ పరిణామం, ఐటీలో విప్లవాత్మక అభివృద్ధి నాంది అని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ఐటీ మంత్రి నారా లోకేష్ చేసిన కృషితో గూగుల్ కంపెనీ విశాఖపట్నానికి వస్తోందని తెలిపారు. ఏఐ రంగంలో ఏపీ తొలి అడుగు వేయబోతుందని అన్నారు. అంతర్జాతీయ స్థాయి అవకాశాల కోసం యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వనుందని తెలిపారు. విద్యార్థులు, డెవలపర్లకు ఏఐ ఆధారిత నైపుణ్యాల కోసం 10వేలమందికి గూగుల్ ఎసెన్సిషియల్ పేరుతో నైపుణ్య శిక్షణ కోర్సు అందిస్తుందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. కాగా.. ఆంధ్రప్రదేశ్‌తో కీలక భాగస్వామిగా ఉంటామని ప్రఖ్యాత ఐటీ దిగ్గజం గూగుల్ ప్రకటించింది. విశాఖపట్నంలో గూగుల్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో పాటు రాష్ట్రంలో కృత్రిమ మేధ (ఏఐ) సేవలు అందించేందుకు ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. వెలగపూడి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌తో గూగుల్ గ్లోబల్ నెట్‌వర్క్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (జీజీఏఐ) వైస్ ప్రెసిడెంట్ వికాశ్ కోలే బృందం సమావేశమైంది. చంద్రబాబు, లోకేశ్ సమక్షంలో ఒప్పందాలపై సంతకాలు చేశారు. పెట్టుబడులు ఏ స్థాయిలో పెట్టాలనుకుంటున్నారు, విశాఖ సహా రాష్ట్రంలోని ఇతర ప్రదేశాల్లో ఎక్కడెక్కడ తమ కేంద్రాలను ఏర్పాటు చేయాలనుకుం టున్నారో వికాస్ వెల్లడించారు. ఈ నెల ఐదో తేదీన రాష్ట్ర ప్రభుత్వంతో గూగుల్ చేసుకున్న ఒప్పందం, ఆ తర్వాత విశాఖలో వికాస్ పర్యటన గురించి చర్చ జరిగింది. అమెరికా పర్యటనలో గూగుల్‌ను మంత్రి లోకేశ్ సందర్శించడం, రాష్ట్రానికి ఏఐ సేవలు అందించాలంటూ ఆహ్వానించడం వంటి అంశాలూ ప్రస్తావనకు వచ్చాయి. రాష్ట్రంలో తమ కార్యకలాపాలను విస్తరిస్తామని, త్వరలో వివరాలు వెల్లడిస్తామని వికాస్ వెల్లడించారు. మంత్రి లోకేశ్, సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్, ఐటీ, పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్‌తో జరిపిన సంప్రదింపుల తర్వాత రాష్ట్రంతో వ్యూహాత్మకంగా కలసి ముందుకు వెళ్లాలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో గూగుల్ కార్యకలాపాలను చేపట్టడం, అందునా విశాఖలో కేంద్రాన్ని ఏర్పాటు చేయడంపై లోకేశ్ సంతోషం వ్యక్తం చేశారు. రిలయన్స్, నిప్పాన్ స్టీల్స్, భారత్ ఫోర్జ్, టాటా గ్రూప్ వంటి సంస్థలు రాష్ట్రానికి రావడంపై చర్చ సాగింది.

## వజ్రాల కిరీటం విరాళం

ముస్లిం అయిన జహీర్ హుస్సేన్.. భరతనాట్య కళాకారుడు. తన ప్రదర్శనల ద్వారా వచ్చిన మొత్తాన్ని కొద్దికొద్దిగా సేవ్ చేసి ఈ కిరీటాన్ని తయారు చేయించారు. ఆలయ ప్రధాన అర్చకుడు సుందర్ భట్టర్‌కు ఈ విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జహీర్ హుస్సేన్ మాట్లాడుతూ.. తనకు ముస్లిం, హిందూ, క్రిస్టియన్ అనే తేడా లేదని తెలిపారు. ఈ కిరీటాన్ని గోపాల్ దాస్ అనే కళాకారుడు రూపొందించినట్లు చెప్పారు. దీన్ని రూపొందించేందుకు దాదాపు ఎనిమిదేళ్లు పట్టినట్లు వెల్లడించారు. 3,169 క్యారెట్ల బరువున్న ఒకే రూబీ రాయితో ఈ కిరీటాన్ని తయారు చేసినట్లు చెప్పారు. ప్రపంచంలోనే ఈ రకమైన మొదటి కిరీటం ఇది అని తెలిపారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: హోంమంత్రి

**అమరావతి:** బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం కారణంగా రాయలసీమ, దక్షిణ కోస్తా జిల్లాలో వర్షాలు కురుస్తున్నాయి. దీనిపై రాష్ట్ర హోంమంత్రి అనిత స్పందించారు. భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అనిత అధికారులను ఆదేశించారు. ఘాట్ రోడ్లు, కొండచరియలు ఉండే ప్రాంతాల్లో ముందస్తు రక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వర్షాలు కురుస్తున్న ప్రాంతాల ప్రజలకు హెచ్చరిక సందేశాలు పంపాలని సూచించారు. కాగా, ఆగ్నేయ బంగాళాఖాతాన్ని ఆనుకుని నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం రాగల 24 గంటల్లో బలహీనపడుతుందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) వెల్లడించింది.

### ఈ నెల 31 లోపు ఇందిరమ్మ ఇండ్ల సర్వే

# పూర్తి చేయాలి

- ప్రతి గ్రామానికి, మున్సిపల్ వార్డుకు ఒక ప్రత్యేక అధికారిని నియమించాలి
- ప్రతి 500 దరఖాస్తులకు ఒక సర్వేయర్ ద్వారా వివరాల సేకరణ
- ఇందిరమ్మ ఇండ్ల సర్వే పై సంబంధిత అధికారులతో సమీక్ష
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష



**పెద్దపల్లి,డిసెంబర్12(నినాదం):** డిసెంబర్ 31లోపు ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అదనపు కలెక్టర్లు జే.అరుణ శ్రీ,డి.వేణు లతో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ. హర్ష మాట్లాడుతూ,ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల క్షేత్రస్థాయి స్థితిగతులపై ఇందిరమ్మ ఇండ్ల యాప్ వినియోగిస్తూ సర్వే ప్రక్రియ ఈ నెల 31 నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎంపీడీ వోలు, మండల పంచాయతీ అధికారులు,తహసిల్దార్ లు,మండల ప్రత్యేక అధికారులు సమన్వయ సమావేశం నిర్వహించుకుని సర్వే చేపట్టాలని, ప్రతి గ్రామానికి, మున్సిపల్ వార్డుకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి, ఆయన ద్వారా ఇందిరమ్మ యాప్‌లో లాగిన్ అయ్యి వివరాలను పక్కాగా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే పై ప్రజలకు అవగాహన కల్పించాలని, సర్వే జరిగే సమయంలో ప్రజలు అందుబాటులో ఉండే విధంగా షెడ్యూల్ గురించి ముందుగానే సమాచారం అందించాలని అన్నారు. నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం సర్వే పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మండల పంచాయతీ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ లక్ష్యం పక్కదారి

- అలంకారాప్రాయంగా సెగ్రిగేషన్ షెడ్లు
- లక్షల్లో ప్రజాధనం వృధా
- ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 1740 గ్రామపంచాయతీలు
- పంచాయతీ లో తయారి కాని సేంద్రియ ఎరువు
- సేకరిస్తున్న తడి పొడి చెత్త వృధా
- పట్టించుకోని అధికార యంత్రాంగం



**కోదాడ, డిసెంబర్ 10 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన సేంద్రియ ఎరువు తయారీ పక్కదారి పడుతుంది. సేంద్రియ ఎరువుల తయారీకి సెగ్రిగేషన్ షెడ్లు, నిర్మాణాలు పూర్తయ్యేం తవరకు హడావుడి చేసిన అధికార యంత్రాంగం పూర్తి అయిన తర్వాత వాటి సంగతి మర్చిపోయారు. సెగ్రిగేషన్ షెడ్లులో సేంద్రియ ఎరువు తయారు చేయాలి అని స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ పంచాయతీ పాలకవర్గం పట్టించుకోవడం లేదు. ఫలితంగా లక్షలు వెచ్చించి నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్లువృధాగా ఉంటున్నాయి. ఉన్నతాధికారులు సైతం అటువైపు దృష్టి సారించక పోవడంతో అసలు లక్ష్యం నెరవేరడం లేదు .చెత్త వేరు చేయడం, సేంద్రియ ఎరువు తయారు చేయడం కోసం గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసిన సెగ్రిగేషన్ షెడ్లు నిరు పయోగంగా మారాయి. ఒక్కో షెడ్ నిర్మాణానికి రూ. 12 లక్షలు ఖర్చు చేశారు.ఈ షెడ్‌లలో పొడి చెత్తలో వచ్చిన ప్లాస్టిక్ సంచులు, బాటిల్స్, చెప్పులు, బ్యాగులు, అట్టముక్కలు, దుస్తులు, మెటల్స్ వంటి వాటిని వేరు చేసి నిల్వ ఉంచడానికి ఏర్పాట్లు చేశారు. తడి చెత్త అయిన కూరగాయలు, ఆకుకూరల వ్యర్థాలు, కుళ్లిన మెతుకులు, పండ్లు వంటివాటి ద్వారా ఎరువుల తయారీకి ప్రత్యేక నిర్మాణాలు చేశారు. చెత్త వేసేందుకు ఇంటింటికి తడి, పొడి చెత్త బుట్టలను అందించి, అవగాహన కల్పించారు. గ్రామ పారిశు?ధ్య కార్మికులు సెగ్రిగేషన్ షెడ్డు వద్ద తడి, పొడి చెత్తను వేరు చేసి, కేటాయించిన అరలలో వేయాలి. తడిచెత్తలో వానపాములను వదిలి, సేంద్రియ ఎరువులను తయారు చేయాలి. మిగతా సీసలు, ప్లాస్టిక్, ఇతర వస్తువులను విక్రయించాలి.....

**ఒక్కొక్క షెడ్డుకు 12 లక్షల రూపాయల ఖర్చు:**

ఒక్కొక్క షెడ్డు రూ.12 లక్షలు వెచ్చించి నిర్మించారు. నల్లగొండ జిల్లాలో 844 గ్రామపంచాయితీలు, సూర్యాపేట జిల్లాలో 475 గ్రామపంచాయితీలు, యాదాద్రి భువనగిరి జిల్లా లో 421 గ్రామపంచాయితీలు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1740 గ్రామపం చాయితీలు ఉన్నాయి. అధికారులు ఎప్పటికప్పుడు గ్రామపంచాయితీ సర్పంచ్లను కంపోస్టు ఎరువు తయారు చేయాలని ఆదేశిస్తున్నారు. ట్రాక్టర్తో పాటు నీళ్ల ట్యాంకర్ను కూడా గ్రామపంచాయితీల్లో అందుబాటులో ఉంచా రు. పారిశుధ్య సిబ్బంది సరిపడా లేకపోవడంతో ఈ ఎరువును తయారు చేయలేకపో తున్నామని పలువురు సర్పంచ్లు సమావేశాల్లో అధికారులకు తెలియజేశారు. గ్రామాల్లో జనాభాకు అనుగుణంగా గ్రామపంచాయితీ పారిశుధ్య కార్మికులు లేరు. ఏ గ్రామంలో చూసినా జనాభాకు అనుగుణంగా నలుగురు, ఐదుగురు గ్రామపంచాయితీ కార్మికులు పనిచేస్తున్నారు. ఎక్కువ శాతం మంది మల్టీపర్పస్ కార్మికులుగా పనిచేస్తూ తక్కువ వేతనాన్ని పొందు తున్నారు. నెలకు రూ.9500 మాత్రమే చెల్లిస్తుండడంతో మల్టీపర్పస్ వర్క ర్లుగా పనిచేసేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. నెలవారీగా వేత నాలు ఇవ్వకపోవడంతో ఉన్న వారు కూడా వెళ్లిపోతున్నారు. దీంతో కంపో స్టు ఎరువును తయారు చేయడం సర్పంచ్లకు ఇబ్బందిగా మారింది. నిర్మిం చిన సెగ్రిగేషన్ పెర్లు వృధాగా ఉంటున్నాయి. గ్రామపంచాయితీలకు ఆదా య వనరులు తగ్గుతున్నాయి. కంపోస్టు ఎరువు తయారీకి ప్రత్యేకంగా సిబ్బందిని నియమిస్తేనే పూర్తి స్థాయిలో నిర్వహించవచ్చని పలువురు సర్పంచ్లు పేర్కొంటున్నారు. కొన్ని గ్రామాల్లో స్థలాలు లేక ఇరుకు స్థలాల్లో సెగ్రిగేషన్ షెడ్లను నిర్మించారు. సదరు ప్రాంతాల్లో కంపోస్టు ఎరువు తయారు చేయడం ఇబ్బందిగానే ఉంది. గ్రామపంచాయితీ సర్పంచ్ల పదవీ కాలం ఈ సంవత్సరం జనవరి ఒకటితో ముగిసింది. ప్రస్తుతం ప్రత్యేక అధికారులు భాధ్యతలు తీసుకున్నారు. సెగ్రిగేషన్ షెడ్ల నిర్వహణపై ప్రత్యేక అధికారులు దృష్టి సారించడం లేదు.

**చెత్తను కాల్చేస్తున్న వైనం :**

ఇళ్ల నుంచి సేకరించిన చెత్తను ట్రాక్టర్‌ల ద్వార తీసుకపోయి గ్రామ శివారులో కాళీ ప్రదేశాల్లో వద్ద బయట డంపు చేస్తున్నారు. తడి, పొడి చెత్తను వేరు చేయకుండా కాల్చేస్తున్నారు. ఊరికి దగ్గర ఈ షెడ్లను ఏర్పాటు చేసిన చోట పొగతో చుట్టు పక్కల ప్రాంతాల వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దుర్వాసన వస్తోందని వాపోతు న్నారు. ఈ విషయంపై గ్రామస్థులు పలుమార్లు పంచాయితీ కార్యదర్శులకు ఫిర్యాదులు చేస్తున్నా పట్టించుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి.

**పర్యవేక్షణ ఏదీ? :**

కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకం కింద తడి, పొడి చెత్తను వేరుచేసి సేంద్రియ ఎరు వును తయారు చేయాలి. ఆ ఎరువును హరితహారం మొక్కలకు వేయడంతో పాటు, రైతులకు విక్రయించి పంచాయతీలు ఆదాయాన్ని సమకూర్చు కోవాలి. కానీ అధికారుల పర్యవేక్షణ లోపంతో ఇది నీరుగారుతోంది. చెత్త సేకరణ వరకే సక్రమంగా సాగుతుండగా, దానిని వేరు చేసి వ్యర్థాలను ఎరువుగా తయారు చేసే కార్యక్రమాన్ని చేపట్టడం లేదు. డంపింగ్ యార్డుల వద్ద చెత్త కాల్చివేతతో పొగ, దుర్వాసన వస్తోంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి డంపింగ్ యార్డ్‌లను అందుబాటులోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.

**LIC HFL** LIC HOUSING FINANCE LTD With you, for your dream home

**ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
నెం.201, 2వ అంతస్తు, క్రిషి సఫైర్ బిల్డింగ్, ఇమేజ్ హాస్పిటల్ సమీపాన, హై-టెక్ సిటీ మెయిన్ రోడ్, మాదాపూర్, హైదరాబాద్- 500081.

**స్వాధీనతా ప్రకటన**
**(రూల్ 8(1) క్రింద స్థిరాస్తి)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, అమీర్‌పేట్ బ్రాంచ్ వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొని సదరు నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజులలోపుగా వారి పేర్లకు ఎదురుగా తెలియజేయబడిన మొత్తమును భవిష్య వడ్డీ/వ్యయములు వగైరాలతో తిరిగి చెల్లించవలసిందిగా దిగువ రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేసినారు.

**1.రుణగ్రహీత పేరు:** శ్రీ లక్ష్మణ్ బానోత్ తండ్రి శ్రీ సక్రు, ఖాతా నెం. 711600011371, డిమాండ్ నోటీసు తేదీ: 17.08.2024. రుణ బకాయి మొత్తం: 17.08.2024 నాటికి రూ. 40,80,584.27/- (రూపాయిలు నలభై లక్షల ఎనభై వేల ఐదు వందల ఎనభై నాలుగు మరియు పైసలు ఇరవై ఏడు మాత్రమే) మరియు 18.08.2024 నుండి భవిష్య వడ్డీ.

**ఆస్తి యొక్క షెడ్యూల్:** సబ్ రిజిస్ట్రార్ మహబూబాబాద్ ఎస్ఆర్ఓ యొక్క రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ మరియు సబ్ జిల్లా మరియు మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ రెవెన్యూ గ్రామం మరియు మండలం వద్ద ఉన్న సర్వే నెం. 429/బి/1/1/2లోని 1095.87 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగిన గ్రౌండ్ ఫ్లోర్ కలిగి ఉండి 183.33 చ.గ.లు లేదా 153.29 చ.మీ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 41లోని నివాస గృహం (ఇం.నెం. 6-1 సమీపాన ఉన్నది). **సరిహద్దులు: తూర్పు:** 33" వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం.32, **ఉత్తరం:** ప్లాట్ నెం.42, **దక్షిణం:** ప్లాట్ నెం.40.

**లాంఛనప్రాయముగా స్వాధీనత తేది: 07.12.2024**

పైన తెలిపిన రుణగ్రహీతలు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఈ క్రింది సంతకందారు సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ పైన తెలిపిన ఆస్తులను పైన తెలిపిన తేదీలలో లాంఛనప్రాయముగా స్వాధీనము చేసుకోవడమైనదని ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తిపై ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, జరిపినట్లయితే ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి చెందవలసిన పైన తెలిపిన బకాయి మొత్తము మరియు దానిపై లెక్కించిన తదుపరి వడ్డీ మరియు వ్యయాలు క్రింద వర్తించును.

తేది: 07.12.2024, ప్రదేశము: వరంగల్
సం/- అధీకృత అధికారి, ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

बैंक ऑफ़ इंडिया Bank of India **BOI**

**మలక్‌పేట్ బ్రాంచ్,**
16-02-677/2 & 2/1, జడ్జెస్ కాలనీ, మలక్‌పేట్, హైదరాబాద్-500036. ఫోన్: 040-24548897/443

**డిమాండ్ నోటీస్**

దిగువ వారికి, **1. శ్రీ మహమ్మద్ రషీదుల్లా ఖాన్,** ఇం.నెం. 2-3-474/41/1, ఆకాష్ నగర్, అంబర్‌పేట్, హైదరాబాద్-500013. **2. శ్రీమతి రుబీనా అఫ్రోజ్ భర్త లేట్ మహమ్మద్ అబ్దుల్ వహీద్,** ఇం.నెం. 2-3-474/41/1, ఆకాష్ నగర్, అంబర్‌పేట్, హైదరాబాద్- 500013.
మరణించిన లేట్ శ్రీ మహమ్మద్ అబ్దుల్ వహీద్ అలియాస్ మహమ్మద్ వహీదుల్లా ఖాన్ (08.11.2023న మరణించారు) ఎస్టేట్‌కు
**అతని కింది చట్టపరమైన వారసులకు నం. (3) నుండి (5) వరకు నోటీసు జారీ చేయబడింది:**
**3. శ్రీమతి రుబీనా అఫ్రోజ్ భర్త లేట్ మహమ్మద్ అబ్దుల్ వహీద్ (లేట్ మహమ్మద్ అబ్దుల్ వహీద్ యొక్క చట్టపరమైన వారసులు) 4. శ్రీ మహమ్మద్ హియాసీబ్ తండ్రి లేట్ మహమ్మద్ అబ్దుల్ వహీద్ అలియాస్ మహమ్మద్ వహీదుల్లా ఖాన్ (లేట్ మహమ్మద్ అబ్దుల్ వహీద్ యొక్క చట్టపరమైన వారసులు) 5. శ్రీ మహమ్మద్ సైఫ్ (మైనర్) తండ్రి లేట్ మహమ్మద్ అబ్దుల్ వహీద్ అలియాస్ మహమ్మద్ వహీదుల్లా ఖాన్ (లేట్ మహమ్మద్ అబ్దుల్ వహీద్ యొక్క చట్టపరమైన వారసులు)**
**నోటీసుదారు నం. (5) మైనర్ అయినందున ప్రతినిధిగా అతని తల్లి శ్రీమతి రుబీనా అఫ్రోజ్ భర్త లేట్ మహమ్మద్ అబ్దుల్ వహీద్ (3) నుండి (5)** నివాసం: ఇం.నెం. 2-3-474/41/1, ఆకాష్ నగర్, అంబర్‌పేట్, హైదరాబాద్ - 500013. **6. మెస్సర్స్ హెచ్.ఎస్. స్టీల్ & సిమెంట్ ట్రేడర్స్ ప్రొప్రైటర్: శ్రీ మహమ్మద్ రషీదుల్లా ఖాన్** ఇం.నెం. 8-16, షాహీన్ నగర్, పహాడీషరీఫ్ రోడ్, చంద్రాయణగుట్ట, హైదరాబాద్-500013
**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు.**
**లేట్ మహమ్మద్ అబ్దుల్ వహీద్ అలియాస్ మహమ్మద్ వహీదుల్లా ఖాన్, శ్రీ మహమ్మద్ రషీదుల్లా ఖాన్ & శ్రీమతి రుబీనా అఫ్రోజ్** అభ్యర్థన మేరకు బ్యాంక్ వారు మొత్తం **రూ.30,00,000/-** కలుపుకొని ఆస్తి పై రుణముతో సహా వివిధ క్రెడిట్ సదుపాయాలను వారికి మంజూరు చేసినారు. మరియు **మెస్సర్స్ హెచ్.ఎస్. స్టీల్ & సిమెంట్ ట్రేడర్స్ ప్రొప్రైటర్: శ్రీ మహమ్మద్ రషీదుల్లా ఖాన్** అభ్యర్థన మేరకు బ్యాంక్ వారు మొత్తం **రూ.9,00,000/-** కలుపుకొని టర్మ్ లోన్ క్రెడిట్ సదుపాయాలను మంజూరు చేసినారు. మాచే మంజూరు చేయబడిన వివిధ క్రెడిట్ సదుపాయాల వివరాలను మేము దిగువ ఇచ్చినాము మరియు ఈ నోటీసు తేది నాటికి రావల్సిన బకాయి మొత్తం వివరాలు దిగువ తెలుపబడినవి.

| రుణగ్రహీతలు | సదుపాయ స్వభావము | మంజూరైన పరిమితి | రావల్సిన బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1. లేట్ మహమ్మద్ అబ్దుల్ వహీద్ 2. మహ్మద్ రషీదుల్లా ఖాన్ 3. రుబినా అఫ్రోజ్ | Loan Against Property 862762610000060 | రూ.30,00,000/- | రూ. 25,60,321.26 + నెలవారీ వాయిదాల వంతున సాలుకు 10.70% వంతున 30.03.2021 నుండి చార్జ్ చేయబడని వడ్డీ మరియు వ్యయాలు, ఖర్చులు వగైరా |
| మెస్సర్స్ హెచ్.ఎస్. స్టీల్ & సిమెంట్ ట్రేడర్స్ ప్రొప్రైటర్: శ్రీ మహమ్మద్ రషీదుల్లా ఖాన్ | 862773210000056 Term Loan | రూ. 9,00,000/- | రూ. 7,97,869.69 + నెలవారీ వాయిదాల వంతున సాలుకు 11.60% వంతున 30.11.2023 నుండి చార్జ్ చేయబడని వడ్డీ మరియు వ్యయాలు, ఖర్చులు వగైరా |

**2.** బ్యాంక్‌చే మంజూరు చేయబడిన పై తెలిపిన క్రెడిట్ సదుపాయాలు (ఎల్ఎపి మరియు టర్మ్‌లోన్) దిగువ ఆస్తులు/ సెక్యూరిటీలు ద్వారా సెక్యూర్ చేయబడినవి (బ్యాంక్‌కు ఛార్జీయందున్న ఆస్తుల/ అస్సెట్స్ వివరాలు).
ఆస్తి షెడ్యూల్: లేట్ మహ్మద్ అబ్దుల్ వహీద్ అలియాస్ ఎం.ఎ. వహిదుల్లా ఖాన్ మరియు శ్రీ మహ్మద్ రషీదుల్లా ఖాన్ పేరున ఉండి తెలంగాణ, హైదరాబాద్, జిహెచ్ఎంసి అబిడ్స్ క్రింద అంబర్‌పేట్, ఆకాష్‌నగర్ వద్ద ఉన్న 200 చ.గ.లు లేదా 168.00 చ.మీ.ల విస్తీర్ణము గల ఇం.నెం. 2-3-474/41/1 గల నివాస గృహం యొక్క చట్టబద్ధ తనఖా.
సరిహద్దులు: ఉత్తరం: 30' వెడల్పు రోడ్డు & ఇం.నెం. 2-3-474/41/ఎ, దక్షిణం: 30' వెడల్పు రోడ్డు, తూర్పు: ఇం.నెం. 2-3-474/41/2, పడమర: ఇం.నెం. 2-3-474/41/ఎ/8.
**3.** సదరు క్రెడిట్ సదుపాయల క్రింద బ్యాంక్‌కు మీ బకాయిలను తిరిగి చెల్లించుటలో మీరు విఫలమైనారు. కావున మేము రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/ మార్గదర్శకాలను అనుసరించి 31.03.2021 నుండి వర్తింపుతో మీ ఖాతా ఆస్తి పై రుణము (862762610000060) & 29.12.2023 నుండి వర్తింపుతో మీ టర్మ్ లోన్ ఖాతా (862773210000056)ను నిరర్ధక ఆస్తిగా వర్గీకరించినాము.
**4.** పై కారణాల దృష్ట్యా పైన తెలిపిన చట్టములోని సెక్షన్ 13(2) క్రింద ఈ నోటీసు తేది నుండి 60 రోజుల కాల వ్యవధిలోగా మీరు తిరిగి చెల్లించేంతవరకు ఆస్తి పై రుణముకు సంబంధించి **రూ.25,60,321.26** + నెలవారీ వాయిదాలతో సాలుకు 10.70% వంతున 30.03.2021 నుండి చార్జ్ చేయని వడ్డీ మరియు వ్యయాలు, ఖర్చులు, వగైరా & టర్మ్‌లోన్ (862773210000056)కి సంబంధించి **రూ.7,97,869.69** + నెలవారీ వాయిదాలతో సాలుకు 11.60% వంతున 30.11.2023 నుండి చార్జ్ చేయని వడ్డీ మరియు వ్యయాలు, ఖర్చులు వగైరా మరియు అన్ని వ్యయాలు, చార్జీలు & బ్యాంక్ ద్వారా వెచ్చించిన ఖర్చులతో బ్యాంక్‌కు చెల్లించుట ద్వారా మీ పూర్తి రుణబకాయిలను విడిపించుకోగలరని మిమ్ములను కోరుతూ మేము ఈ నోటీసును జారీ చేయడమైనది. విఫలమైనచో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13 క్రింద బ్యాంక్‌కు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ మీ నష్టపూచీ మరియు వ్యయప్రయాసాల మేరకు పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులపై మేము ముందుకు సాగెదము.
**5.** బ్యాంక్‌కు రావల్సిన పూర్తి బకాయి మొత్తములను మరియు చెల్లింపు వరకు బ్యాంక్‌చే వెచ్చించిన అన్ని వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులు, వర్తించు వడ్డీతో పైన తెలిపిన విధంగా మీ పూర్తి బకాయిలను చెల్లించి, పైన తెలిపిన కాల వ్యవధిలోగా మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోగలరని మేము మిమ్ములను కోరుతున్నాము. SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(8) ప్రకారం సెక్యూర్డ్ ఆస్తుల లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకము ద్వారా బదిలీ కొరకు ప్రైవేట్ ఒప్పందము లేదా ప్రజల నుండి టెండరు లేదా కొటేషన్లు కోరుట లేదా బహిరంగ వేలము కొరకు నోటీసు ప్రచురణ తేది వరకు మాత్రమే సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొను హక్కు మీకు కలదని గమనించగలరు.
**6.** పైన తెలిపిన అధికారములను వినియోగించుకొనుట నుండి రాబడిన మొత్తాలు ప్రథమముగా మాచే వెచ్చించిన అన్ని వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులు మరియు/లేదా అనుషంగిక ఖర్చుల చెల్లింపు క్రింద వర్తించబడును మరియు ద్వితీయంగా పైన తెలిపిన విధంగా బ్యాంక్ బకాయిలు మరియు ఈ నోటీసు తేది నుండి వాస్తవంగా విడిపించుకొను తేది వరకు అంగీకరించిన రేటు వంతున వడ్డీ క్రింద వర్తించబడును మరియు బ్యాంక్ యొక్క పూర్తి బకాయిలు వసూలు చేసుకున్న తరువాత మిగిలిన నగదు ఏదైనా ఉంటే (రుణగ్రహీతగా లేదా హామీదారుగా బ్యాంక్‌కు మీ ఇతర బకాయిలలోని ఏదేని క్రింద వాటితో కలుపుకొని) మీకు తిరిగి చెల్లించబడును.
**7.** సెక్యూర్డ్ ఆస్తులపై సదరు అధికారములను వినియోగించుకున్న సమయములో అమ్మకం రాబడుల నుండి పూర్తి మొత్తం వసూలు కానిచో మీ నుండి మిగిలిన బకాయి మొత్తము మరియు దానిపై అన్ని వ్యయాలు వగైరాతో రాబట్టు కొనుటకు డెట్స్ రికవరీ ట్రిబ్యునల్/కోర్ట్స్ సమక్షములో లీగల్/రికవరీ చర్యలను దాఖలు చేయటం ద్వారా మీ పై మరియు మీ ఇతర ఆస్తులపై ముందుకు సాగు హక్కు మాకు కలదు.
**8.** పైన తెలిపిన చట్టములోని సెక్షన్ (13) ప్రకారం ఈ నోటీసు స్వీకరణ తరువాత అమ్మకం, లీజు, లైసెన్స్, గిఫ్ట్, తనఖా లేదా ఇతరత్ర రూపములో పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తుల పై ఏదేని తాకట్టు కల్పించుట లేదా బదిలీ చేయుట నుండి మీరు నిషేధించబడినారని గమనించగలరు.
**9.** పైన తెలిపిన చట్టములోని సెక్షన్ 13 క్రింద అధికారములను వినియోగించుకొనుటకు మరియు ఈ నోటీసు జారీ చేయుటకు దిగువ సంతకందారు బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా ఉన్నారు.
**10.** బ్యాంక్‌కు లభించు ఏదేని ఇతర హక్కు లేదా పరిష్కారానికి ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా ఈ నోటీసు జారీ చేయబడినదని తెలియజేయాల్సిన అవసరం లేదు.

**గమనిక: 08.11.2023న మరణించిన శ్రీ మహమ్మద్ అబ్దుల్ వహీద్ అలియాస్ మహ్మద్ వహీదుల్లా ఖాన్‌కు Ref no. MKPT:ADV:2021-22/04/6 తేది: 03.04.2021 ప్రకారం మీకు పంపిన SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(2) క్రింద పంపిన మా పూర్వపు నోటీసును మేము ఉపసంహరించుకున్నామని మీకు తెలియజేయడమైనది.**

తేది: 03.12.2024, ప్రదేశం: హైదరాబాద్
బ్యాంక్ ఆఫ్ ఇండియా, అధీకృత అధికారి, మలక్‌పేట్ బ్రాంచ్

# రాష్ట్రమే ఫస్ట్.. ప్రజలే ఫైనల్

- ఏపీని నెం.1గా నిలబెడతాం - స్వర్ణాంధ్ర 2047 విజన్‌తో ముందుకు
- సుపరిపాలనతో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాం -6 నెలల పాలనపై సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు



**అమరావతి:** ఆరు నెలల ప్రభుత్వ పాలనపై సీఎం చంద్రబాబు ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. రాష్ట్ర ప్రజల బలమైన కోరికతో ఆవిర్భవించిన ప్రజా ప్రభుత్వ పాలనలో.. ఆరు నెలలు గడిచిందన్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు.. సుపరిపాలనతో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టామని చంద్రబాబు వ్యాఖ్యా నించారు. రాష్ట్రమే ఫస్ట్.. ప్రజలే ఫైనల్ అనే నినాదంతో.. ప్రతిక్షణం ప్రజలకు మంచి చేసేందుకు పనిచేస్తున్నామని వివరించారు. స్వర్ణాంధ్ర-2047 విజన్‌తో ఏపీని నెం.1గా నిలబెడతామని సీఎం చంద్రబాబు విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అయ్యింది. ఐదేళ్లలో విధ్వంసమైన రాష్ట్రం, అస్తవ్యస్తమైన వ్యవస్థలు, అప్పులు వారసత్వంగా వచ్చాయి. సంక్షోభాలను అవకాశాలుగా తీసుకొని సంక్షేమంగా మలిచే చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచీ.. రాష్ట్ర పునర్నిర్మాణం లక్ష్యంగా పనిచేస్తోంది. పిచ్చిపిచ్చి రంగులు ఉండవు.. మా బొమ్మలు కనిపించవు.. పబ్లిసిటీ కంటే రియాలిటీకే మా ప్రాధాన్యం. రాష్ట్రమే ఫస్ట్...ప్రజలే ఫైనల్ అనే నినాదం కూటమి ప్రభుత్వ విధానంగా అమలు చేస్తూ.. ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం. అందరి సహకారంతో స్వర్ణాంధ్ర - 2047 విజన్‌తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో పయనింపజేస్తాం' అని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. అయితే.. కూటమి ప్రభుత్వ 6 నెలల పాలనపై వైసీపీ ఘాటైన విమర్శలు చేస్తోంది. చంద్రబాబు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని.. ప్రజలు మోసం చేశారని ఆరోపిస్తోంది. 'ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలకు చంద్రబాబు తూట్లు పొడిచారు. అన్ని వర్గాలను నమ్మించి అధికారంలోకి వచ్చాక నయవంచనకు పాల్పడ్డారు. మహిళలు, రైతులు, పిల్లలు, నిరుద్యోగులను నిలువునా ముంచారు. డైవర్షన్ పాలిటిక్స్‌తో కాలక్షేపం చేస్తున్నారు' అని వైసీపీ ఆరోపిస్తోంది. 'రైతులకు ఏటా రూ.20 వేల ఆర్థిక సాయం హామీని నెరవేర్చలేదు. ప్రతి మహిళకి ఏడాదికి రూ.18,000 సాయం.. ఉచిత బస్సు ప్రయాణం లేదు. తల్లికి వందనం, యువతకు నిరుద్యోగ భృతిని అమలు చేయడం లేదు. చంద్రబాబు ఆరు నెలల పాలనలో అన్నీ మోసాలే కనిపిస్తున్నాయి. స్కూల్‌కు వెళ్లే ప్రతి విద్యార్థికీ ఏడాదికి రూ.15 వేలు.. కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి ఇస్తాం అని చెప్పారు. 46 లక్షల మంది తల్లుల ఎదురుచూస్తున్నారు' అని వైసీపీ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు.'ప్రతి రైతుకు ఏటా రూ.20 వేల చొప్పున ఆర్థిక సహాయం చేస్తామన్నారు. వాటి కోసం 54 లక్షల మంది రైతన్నల ఎదురుచూస్తున్నారు. ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తామన్నారు. ఇప్పటికే రెండు సిలిండర్లు ఎగనామం పెట్టారు. నెలకు రూ.3 వేలు చొప్పున నిరుద్యోగ భృతి కోసం లక్షలాది మంది ఎదురుచూస్తున్నారు' అని కూటమి ప్రభుత్వం పాలనపై వైసీపీ ఫైర్ అవుతోంది.

### విద్యార్థులకు నాణ్యమైన

# భోజనం అందించాలి

**తాహసిల్దార్ మధుసూదన్ రెడ్డి - మహాత్మ జ్యోతి బాపూలే హై స్కూల్, కాలేజ్ ఆకస్మిత తనిఖీ నిర్వహించిన తాహసిల్దార్**



**సుల్తానాబాద్, డిసెంబర్ 12 (నినాదం న్యూస్):** విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనం అందిం చాలని తాహసిల్దార్ మధుసూదన్ రెడ్డి నిర్వాహకులకు ఆదేశించారు.గురువారం సుల్తానాబాద్ మండలం భూపతి పూర్ గ్రామంలోని మహాత్మా జ్యోతి బా పూలే హై స్కూల్, బాలుర జూనియర్ కళాశాల ఆయన తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కిచెన్‌షెడ్, కూరగాయలు, బియ్యం, పప్పులు, ఇతర సామగ్రిని పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తాజా కూరగాయలు,ఆకుకూరలతో భో జనం వండాలని,వంట విషయంలో పొరపాట్లు చే యద్దని నిర్వాహకులకు సూచించారు.విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యత తో మె నూ ప్రకారం భోజనం అందించాలని నిర్వాహకు లకు ఆదేశించారు.

### 175 నియోజకవర్గాల్లో

# పరిశ్రమల ఏర్పాటు

**యువతకు ఉద్యోగాల కల్పనే ధ్యేయం : నారా చంద్రబాబు నాయుడు**

**అమరావతి:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కలెక్టర్ల సమావేశం జరిగింది. ఇందులో భాగంగా పరిశ్రమల శాఖపై ఆ శాఖ కార్యదర్శి ఎన్.యు వరాజ్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఎంతమంది యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పించారన్నది ముఖ్యమని వ్యాఖ్యానిం చారు. 175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయాల్సి ఉందని వెల్లడించారు. భూసేకరణ సమయంలో స్థానిక రైతులను కూడా భాగస్వా ములను చేయాలని సీఎం ఆదేశించారు. ఆర్సెలార్ మిట్టల్ పరిశ్రమ, రామాయపట్నం వద్ద బీపీసీఎల్ రిఫైనరీ ఇలా వేర్వేరు పరిశ్రమలకు భూమి అవసరమని పేర్కొన్నారు. అమరావతి తరహాలోనే రైతులను పరిశ్రమలకు భూములిచ్చే అంశంలో భాగస్వాములను చేయాల్సిందిగా అధికారులకు సూచనలు చేశారు. వివిధ రంగాల్లో ఎంఎస్ఎంఈలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసేలా ప్రోత్సహించాలని స్పష్టం చేశారు. ఎంఎస్ఎంఈలను ఎన్యుమరేషన్ చేయించే పని త్వరితగతిన పూర్తి కావాలని సూచించారు. ఒక పరిశ్రమ తయారు చేసిన ఉత్పత్తి మరో పరిశ్రమకు ముడి సరుకు అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు.

20 లక్షల ఉద్యోగాల కల్పనపై కేబినెట్ సబ్ కమిటీ కూడా వేశారని మంత్రి లోకేష్ అన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విషయంలోనూ చర్యలు తీసుకోవాలని మంత్రి కోరారు. ప్రతీ పెట్టుబడి విషయంలోనూ కలెక్టర్లు జాగ్రత్తగా డీల్ చేయాలన్నారు. ఆర్సెలార్ మిట్టల్‌కు ఎన్ఎండీసీ ముడి ఇనుము ఇచ్చేందుకు ముందుకు వచ్చిందని.. పైప్ లైన్ ద్వారా ముడి ఇనుము ఖనిజం వచ్చేలా చేయాలని కోరుతున్నారని లోకేష్ తెలిపారు. ఈ పరిశ్రమ ఏర్పాటు కోసం ఉక్కుమంత్రికి, ఎన్ఎండీసీకి స్వయంగా నేనే ఫోన్ చేసి ఫాలోఅప్ చేస్తున్నాని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. కలెక్టర్లు కూడా పెట్టు బడుల విషయంలో ఇదే తర హాలో సీరియస్‌గా ఫాలోఅప్ చేయాలని సూచించారు. "నేను మంత్రిని, కలెక్టర్‌ను అంతా నా దగ్గరకే రావాలన్న ఆలోచన వదిలేయాలి" అని సీఎం సూచించారు. గత ప్రభుత్వ హయాంలో పెట్టిన ఇబ్బందుల కారణంగా ఏపీకి మళ్లీ రాబోమని వెళ్లిపోయారని దాన్ని సరిదిద్దేందుకు నానా తంటాలు పడుతున్నామని సీఎం వ్యాఖ్యానించారు. ప్రాజెక్టు ఆలస్యమైతే వారికి వయబిలిటీ విషయంలో ఇబ్బందులు వస్తాయని ఆ కారణంగా ఇతర రాష్ట్రాలవైపు వారు చూసే అవకాశం ఉందన్నారు. అందుకే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై పదేపదే చెబుతున్నట్టు వెల్లడించారు. పర్యాటకం కూడా ఉపాధి కల్పనలో కీలకమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# ప్రజలతో మెరుగైన సంబంధాలు కలిగి ఉండాలి

- పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్
- జూలపల్లి పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సిపి
- జూలపల్లి పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరు భేష్
- గతంలో కన్నా నేరాల శాతం తగ్గుముఖం



**సుల్తానాబాద్, డిసెంబర్ 12 (నినాదం న్యూస్):** ప్రజలతో మెరుగైన సంబం ధాలు కలిగి ఉండాలని రామ గుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ పోలీస్ సిబ్బందికి సూచించారు. గురువారం రామ గుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ సబ్‌డివిజన్ పరిధిలోని జూలపల్లి పోలీస్ స్టేషన్ ను రా మగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్, డీసీపీ చేతనతో కలిసి సంద ర్శించారు. ఈ సందర్భంగా రిసెప్షన్ సందర్శించి రికార్డులు తనిఖీ నిర్వహిం చారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల పిర్యాదుల విషయంలో వెంటనే స్పందించి విచా రణ చేపట్టి బాధితులుకు న్యాయం జరిగే విధంగా చూడాలి అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధి బౌగోలిక పరిస్థితులు, ఈ ప్రాంతం ఉన్న మావోయిస్టుల, కుటుంబ సభ్యుల వివరాలు, ఇక్కడ ఉండే ప్రజల గురించి, గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయని వివరాలు ఎస్ఐని అడిగి తెలుసుకున్నారు. ట్రైనింగ్ పూర్తి చేసుకొని కొత్తగా వచ్చిన పోలీసు కానిస్టేబుల్‌లను తక్కువ ఫోర్స్ ఉన్న పోలీస్ స్టేషన్‌లకు పోస్టింగ్ ఇవ్వడం జరిగింది. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి లా అండ్ ఆర్డర్, పొలిటికల్ సమస్యలు లేవు, నేరాలు కూడా గతం లోకంటే తగ్గడం జరిగింది అన్నారు. రాబోయే ఎన్నికల సంబందించి ఎస్ఐ, సిబ్బంది గ్రామాలను సందర్శించి సమస్యాత్మక గ్రామాలు, ట్రబుల్ మంగర్స్ గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి గ్రామాలలోని ప్రజల సమస్యలు, పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించడం జరుగుతుంది అదేవిదంగా ప్రజలతో మంచి సత్సంబం ధాలు ఏర్పరచుకుని ప్రతిష్టమైన ఇన్ఫర్మేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడం జరిగింది అన్నారు. అధికారులు, సిబ్బంది ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకుని శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూసుకోవాలని,

స్టేషన్ రికార్డ్స్‌ను ఎప్పటి కప్పుడు అప్డేట్ చేసుకోవాలని, అక్రమ రవాణాపై పూర్తి నిఘా ఉంచి నియం త్రించాలని, విజిబుల్ పోలీసింగ్‌ను పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, సుల్తానాబాద్ సీఐ సుబ్బా రెడ్డి, ఎస్ఐ నరేష్ కుమార్ ఉన్నారు.



సంపాదకీయం

# కార్యకర్తల స్థానాన్ని ఆక్రమించిన వ్యూహకర్తలు

నేటి కార్పొరేట్ ప్రపంచానికి తగినట్టు రాజకీయ పార్టీలు మారుతున్నాయి. గతంలో పార్టీలోనే వ్యూహకర్తలు ఉండేవారు. పార్టీ విధానాలకు తగినట్టు ఎన్నికల్లో గెలుపు వ్యూహాలు రచించేవారు. అయితే ఇప్పుడు వారు మాత్రమే సరిపోతారని ఏ పార్టీ అనుకోవటంలేదు.. పదు నైన వ్యూహాల కోసం బయటి సంస్థలను ఆశ్రయిస్తున్నాయి. దేశంలోని చాలా రాజకీయ పార్టీలు వ్యూహకర్తల్ని, వ్యూహ సంస్థల్ని ఏర్పాటు చేసుకుంటున్నాయి. ఎన్నికల్లో గెలిచేందుకు వారి సేవ ల్ని పొందుతు న్నాయి. ఈ క్రమంలో పార్టీల పని తీరులో, నాయకుల వ్యవహార శైలిలో మార్పు స్పష్టంగా కనిపి స్తోంది. ముఖ్యంగా సామాన్య ప్రజలతోనే కాకుండా కార్యకర్త లతో భేటీలను నాయకులు తగ్గించు కోవటం ఒక ముఖ్యపరిణామం. ఫలితంగా పార్టీ కార్య కర్తల ద్వారా పబ్లిక్ మూడ్ తెలుసుకునే పద్ధతికి దూరమయ్యారు. దాంతో ప్రజలు ఏమను కుంటున్నారో వారికి ప్రత్యక్షంగా తెలియటం లేదు. తమ వ్యూహకర్తలో, సంస్థలో ఇచ్చే సమాచారం మీదే వారు ఎక్కువగా ఆధారపడుతున్నారు. దాంతో, ఎన్నికల్లో తమకు కలిసొచ్చే పరిస్థితుల కన్నా బెడిసికొట్టే సందర్భాలే ఎక్కువని తెలంగా ణ, ఏపీ ఎన్నికలు నిరూపించాయి.! పార్టీ టిక్కెట్లివ్వటం నుంచి ప్రచారాంశాలు, ప్రాధాన్యతలు, పదవులు, బాధ్యతల కేటాయింపు వరకు అన్నీ వ్యూహకర్తలు`సంస్థలు సర్వే జరిపి ఇచ్చే సమాచారం ఆధారంగా చేస్తున్నారు. ఒకోసారి సర్వే బూచి చూపి నాయకులతో తమ ఇష్టాయిష్టాలను అమలు చేయిస్తుంటారు. ఇక, పార్టీ గెలిస్తే తమవల్లే అంటారు...ఓడితే మాత్రం బాధ్యత వహించవు. 2019లో వైసీపీ 151 స్థానాలు గెలిస్తే, అది తమ క్రెడిట్‌గా చెప్పుకున్న ఐప్యాక్ ..2024లో అదే పార్టీ, 11 స్థానాలకు పడిపోయినపుడు ఓటమికి కూడా సమాన బాధ్యత వహించాలి కదా! కర్నాటకలో, తెలంగాణలో ఆనాడు నెలకొన్న రాజకీయ పరిస్థితులు వాతావరణం కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడానికి కారణమయ్యాయి. కానీ, అదంతా తాము నమ్ముకున్న వ్యూహకర్త గొప్పతనమనుకొని పార్టీ వ్యవస్థ మొత్తాన్ని ఆయన చెప్పుచేతల్లో పెట్టింది. ఫలితం..హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ ఘోర పరాజ యం. కాబట్టి ప్రజాదరణ ఉండాలే తప్ప వ్యూహం పన్ని, ప్రభుత్వాధికారుల్ని బదిలీ చేసినట్టు అభ్యర్థులను అటు ఇటు మారిస్తే గెలవరు. రెండు వేల సంవత్సర మొదటి దశకం నుంచి ఈ అవలక్ష ణాలు మొదలయ్యాయి. పార్టీ కింది స్థాయి నాయకులు, కార్యకర్తలు, వివిధ సామాజిక వర్గాల`వృత్తుల నాయకుల మాటల్ని రాజకీయ పార్టీలు పరిగణనలోకి తీసుకోవడం లేదు, నేతలకు జనంతో సంపర్కం పోయింది. నెహ్రూ, ఇందిర, వాజ్‌పేయ్ వంటి కేంద్ర నాయకులతో పాటు చెన్నారెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, ఎన్‌టిఆర్, వైఎస్‌ఆర్ వంటి రాష్ట్ర నాయకులు వివిధ పద్ధతుల్లో జనంతో కలిసిపో యారు. ప్రజల మనోగతంపై పార్టీల స్థాయిలో మథనం జరిగేది. జనాభిప్రాయం తెలుసుకొని, అవసరాలు తీరుస్తూ వారి విశ్వాసం పొందడం ద్వారా గెలవాలనే తలంపే క్రమంగా మరుగునపడుతోంది. పార్టీలు నియమించుకునే వ్యూహకర్తలు`సంస్థల్లోని అత్యధికులు మేనేజ్‌మెంట్ కోర్సులు చేసినవారు. కనీసం గ్రామ పంచాయతీ ఎన్నికల పక్రియను కూడా సమీపంగా చూసి ఉండరు. ప్రజల్ని కేవలం ఓటర్లుగా, ఇంకా చెప్పాలంటే మార్కెట్‌గా చూసే వారి కంటికి రాజకీయ పార్టీ ఒక కమోడిటీగా మారింది. దానిని ఎలాగైనా కొనిపించటమే వారి పని! ఇక్కడ కొనపించటమంటే జనం తో ఓట్లేయిం చటం. ఈ పొలిటికల్ మార్కెటింగ్ ఎవరు బాగా చేస్తే వారే ఎన్నికల మార్కెట్లో నిలబడతారు. అందుకే, వారి నైపుణ్యాల అమ్ములపొది నుంచి స్కీంలు, రిబేట్లు, డిస్కౌంట్లు, ఆఫర్లు వచ్చాయి. నవరత్నాలయినా, గ్యారెంటీలయినా..వీటి మూలాలు ఈ వ్యూహకర్తల వ్యాపారపు మెదళ్ల నుంచి పుట్టినవే. ఇండియా షైనింగ్, నుంచి బై బై బాబు వరకు, ఇంటికో ఉద్యోగం నుంచి ప్రతి చేనుకు నీరు ప్రతి చేతికి పని వరకు, సబ్ కే సాత్ సబ్ కా వికాస్ నుంచి బాటింగేతో కాటింగే వరకు ప్రాసలతో కూడిన నినాదాల జోరంతా వ్యూహకర్తల చలువే! నినాదాలతో ప్రజల్ని అమాయ కులను చేసి తమ వైపుకు లాక్కోవాలనుకోవటానికి బదులు.. జనం అసలు ఏం కోరుకుంటున్నారో గ్రహించి, అవి తమ విధానాలుగా ప్రకటించే చొరవ రాజకీయ పార్టీల్లో ఉండాలి. కానీ దురదృష్ట వశత్తు ఇప్పుడు వాటిలో అది తగ్గుతోంది. రాజకీయం వ్యాపారం కాదు, సేవ అనే స్పృహ లోపిస్తోం ది. వ్యూహకర్తల ఎత్తులు`జిత్తుల కన్నా ప్రజల మనోభావాలే తమ రాజకీయ మనుగడను శాసిస్తాయ నే వాస్తవాన్ని పార్టీలు మరచిపోతున్నాయి. కార్యకర్తల్ని లక్ష్యపెట్టడం లేదు. రాజకీయ పార్టీలు ఒకప్పుడు సిద్ధాంత రీత్యా బలంగా ఉండేవి. విధానాలపై చర్చ, మేధో మథనానికి భేటీలు జరిగేవి. విధానపత్రాలు వెలువరించేది. ఎప్పటికప్పుడు శిక్షణా శిబిరాలుండేవి. 1995లో అధికార మార్పిడి తర్వాత సిఎం అయిన చంద్రబాబు, అటు ప్రజాక్షేత్రంలో నిరంతర కార్యక్రమాల్లో, ఇటు పార్టీ కార్యా లయంలో రోజూ సగటున రెండు, మూడు గంటలు గడిపేవారు. అధికారంలో ఉన్నా, దాదాపు అన్ని ప్రధాన పార్టీలకూ కార్యక్రమాలుండేవి. అట్టడుగు స్థాయి సమావేశాలు, ఇంటింటికీ వెళ్లటం, ప్రతి మనిషినీ కలవడం వంటివి తరచూ జరిగేది. వీటన్నిటి ద్వారా ప్రజలతో రాజకీయ నాయకులకు ప్రత్యక్ష బంధం ఏర్పడేది. అది వారి ఆలోచనా విధానాన్ని, పాలనా పద్ధతుల్ని ప్రభావితం చేసేది. ఇప్పుడేమీ జరగట్లేదు, జరిగినా తూతూ మంత్రంగానే! కాలేజీలు, యూనివర్శిటీల్లో 'విద్యార్థి రాజకీయాల' ద్వారా యువతరం రాజకీ యాల్లోకి వచ్చే మార్గమొకటి ఉండేది. అక్కడ్నుంచి యువనాయకుల్ని పార్టీలు ఎంపిక చేసుకునే 'క్యాంపస్ సెలక్షన్' పక్రియ అమలయ్యేది. ఫలితంగా ప్రజలనాడి ప్రాధాన్యత తెలిసిన యువతరం రాజకీయాల్లో క్రమంగా ఎదిగేది. పార్టీల్లో ప్రతి ఎన్నిక తర్వాత గెలుపో టముల్ని అధ్యయనం చేసే సమీక్షలుండేవి. చంద్రబాబు 27కు పరిమితమైనప్పుడు గానీ, జగన్మోహన్ రెడ్డి 11కు దిగజారినప్పుడు గానీ, కెసిఆర్ ఆరుమాసాల్లో రెండు ఎన్నికల్లో ఘోరంగా ఓడినపుడు గానీ నిజాయితీ సమీక్షలే జరుగలేదు. ఇక తప్పొప్పులు ఎలా తెలుస్తాయి? పార్టీల బలహీనతలు తెలుసు కాబట్టే వ్యూహ సంస్థలు, వ్యూహకర్తలు వారిని తమ బుట్టలో వేసుకుంటున్నారు. వారి బంధం కొనసాగుతూనే ఉంటుంది!

# తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ

**శ్రీవారి దర్శనానికి 6 గంటల సమయం**

తిరుమల :



తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వేంకటేశ్వరస్వామిని దర్శించు కునేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు 15 కంపార్టుమెంట్లలో వేచియుండగా టోకెన్లు లేని వారికి 6 గంటల్లో సర్వదర్శనం కలిగిందని టీటీడీ అధికారులు వెల్లడిరచారు. నిన్న స్వామివారిని 65,887 మంది భక్తులు దర్శించుకోగా 25,725 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.88 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు. తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో డిసెంబరు 13%శ్రీ% తిరుమంగై ఆళ్వార్ సాత్తుమొర జరుగనుంది. ఈ ఆలయంలో డిసెంబరు 4 నుంచి తిరుమంగై ఆళ్వార్ ఉత్సవం జరుగుతోంది. సాత్తుమొర సందర్భంగా డిసెంబరు 13న సాయంత్రం 5.30 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజస్వామివారు, తిరుమంగై ఆళ్వార్ ఆలయ మాడ వీధుల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

# పెరిగిపోతున్న సైబర్ క్రైమ్స్



సాంకేతికంగా అభివృద్ధి చెందే కొద్దీ అదే స్థాయిలో సవాళ్లు కూడా ఎదురవుతాయి.

రోజు రోజుకు పురోగమిస్తున్న డిజిటల్ టెక్నాలజీ ఇందుకు తాజా ఉదాహరణ. మనం డిజిటల్ పథంలో పురోగమి స్తున్న కొద్దీ సైబర్ క్రైమ్స్ కూడా పెరిగిపోతున్నాయి. వివిధ రంగాల సంస్థలపై మాల్‌వేర్‌లతో దాడిచేస్తున్న చీకటి మూకలు ప్రగతికి ప్రమాదకరంగా మారుతున్నాయి. ఈ మేరకు ఇండియా సైబర్ థ్రెట్ నివేదిక తాజాగా ఆశ్చర్యపోయే విషయాలు వెల్లడిరచింది. దాని ప్రకారం గడిచిన ఏడాది కాలంలో భారత్‌లో దాదాపు 37 కోట్ల మాల్‌వేర్ దాడులు జరిగాయి. కృత్రిమ మేధ సపోర్టుతో రోజు రోజుకు ఇలాంటివి పెరిగి వ్యక్తిగత ప్రైవసీ ప్రమాదంలో పడుతుందను నిపుణుల విశ్లేషణలు కలవరప రుస్తున్నాయి. తెలంగాణ, తమిళనాడు, ఢల్లీ మాల్‌వేర్ల తాకిడితో ఎక్కువగా సతమతమ వుతున్నాయి. గత పరిశీలనల ప్రకారం దేశీయ కంపెనీలు వారానికి మూడు వేలకు పైగా సైబర్ దాడులు ఎదుర్కొంటున్నాయి. ప్రపంచ సగటుతో పోలిస్తే ఇది దాదాపు రెట్టింపు! ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల డిజిటల్ వ్యవస్థల్లోకి చొరబడుతున్న నేరగాళ్లు కీలక సమాచారాన్ని కాజేసి అంగడి సరకుగా మార్చేస్తున్నారు. కంప్యూటర్లను స్తంభింపజేసి భారీగా డబ్బు గుంజుతున్నారు. వ్యక్తులనూ లక్ష్యా లుగా చేసు కుంటున్న సైబర్ బందిపోట్లు నిలువు దోపిడీ లకు పాల్పడుతున్నారు! సైబర్ నేరగాళ్ల విజృం భణతో ఈ ఏడాది తొలి తొమ్మిది నెలల్లోనే భారత్ రూ.11,300 కోట్లు కోల్పోయింది. వెలుగు లోకి రాని ఘటనలనూ కలిపి లెక్కిస్తే నష్టం మరింత ఎక్కువగా ఉంటుంది. దోచేసిన సొమ్మును కేటుగాళ్లు క్రిప్టోలుగా మార్చి దేశం దాటిస్తున్నారు. స్టాక్ ట్రేడిరగ్, పెట్టుబ డుల పేరిట అమాయ కులను వారు తేలిగ్గా ఏమారుస్తున్నారు. తాజాగా హైదరాబాద్‌లో విదేశీ మారక వర్తకం పేరిట ఒక వైద్యుణ్ని మోసగించి రూ.11 కోట్లు కొల్లగొట్టారు. ఇటీవలి కాలంలో డిజిటల్ అరెస్టుల పేరిట అధికమవుతున్న మోసాలు తీవ్ర కలకలం రేపు తున్నాయి. మనీలాండరింగ్, మాదకద్రవ్యాల అక్రమ రవాణాలో ప్రమేయం ఉందంటూ భాగ్యనగరంలో ఒక కుటుంబాన్ని బెదిరించిన సైబరాసురులు రూ.5.66 కోట్లు దోచేశారు. డిజిటల్ దొంగల చేతివాటానికి రాబోయే ఏడాదిలో భారతీయులు రూ.1.2 లక్షల కోట్లకు పైగా కోల్పోయే ప్రమాదముందని సైబర్ నేరాల సమన్వయ కేంద్రం అంచనా వేస్తోంది. 2033 నాటికి ఇండియా ఏటా లక్ష కోట్ల వరకు సైబర్ దాడుల పాలబడుతుందని, 2047 నాటికి అవి అంతకు 17 రెట్లకు ఎగబాకవచ్చని నిపుణులు హెచ్చరిస్తు న్నారు. వీటిని అడ్డుకోవ డంలో అలసత్వం వహిస్తే`డిజిటల్ ఇండియాకు అది శరాఘాతమవుతుంది! ఎప్ప టికప్పుడు కొత్త పద్ధతుల్లో దాడి చేస్తున్న సైబర్ నేరగాళ్లను నిరోధించేందుకు దేశీయంగా నాలుగు శాతం కంపెనీలే సన్నద్ధంగా ఉంటున్నట్లు పరిశీలనలు చెబుతున్నాయి. అక్ర మార్కులకు ఇదే అయాచిత వరమవు తోంది. వారివల్ల ముంచుకొస్తున్న ముప్పును అరికట్టా లంటే సంస్థలన్నీ సమర్థ సైబర్ భద్రతా వ్యవస్థ లను ఏర్పాటు చేసుకోవాల్సిందే. ఇండియాలో సరిపడినంతగా సైబర్ సెక్యూరిటీ నిపుణులు లేకపోవడంతో సమస్య మరింతగా విషమి స్తోంది. దీన్ని గుర్తించిన కేంద్రం వచ్చే అయిదే ళ్లలో అయిదు వేల మంది సైబర్ కమాండో లను సిద్ధం చేయాలని సంకల్పించింది. దాంతోపాటు ఆన్‌లైన్ మోసాలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించడమూ ప్రభుత్వాల బాధ్యత. ఎక్కడో నక్కి పంజా విసిరే సైబరాసురులు పోలీసులకు ఒక పట్టాన దొరకట్లేదు. ఒకవేళ పట్టుబడినా బెయిల్ రాగానే మాయమవుతున్నారు. మళ్లీ యథేచ్ఛగా పాత దందాలను కొనసాగిస్తు న్నారు. సత్వర విచారణలతో నేరగాళ్లకు కఠిన శిక్షలు పడితేనే జనం సొమ్ముకు రక్షణ లభిస్తుంది.

## అసెంబ్లీ లో 317జీవో బాధిత ఉద్యోగులపై

# ప్రభుత్వం దాట వేసే ధోరణి ??

**ఉద్యోగ ఉపాధ్యాయ లోకానికి యమపాశంగా మారిన 317 GO పై ప్రతిపక్ష నాయకులు అసెంబ్లీ లో ప్రభుత్వాన్ని ప్రశ్నించినా, ప్రభుత్వం ఖచ్చిత మైన సమాధానం చెప్పక దాటవేసే ధోరణి అవలంబించడం బాధాకరం. ఇది బాధితుల పై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం. ప్రభుత్వం ఇప్పటికైనా బాధితులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి. న్యాయం చేయాలి.317GO సమస్య ను ప్రభుత్వాలు తమ మేనిపెస్టో లో పెట్టె వరకు వచ్చిందంటే అది ఉద్యోగులను ఎంతగా మానసికంగా వేధిస్తుందో అర్థం చేసుకోవచ్చు.**

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బాధితుల వైపున మాట్లాడే నాయకులు అధికారంలోకి వచ్చాక బాధితులను విస్మరించడం ఎంత వరకు సమంజసం.నిజానికి ఇది బాధితులను,వారి బాధను,కష్టాన్ని కేవలం ఓట్ల కోసం వాడుకో వడమే అవుతుంది. గత 3 సంవత్సరాలుగా ఉద్యోగులు ప్రతీరోజు ఏదో ఒక రూపం లో నిరసన తెలియజేస్తున్నా కూడా 317GO బాధితులను పట్టించుకోక పోవడం బాధాకరం. ప్రభుత్వం ఒక్కసారి ఆత్మ పరిశీ లన చేసుకోవాల్సిన అవసరం ఉంది.ఉద్యోగు లను మానసిక వేదనకు గురిచేసి అభివృద్ధి సాధించడం అంటే ఉద్యోగుల మెడ మీద కత్తి పెట్టి పని చేయించడమే అవుతుంది.ఇలా చేయడం ఉద్యోగి ప్రాథమిక హక్కు అయినా పనిలో స్వేచ్ఛ పొందే హక్కును హరించ డమే. నేడు ప్రభుత్వం బాధితులకు కలిపి స్తున్న పరస్పర బదిలీ అనేది ఒక బిజినెస్ లాగా మారింది.బాధితుల బలహీనత ను ఆసరా చేసుకొని కొందరు ఉద్యోగులు దాదాపు 10-20 లక్షల వరకు డబ్బులు ఆశి స్తున్నారు,అంటే బాధితులకు వారి జిల్లాలు వారికి ఎంత విలువైనవో అర్థం చేసుకోవచ్చు . ఇది సాధారణ ఉద్యోగికి ఎంత కష్టమో ప్రభుత్వం ఆలోచించుకోవాలి.

ప్రభుత్వ కార్యకలపాల నిమిత్తం ఉద్యోగుల సేవలు ప్రభుత్వం వియోగించొచ్చు కాదంటా లేము కానీ ఉద్యోగి న్యాయమైన హక్కులను కాలరాసి శాశ్వతంగా పని చేయించుకోవడం అన్యాయం అవుతుంది.ఈ Mutual బదిలీల్లో ఇంకో నష్టం కూడా ఉంది అదేమంటే మరో 3 నెలలు,సంవత్సరంలో పదవీ విరమణ చెంది ఖాళీలు కావాల్సిన స్థానాలు పరస్పర బదిలీ అవకాశాన్ని ఆర్థిక వనరుగా వాడుకొని వెళ్తే వారి స్థానంలో వచ్చిన వారు వెంటనే రిటైర్ అవ్వరు కదా మరి 317 GO వల్ల జిల్లాలు మారి తిరిగి వచ్చే వారికి ఆస్కారమేది?ఇంకా లేనట్లే. 317 GO తో డిస్ట్రిక్ట్ క్యాడర్/జోన్ లో పని చేసే ఉద్యోగులను వేరే జోన్ మల్టీ జోన్ కి బదిలీ చేయడం జరిగింది. ఇది అన్యాయం కదా? అన్యాయం ప్రభుత్వం నికి తెలియదా?ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం మొండి పట్టుదలకు పోకుండా ప్రజా ప్రభుత్వం అని నిరూపించుకోవాలి.GO వల్ల జిల్లాలు మారిన బాధితులకు తక్షణమే న్యాయం చేయాలి.

సబ్ కమిటీ సూచించిన విధంగా UO note 2123 , others grounds గైడ్లెన్స్ విడుదల చేయాలని మనవి.

**వై.రత్నమాల**
**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**
**317 GO డిస్లోకేటెడ్ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం**



## ఓటర్లను ఆకర్షించేందుకు ఆప్‌ఆద్మీపార్టీ

# హామీల వర్షం

**ఎన్నికల్లో గెలిస్తే ప్రతి మహిళకు రూ.2,100**

న్యూఢిల్లీ :

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో అధికార ఆమ్ ఆద్మీ పార్టీ దూకుడు పెంచింది. ఓటర్లను ఆకట్టుకునేందుకు అనేక హామీలు ప్రకటిస్తోంది. ఇప్పటికే ఆటో డ్రైవర్లకు ఐదు కీలక హామీలు ఇచ్చిన విషయం తెలిసిందే. తాజాగా మహిళలకు ఆమ్ ఆద్మీ పార్టీ గుడ్ న్యూస్ చెప్పింది. వచ్చే ఎన్నికల్లో ఆప్‌ను గెలిపిస్తే 18 ఏళ్లు పైబడిన ప్రతి మహిళకూ నెలకు రూ.2,100 అందజేస్తామని ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ప్రకటించారు. గురువారం సీఎం అతిశీతో కలిసి ఓ కార్యక్రమంలో పాల్గొన్న కేజ్రీవాల్ మాట్లాడుతూ.. 'ప్రతి మహిళకు రూ.1,000 ఇస్తామని గతంలో హామీ ఇచ్చాము. అయితే, కొంతమంది మహిళలు నా వద్దకు వచ్చి ద్రవ్యోల్బణం కారణంగా రూ.1,000 సరిపోవడం లేదని చెప్పారు. అందుకే వారి అభ్యర్థన మేరకు 18 ఏళ్లు పైబడిన మహిళలందరికీ నెలకు రూ.2,100 ఇస్తాం' అని కేజ్రీవాల్ హామీ ఇచ్చారు. నేరుగా మహిళల బ్యాంకు ఖాతాలోకే ఈ మొత్తాన్ని జమ చేయనున్నట్లు వెల్లడిరచారు.

# ఇలాంటి సినిమాలు మానసిక ఆరోగ్యానికి హానికరం!




ఎంటర్‌టెయిన్‌మెంట్ మీడియం లో ప్రధానమైనది సినిమా. వీటి ప్రభావం సమాజంపై ఎక్కువగా పడుతుంది. ఒకప్పుడు ఇంటిల్లిపాదినీ ఆకట్టుకునే సినిమాలు వచ్చేవి. కానీ ఇప్పుడు అలాంటి ఫ్యామిలీ సినిమాలు ఏడాదికి ఎన్నివస్తున్నాయి. ఇప్పుడు సినిమాల్లో కథలు ఎలా ఉంటున్నాయి? ఆ మధ్య వచ్చిన బిజినెస్ మ్యాన్ అనే సినిమాలో హీరో మాఫియాను ఓ వ్యాపారంలా మార్చి దేశ రాజకీయాలనే మార్చాలని చూస్తాడు. ఇందుకు గూండాయిజాన్ని వైట్ కాలర్ జాబ్‌లా కలరింగ్ ఇస్తాడు. ఇక సలార్ అనే సినిమాలో హీరో ముద్ర ఉన్న లారీలను ఆపేందుకు కస్టమ్స్ ఆఫీసర్లు, పోలీసులు వణికిపోతారు. కేజీఎఫ్‌లో హీరో కేంద్రప్రభుత్వాన్నే గడగడలాడిస్తాడు. నేరం చేయడం లోనూ స్టైల్ ఉంటుందని యువతలో క్రేజ్ నింపుతాడు. పుష్ప సినిమాల్లో ఎర్రచందనం ఎలా స్మగ్లింగ్ చేయాలో కొత్త వాళ్లకు క్లాసులు చెప్పినట్టుగానే ఉంటుంది. కొత్తగా వస్తున్న డ్రిరకర్ సాయి అనే సినిమా ట్యాగ్ లైన్.. బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్. ఇందులో బూతులు మాట్లాడటం.. ఎప్పుడూ తాగుతూ ఉండటం.. అమ్మాయిల వెంటపడటమే యువకుల లక్షణం అన్నట్టుగా చూపించారు. అంతి మంగా అన్ని సినిమాల్లోనూ కష్టపడకుండానే డబ్బు గుట్టలుగా వచ్చి మీద పడిపోవాలి.. హీరో అనుకున్న అమ్మాయి అతడికి దక్కాలి. అందుకు ఏం చేయడానికైనా వెనుకాడొద్దు అన్న ఒకే ఒక సిద్ధాంతం కనిపిస్తుంది. మరి ఇలాంటి సినిమాల వల్ల సమాజానికి ఏం ఉపయోగం..? సినిమా లతో సమాజంలో పాజివిటీవీని పెంచకపోయినా ఫర్వాలేదు కానీ, నెగిటివిటీని పెంచుతుం డటమే ప్రస్తుతం వచ్చిన సమస్య.పన్నులు పెంచితే తప్పేమి..?సినిమా అంటే వ్యాపారం అవును.. అది ఎవరూ కాదనలేని సత్యం. సినిమాలు తీసేందుకు కోట్లలో ఖర్చు అవుతుంది. దానిని రాబట్టుకు నేందుకు ఎన్నోరకాల మ్యాజిక్కులు చేయాల్సి ఉంటుంది. అందు కని నరుక్కోవడాలు.. చంపుకోవ డాలతో హింసను మాత్రమే హైలైట్ చేయడం వల్ల సమాజానికి జరుగుతున్న నష్టానికి ఎవరు బాధ్యత వహిస్తారు? కొంతమంది సినిమా పెద్దలు, ముఖ్యంగా మూవీ ఫిలాసఫర్ రామ్ గోపాల్ వర్మ అనేక మాధ్యమాల్లో మాట్లాడుతూ 'సినిమా నచ్చితే చూడండి.. లేకపోతే మానేయండి. అంతేకానీ, ఇలా తీయవద్దు.. అలా తీయవద్దు. అని చెప్పే అధికారం ఎవరికీ లేదు. సినిమా అనేది నిర్మాత, దర్శకుడు తయారుచేసిన ప్రొడక్టు. దాని ధర నిర్ణయించే అధికారం వారికే ఉంటుంది తప్ప మరెవరికీ ఉండదు. అందుకే సినిమా టికెట్ ధర రూ.10వేలు పెట్టినా నష్టం లేదు. ఇష్టమున్న వాళ్లే చూస్తారు.' అని కూడా సెలవిచ్చారు. నిజమే ఆ ఆర్గ్యుమెంట్‌లో వాస్తవం ఉన్నది. మరి సమాజానికి నష్టం కలిగిస్తున్న అనేక వస్తువులపై ప్రభుత్వాలు భారీగా పన్నులు విధి స్తాయి. మరి వయలెన్స్ కంటెంట్ ఉన్న సినిమాలకు ఎందుకు రెండిరతలు, మూడిరతల పన్ను విధించవద్దు అప్పుడు ఆ పన్ను కట్టేందుకు సిద్ధమైనవాళ్లే వయలెన్స్ సినిమాలు తీస్తారు.చెడు విషయంలోనూ మానవీయ కోణమేనా?నిజానికి ప్రభుత్వాలు.. సినిమాలను కేవలం వందల కోట్లతో నిర్మించారు అన్న కోణంలోనో.. లేక ఆ పరిశ్రమలో వేలమంది పనిచే స్తున్నారు అన్న మానవీయ కోణంలోనో చూస్తుంటాయి.

**కానీ, సిగరెట్లు, మద్యం మనుషుల ప్రాణాలు తీస్తాయి కదా..**

వాటిపై ఎక్కువగా భారీగా పన్నులు వేసినట్టే వయలెన్స్ సినిమాలకు కూడా దాన్ని వర్తింపజేయాలి. సినిమాలో ఉన్న స్టాండర్డ్స్ ఆధారంగా సెన్సార్ బోర్డు వాళ్లు సర్టిఫికెట్ ఇచ్చినట్టుగానే ప్రభుత్వం కూడా వయలెన్స్ ఆధారంగా పన్ను శ్లాబులు అమలు చేయాలి. అలా చేయడం వల్ల సినీ పరిశ్రమ మూసివేయాల్సి వస్తుందని వాదనలు వస్తే.. సిగరెట్, మద్యం తయారీ పరిశ్రమలపై సైతం ఆంక్షలు తొలగించాలి. ఎందుకంటే ఆ పరిశ్రమల్లోనూ వేల మంది కార్మి కులు పనిచేస్తుంటారని మరిచిపోవద్దు. సినిమాల ప్రభావంతో నేరాలు పెరగడం.. గ్యాంగ్‌స్టర్ అనిపించుకునేందుకు యువకులు బహిరంగంగా హత్యలు చేయడం.. మారణా యుధాలతో వీడియోలు పోస్టు చేస్తున్న ఘటనలు నిత్యం కనిపిస్తూనే ఉన్నాయి.నేరాన్ని ప్రోత్సహించినా.. నేరమే!భారత రాజ్యాంగం ప్రకారం, నేరం చేయడమే కాదు.. నేరాన్ని ప్రోత్సహించినా నేరంగానే పరిగణిస్తారు. ఆ కోణంలో చూస్తే సినిమాల్లో నేరాలు చేయడాన్ని హీరోయిజంగా చూపించడం ముమ్మా టికీ తప్పే. అలాంటి సినిమాలపై నిషేధం విధించడం చట్టపరిధిలో లేకపోతే.. కనీసం అధిక పన్నులు విధించడం ద్వారా సమాజానికి కొంతైనా మేలు చేయవచ్చు. సిగరెట్, మద్యం ధరలు భారీగా పెంచడం వల్ల కనీసం కొంతమందైనా వాటికి దూరంగా ఉంటారు. అలాగే పన్ను భయంతో సినిమాల్లో కనీసం హింస కంటెంట్ తగ్గించే అవకాశాలు పెరుగుతాయి. అదే సమయంలో పాజిటివిటీ పెంచే సినిమాలకు అనేక రిబేట్లు ఇవ్వాలి. దీనివల్ల నిర్మాతల ఆలోచనా ధోరణిలోనూ మార్పు వచ్చే అవకాశం ఉన్నది.సినిమాల్లో నెగిటివిటీని తగ్గించాల్సిందే!నిజానికి ఎన్నో సినిమాలు ఫీల్ గుడ్ ఆంబియెన్స్‌తో ఉంటాయి. వాటిని చూసి సినిమా థియేటర్ నుండి బయటికి వచ్చినా మనస్సు ఆహ్లాదంగా ఉంటుంది. అయితే, మానసిక పరిశోధనల ప్రకారం మానవులు తాము చేయలేని అతీంద్రియ చర్యలను సినిమాల్లో చూసి మానసికంగా సంతోషపడతాడు. అందుకే ఫాంటసీ, సాధ్యం సీక్వెన్స్‌లకు ఎప్పు డూ ప్రేక్షకాదరణ ఉంటుంది. అయితే, సినిమాల్లో చూపించే ఘటనలు నిజజీవితంలోనూ చేయాలి అనిపించేంత ఇంపాక్ట్ క్రియేట్ చేయడం వల్ల యువత నేరాల బాట పట్టే అవకాశం ఉన్నది. సినిమాల ప్రభావంతో రియాలిటీకి, ఫాంటసీకి మధ్య ఉన్న తారతమ్యాన్ని యువత గుర్తించలేక పోతున్నది. కొన్ని సినిమాల్లో హీరో చేసే వయలెన్స్‌కి హీరోయిన్ పడిపోవడం చూపిస్తుంటారు. దాన్ని కొందరు మానసిక పరిపక్వత యువకులు కాపీ కొడుతూ అమ్మాయిల భద్రతకు ప్రశ్నార్థకంగా మారుతున్నా రు. ఇలా ఎన్నో అంశాల్లో సినిమాలు యువతపై చెడు ప్రభావాన్ని చూపిస్తున్నాయి. సిగరెట్, మద్యం మనిషి ఆరోగ్యానికి ఎంత ప్రమాదకరమో సినిమాల్లో హింస, నెగిటివిటీ మానసిక ఆరోగ్యానికి అంతే ప్రమాదకరం.

## రాజమండ్రి నుంచి ఢిల్లీకి విమానసర్వీసులు



**అమరావతి:** ఏపీలోని రాజమండ్రి నుంచి నేరుగా ఢిల్లీ, ముంబాయి విమాన సర్వీస్ గురువారం నుంచి ప్రారంభమయ్యింది. ఢిల్లీ నుంచి రాజమండ్రి మధురపూడి ఎయిర్‌పోర్టుకు మొదటిసారిగా వచ్చిన ఇండిగో ఎయిర్ బస్‌లో కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు, పార్లమెంట్ సభ్యురాలు పురందేశ్వరి రాజమండ్రికి వచ్చారు. ఈ సందర్భంగా విమానానికి వాటర్ కెనాన్లతో సిబ్బందితో స్వాగతం పలికారు. కేంద్ర మంత్రి మాట్లాడుతూ ఇంతకు ముందు ఢిల్లీకి, విదేశాలకు వెళ్లాలంటే విజయవాడ, విశాఖ, హైదరాబాద్‌కు వెళ్లాల్సివచ్చేదని అన్నారు. ఇకపై ముంబాయి, ఢిల్లీకి వెళ్లి అక్కడి నుంచి విదేశాలకు వెళ్లవచ్చని తెలిపారు. కాకినాడు ఎయిర్‌పోర్టు విషయంలో ల్యాండ్‌తో సహా ఫిజిబిల్టిని పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు. భవిష్యత్‌లోనూ తిరుపతి, షిర్డీ, జైపూర్, గుజరాత్ రాష్ట్రాలకు, ప్రధాన నగరాలకు బిజినెస్ కనెక్టివిటీని పెంచడానికి అవకాశముందని అన్నారు. 2027లో రాజమండ్రి పుష్కరాలకు కూడా విమానశ్రయాలు ఎంతగానో దోహదపడుతాయని తెలిపారు.

## తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ

### శ్రీవారి దర్శనానికి 6 గంటల సమయం



**తిరుమల:** తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు 15 కంపార్టు మెంట్లలో వేచియుండగా టోకెన్లు లేని వారికి 6 గంటల్లో సర్వదర్శనం కలిగిందని టీటీడీ అధికారులు వెల్లడించారు. నిన్న స్వామివారిని 65,887 మంది భక్తులు దర్శించుకోగా 25,725 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.88 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు. తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో డిసెంబరు 13 తిరుమంగై ఆళ్వార్ సాత్తుమొర జరుగనుంది. ఈ ఆలయంలో డిసెంబరు 4 నుంచి తిరుమంగై ఆళ్వార్ ఉత్సవం జరుగుతోంది. సాత్తుమొర సందర్భంగా డిసెంబరు 13న సాయంత్రం 5.30 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామి వారు, తిరుమంగై ఆళ్వార్ ఆలయ మాడ వీధుల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

## వైసీపీని వీడుతున్న ముఖ్యనేతలు

### అదే కోవలో భీమవరం మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



**పశ్చిమగోదావరి:** ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైన వైసీపీకి కీలక నేతలు షాక్‌ల మీద షాక్‌లు ఇస్తున్నారు ఆ పార్టీ సీనియర్ నేతలు. ఏళ్లుగా ఆ పార్టీని అంటిపెట్టుకున్న నేతలు సైతం ఇప్పుడు ఆ పార్టీని వీడేందుకు సిద్ధమవుతున్నారు. సిద్ధమవడం ఏంటి.. ఆల్రెడీ కొందరు ముఖ్య నేతలు పార్టీ వీడగా.. మరికొందరు పార్టీకి దూరంగా ఉంటూ వస్తు న్నారు. గురువారం ఉద యాన్నే మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత అవంతీ శ్రీనివాస్ ఊహించని రీతిలో తన రాజీనామా నిర్ణయాన్ని ప్రకటించారు. ఇలా ఉండగానే మరో కీలక పరిణామం వైసీపీని భారీగా కుదిపేసింది. ఇదేకోవలో మరో నేత వైసీపీకి రాజీనామా చేసే యోచనలో ఉన్నారు. జగన్ పార్టీకి రాజీనామా చేసేందుకు భీమవరం మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. కొంతకాలంగా వైసీపీ కార్యక్రమాలకు గ్రంధి శ్రీనివాస్ దూరంగా ఉంటున్న విషయం తెలిసిందే. అన్నీ అనుకున్నట్లు జరిగితే త్వరలోనే మరికొన్ని రాజీనామాలు ఉంటాయని వార్తలు వస్తున్నాయి. ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఆ తర్వాత ఎమ్మెల్యేలు కూడా రాజీనామా చేస్తారని వైసీపీలోనే పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. దీన్ని బట్టి చూస్తే రాజీనామాలు ఇప్పట్లో ఆగే పరిస్థితి అయితే కనిపించట్లేదు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత.. వైసీపీ నేతల్లో అంతర్మథనం మొదలైన ట్లుంది. గత ఐదేళ్ల పాలన దృష్ట్యా రాష్ట్రంలో పార్టీకి భవిష్యత్ లేదనే నిర్ణయానికి ఆ పార్టీ నేతలు వస్తున్నారట. అందుకే.. పక్క చూపులు చూస్తున్నారట. ఇప్పటికే చాలా మంది ముఖ్య నేతలు వైసీపీని వీడగా.. మరికొందరు అదే ఆలోచనలో ఉన్నారు. ఇక కొందరు నేతలైతే అసలు పార్టీలో ఉన్నారో, లేదో కూడా తెలియడం లేదు. పార్టీతో అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. కీలక నేతలు ఎన్నికల తర్వాత వైసీపీకి దూరంగా ఉంటున్నారు. ఈ పరిస్థితి బట్టి చూస్తే వైసీపీ దుకాణం త్వరలోనే బంద్ అవడం ఖాయం అని పొలిటికల్ సర్కిల్‌లో టాక్ నడుస్తోంది.

## మార్చి 1నుంచి ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు

- మార్చి 3నుంచి ఇంటర్ రెండో సంవత్సరం పరీక్షలు
- పరీక్ష షెడ్యూల్‌ను విడుదల చేసిన ఏపీ విద్యాశాఖ



అమరావతి :ఏపీ ఇంటర్మీడియేట్ పరీక్ష షెడ్యూల్ విడుదలైంది. వచ్చే ఏడాది మార్చి 1వ తేదీ నుంచి 19వ తేదీ వరకు ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు కొనసాగనున్నాయని విద్యాశాఖ తెలిపింది. అలాగే మార్చి 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఇంటర్ రెండో సంవత్సరం పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపింది. ఈ సందర్భంగా పరీక్ష షెడ్యూల్‌ను విడుదల చేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ .. పరీక్షలు రాసే విద్యార్థులందరికీ ఆల్ ది బెస్ట్ చెప్పారు.

# ఐటీలో విప్లవాత్మక మార్పులు

### మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**అమరావతి:** గూగుల్ ఒప్పందం రాష్ట్రానికి శుభ పరిణామం, ఐటీలో విప్లవాత్మక అభివృద్ధి నాంది అని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ఐటీ మంత్రి నారా లోకేష్ చేసిన కృషితో గూగుల్ కంపెనీ విశాఖపట్నానికి వస్తోందని తెలిపారు. ఏఐ రంగంలో ఏపీ తొలి అడుగు వేయబోతుందని అన్నారు. అంతర్జాతీయ స్థాయి అవకాశాల కోసం యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వనుందని తెలిపారు. విద్యార్థులు, డెవలపర్లకు ఏఐ ఆధారిత నైపుణ్యాల కోసం 10వేలమందికి గూగుల్ ఎసెన్సిషియల్ పేరుతో నైపుణ్య శిక్షణ కోర్సు అందిస్తుందని మంత్రి మండిపల్లి రాంప్ర సాద్ రెడ్డి పేర్కొన్నారు. కాగా.. ఆంధ్రప్రదేశ్‌తో కీలక భాగస్వామిగా ఉంటామని ప్రఖ్యాత ఐటీ దిగ్గజం గూగుల్ ప్రకటించింది. విశాఖపట్నంలో గూగుల్ కేంద్రాన్ని ఏర్పాటు చేయ డంతో పాటు రాష్ట్రంలో కృత్రిమ మేధ (ఏఐ) సేవలు అందించేందుకు ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. వెలగపూడి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌తో గూగుల్ గ్లోబల్ నెట్‌వర్క్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (జీజీఏఐ) వైస్ ప్రెసిడెంట్ వికాశ్ కోలే బృందం సమావేశమైంది. చంద్రబాబు, లోకేశ్ సమక్షంలో ఒప్పం దాలపై సంతకాలు చేశారు. పెట్టుబడులు ఏ స్థాయిలో పెట్టాలను కుంటున్నారు, విశాఖ సహా రాష్ట్రంలోని ఇతర ప్రదేశాల్లో ఎక్కడెక్కడ తమ కేంద్రాలను ఏర్పాటు చేయాలను కుంటున్నారో వికాస్ వెల్లడిం చారు. ఈ నెల ఐదో తేదీన రాష్ట్ర ప్రభుత్వంతో గూగుల్ చేసుకున్న ఒప్పందం, ఆ తర్వాత విశాఖలో వికాస్ పర్యటన గురించి చర్చ జరి గింది. అమెరికా పర్యటనలో గూగుల్‌ను మంత్రి లోకేశ్ సందర్శించడం, రాష్ట్రానికి ఏఐ సేవలు అందించాలంటూ ఆహ్వానించడం వంటి అంశాలూ ప్రస్తావనకు వచ్చాయి. రాష్ట్రంలో తమ కార్యకలాపాలను విస్తరిస్తామని, త్వరలో వివరాలు వెల్లడిస్తామని వికాస్ వెల్లడించారు. మంత్రి లోకేశ్, సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్, ఐటీ, పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్‌తో జరిపిన సంప్రదింపుల తర్వాత రాష్ట్రంతో వ్యూహాత్మకంగా కలసి ముందుకు వెళ్లాలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో గూగుల్ కార్యకలాపాలను చేపట్టడం, అందునా విశాఖలో కేంద్రాన్ని ఏర్పాటు చేయడంపై లోకేశ్ సంతోషం వ్యక్తం చేశారు. రిలయన్స్, నిప్పాన్ స్టీల్స్, భారత్ ఫోర్జ్, టాటా గ్రూప్ వంటి సంస్థలు రాష్ట్రానికి రావడంపై చర్చ సాగింది.

## ఆంధ్రప్రదేశ్‌లో రికార్డు స్థాయిలో మద్యం విక్రయాలు

### ప్రభుత్వానికి భారీగా సమకూరిన ఆదాయం



**అమరావతి:** కొత్తగా మద్యం విధానం అమల్లోకి రావడంతో ఆంధ్రప్రదేశ్‌లో మందు బాబులు పండుగ చేసుకుంటున్నారు. కొత్త విధానం అమల్లోకి వచ్చిన రోజే వైన్స్, బార్లకు బారులు తీరారు. ఫలితంగా మూడు నెలల్లోనే రికార్డు స్థాయి లోనే భారీగా విక్రయాలు జరిగాయి. మందుబా బులకు మందు.. ప్రభు త్వానికి భారీగా ఆదాయం సమకూరింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. ఎన్ని కల్లో తీవ్రంగా ప్రభావితం చేసిన మద్యం విధానం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పరిస్థితి మారిపోయింది. బ్రాండెడ్ మద్యం.. అన్ని రకాల బ్రాండ్ మద్యం అందుబాటులోకి వచ్చిన విషయం తెలిసిందే. కొత్త మద్యం విధానం అమల్లోకి రావడంతో భారీగా అమ్మకాలు జరిగాయి. ప్రైవేట్ వ్యక్తుల ఆధ్వర్యంలో అక్టోబర్ 16వ తేదీ నుంచి ఆంధ్రప్రదేశ్‌లో 3,300 దుకాణాల్లో విక్రయాలు ప్రారంభమయ్యాయి. అక్టోబర్ 16 నుంచి డిసెంబర్ 9వ తేదీ వరకు రూ.4,677 కోట్ల మేర మద్యం విక్రయాలు జరిగాయి. కొత్త మద్యం విధానం అమల్లోకి వచ్చాక 61.63 లక్షల కేసుల మద్యం తాగేశారు. 19.33 లక్షల కేసుల బీర్ల విక్రయాలు జరిగాయి. మద్యం విక్రయాలు భారీగా జరగడంతో మందు బాబులు పండుగ చేసుకోగా.. ప్రభుత్వానికి భారీగా మద్యం నుంచి ఆదా యం లభించింది. కొత్త సంవత్సరం.. సంక్రాంతి పండుగకు ఊహించని రీతిలో మద్యం విక్రయాలు ఉంటాయని ఎక్సైజ్ శాఖ భావిస్తోంది.

## రాజీ మార్గమే.. రాచ మార్గం

- 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి
- హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్‌జి



**జమ్మికుంట, డిసెంబర్ 12 (నినాదం న్యూస్) :** రాజీ మార్గమే రాచమార్గం అని ఈనెల 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు వినియోగించుకోవాలని హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి సూచించారు. రాజీమార్గమే రాచ మార్గమని కక్షలు గొడవలతో సాధించేది ఏమీ లేదని రాజీ పడితే ఇద్దరు గెలిచినట్లే అని ఆయన తెలిపారు. లోక్ అదాలత్‌లో కక్షిదారులు ఇద్దరు పరస్పర అంగీకారంతో సత్వర పరిష్కారం పొందవచ్చునని ఏసిపి తెలిపారు. జ్యూడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీసు అధి కారులు కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్స్ పోలీస్ సిబ్బంది రాజి పడ దగ్గ కేసులను గుర్తించి ఇరు వర్గాలను పిలిపించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేలా అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. లోక్ అదాలత్‌లో సత్వర న్యాయం జరుగు తుందని అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

### భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

అప్రమత్తంగా ఉండాలన్న హోంమంత్రి అనిత



**అమరావతి:** బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం కారణంగా రాయలసీమ, దక్షిణ కోస్తా జిల్లాలో వర్షాలు కురుస్తున్నాయి. దీనిపై రాష్ట్ర హోంమంత్రి అనిత స్పందించారు. భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అనిత అధికారులను ఆదేశించారు. ఘాట్ రోడ్లు, కొండచరియలు ఉండే ప్రాంతాల్లో ముందస్తు రక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వర్షాలు కురుస్తున్న ప్రాంతాల ప్రజలకు హెచ్చరిక సందేశాలు పంపాలని సూచించారు. కాగా, ఆగ్నేయ బంగాళాఖాతాన్ని ఆనుకుని నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం రాగల 24 గంటల్లో బలహీనపడుతుందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) వెల్లడించింది

MANAPPURAM HOME FINANCE LTD.

**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**

ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923KL2010PLC039179
యూనిట్ 301-315, 3వ అంతస్తు, ఎ వింగ్, "కనకియా వాల్ స్ట్రీట్", అంధేరి-కుర్లా రోడ్డు, అంధేరి ఈస్ట్, ముంబయి-400093.
సంప్రదించు నెం. 022-68194000/022-66211000.

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ *(యాక్ట్), 2002 (2002 యొక్క 54) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** ("ఎంఏహెచ్ఓఎఫ్ఐఎన్") వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారు జారీ **చేసిన డిమాండ్ నోటీసు** ప్రకారము రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలను నోటీసులో తెలిపిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరియున్నారు. సదరు రుణగ్రహీత బకాయి మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు *(యాక్ట్)లోని రూల్ 9తో చదవబడు సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని వాస్తవంగా స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు ఒక వేళ జరిపినట్లయితే వాటి సంబంధిత ఆస్తుల కొరకు దిగువ తెలిపిన విధంగా **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారి ఛార్జ్‌కి లోబడి ఉంటాయి.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు/ రుణ ఖాతా నెంబర్/బ్రాంచ్ | ఆసక్తి వ్యక్తీకరించిన తనఖాపెట్టబడిన స్థిరాస్తి వివరణ | డిమాండ్ పంపిన నోటీసు తేది & రావలసిన బకాయి మొత్తం | వాస్తవంగా స్వాధీనతా తేది |
|---|---|---|---|---|
| 1 | రవికుమార్ జెస్టాది & శోభ పి/ PU90PULONS000005000160/ కడప | సర్వే నెం. 605/1 & 605/2, డి.నెం. 1/496 ఇంటి దగ్గర, బొల్లవరం, హరిజనవాడ, వార్డు నెం. 01, బొల్లవరం గ్రా॥, ప్రొద్దుటూర్ మున్సిపాలిటీ, వైఎస్ఆర్ జిల్లా, బొల్లవరం పోస్ట్, కడప, ఆంధ్రప్రదేశ్, పిన్: 516360. | 14.09.2023 & రూ. 15,24,100/- | 11-12-2024 |

తేది: 13-డిసెంబర్-2024 | ప్రదేశం: కడప
సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

MANAPPURAM HOME FINANCE LTD.

**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**

ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923KL2010PLC039179
యూనిట్ 301-315, 3వ అంతస్తు, ఎ వింగ్, "కనకియా వాల్ స్ట్రీట్", అంధేరి-కుర్లా రోడ్డు, అంధేరి ఈస్ట్, ముంబయి-400093.
సంప్రదించు నెం. 022-68194000/022-66211000. బ్రాంచ్: తిరుమల టాకీస్ క్రాస్ రోడ్

**అమ్మకం సహిత వేలం ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద క్ర.సం. 1లో పేర్కొన్న రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులకు మేము ఈ అమ్మకపు నోటీసును జారీ చేస్తున్నాము, ఈ తేది నుండి 30 రోజులలోపు క్రింద పేర్కొనబడినట్లుగా వారి రుణ బాధ్యతను క్లియర్ చేయమని సలహా ఇస్తున్నాము, విఫలమైనచో బకాయిలను వసూలు చేసుకొనుటకు దిగువ తెలిపిన తేదీన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని రూల్ 8లోని సబ్ రూల్ 6లోని సెక్షన్ 13(4) యొక్క నిబంధనల ప్రకారం ఈ క్రింద తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తిని బహిరంగ వేలం ద్వారా విక్రయించబడును. క్ర.సం 1లో పేర్కొన్న రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులకు సదరు చట్టము క్రింద వేలం నోటీసుగా కూడా ఇది పరిగణించబడుతుంది.

| క్ర. సం. | రుణ ఖాతా నెం. | రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/ల & హామీదారు/ల పేరు | స్థిరాస్తి వివరణ | స్వాధీనతా తేది | రావలసిన బకాయి మొత్తం రూ. లలో | రిజర్వు ధర మరియు బయానా మొత్తం రూ. లలో | ఆస్తి తనిఖీ తేది | వేలం తేది & సమయం |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | NLAP0111 002378 | ముడిగేపల్లి ప్రశాంత్ కుమార్, ముడిగేపల్లి సిరివెన్నెల & రావోజి ఉదయ్ భాస్కర్ | ప్లాట్ నెం. 42, సీతారాంనగర్ కాలనీ, అమృతపూర్ గ్రా॥ శివార్, చర్చి దగ్గర, డిచ్‌పల్లి, పోస్ట్ డిచ్‌పల్లి బి.ఓ., నిజామాబాద్, తెలంగాణ, పిన్: 503175 | 09-11-2024 | రూ. 4,77,485/- | రూ. 24,77,399/- & రూ. 6,19,350/- | 18-12-2024 | 13-01-2025 మ. 03.00 గం॥ల వరకు |

**వేలం ప్రదేశం:** మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్. ఇం.నెం. 2-4-95, మహిళా పోలీస్ స్టేషన్ దగ్గర, బోయిగల్లి, వీక్లీ బజార్, శివాజీ నగర్, నిజామాబాద్-503001.

**నియమ నిబంధనలు:** (1) వేలంలో పాల్గొనేందుకు, ఆసక్తి గల బిడ్డర్లు "మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున డిడి ద్వారా బయానా నగదును డిపాజిట్ చేయాలి. (2) విజయవంతమైన బిడ్డర్ డిపాజిట్ చేసిన బయానాను మినహాయించి అతని/ఆమె పేరున నిర్ణయించబడిన అమ్మకము పై వెంటనే బిడ్ మొత్తంలో 25% చెల్లించాలి, మిగిలిన అమ్మకంపు ధరను అమ్మకం తెలియజేసిన తేది నుండి 15 రోజులలోపు చెల్లించాలి. (3) విజయవంతమైన బిడ్డరు చెల్లింపులను అమలు చేయడంలో విఫలమైనట్లయితే లేదా ఏదైనా పద్ధతిలో అమ్మకపు నిబంధనలకు కట్టుబడి ఉండటంలో విఫలమైతే, ఇంతకుముందు డిపాజిట్ చేసిన మొత్తం జప్తు చేయబడుతుంది మరియు అతను/ఆమె సదరు జప్తు చేసిన మొత్తంపై ఎటువంటి క్లెయిమును కలిగి ఉండరు. (4) ఏదైనా కారణం చేత, బహిరంగ వేలం రోజున, రిజర్వు ధర కార్యరూపం దాల్చకపోతే, అప్పుడు ఆ తర్వాత అనుకూలమైన తేదీన సంబంధిత ఆస్తితో లావాదేవీ చేయుటకు రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/లు, హామీదారు/లు మరియు సాధారణ ప్రజలకు ఎటువంటి తదుపరి నోటీసు ఇవ్వకుండా టెండర్/ప్రైవేట్ ఒప్పందాన్ని పిలిచే హక్కు అధీకృత అధికారికి ఉంటుంది. (5) అమ్మకం "ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన ఉంటుంది, ఆసక్తి గల వ్యక్తులు ఆస్తిని ప్రభావితం చేసే ఆస్తి యొక్క టైటిల్ మరియు ప్రభుత్వం/ సెమీ ప్రభుత్వం నుండి క్లెయిమ్‌లు/బకాయిల ఏవైనా ఉంటే వాటి గురించి వారి స్వంత స్వతంత్ర విచారణలు జరుపుకోవాలి. ఈ ఆస్తులపై చెల్లించాల్సిన మరియు బకాయి ఉన్న ఏవైనా చట్టబద్ధమైన లేదా ఇతర బకాయిలను కొనుగోలుదారులు/బిడ్డర్లు మాత్రమే భరించాలి. ఆస్తిని బదిలీ చేయడానికి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు, బదిలీ రుసుము మొదలైన వాటితో కలుపుకొని అన్ని రకాల ఖర్చులు కొనుగోలుదారు మాత్రమే భరించాలి మరియు కంపెనీ ఏ విధంగానూ బాధ్యత వహించదు. (6) అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు ఎటువంటి నోటీసు లేకుండా ఈ ప్రకటన/అమ్మకం యొక్క ఏవైన నిబంధనలు మరియు షరతులను జోడించడం లేదా తొలగించడం వంటి వాటికి ఎలాంటి కారణం లేకుండా అన్ని లేదా ఏవైనా బిడ్‌లను అంగీకరించడానికి లేదా తిరస్కరించడానికి లేదా వేలాన్ని వాయిదా వేయడానికి/రద్దు చేయడానికి హక్కును కలిగి ఉన్నారు. (7) బయానా మొత్తాన్ని చెల్లించడానికి ఆసక్తి గల బిడ్డరు వేలం తేది కంటే ముందుగా కార్యాలయ వేళలల్లో కంపెనీచే నిర్వహించబడిన ఆస్తి పత్రాల కాపీలను ధృవీకరించుకొనవచ్చును. (8) ఇది పైన తెలిపిన ఆస్తిని విక్రయించే ఆఫర్ కాదని గమనించగలరు. కానీ వేలం/బిడ్డింగ్‌లో పాల్గొనడం ద్వారా కొనుగోలు చేయడానికి ఆఫర్ చేయడానికి సాధారణ ప్రజలకు ఆహ్వానం మాత్రమే.

తేది: 13/12/2024
ప్రదేశం: తిరుమల టాకీస్ క్రాస్ రోడ్
సం/- అధీకృత అధికారి
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

MANAPPURAM HOME FINANCE LTD.

**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**

ఇంతకముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923KL2010PLC039179
యూనిట్ 301 -315, 3వ అంతస్తు, ఎ వింగ్, 'కనకియా వాల్ స్ట్రీట్', అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093,
సంప్రదించు నెం.: 022-68194000/022-66211000. బ్రాంచ్: తిరుమల టాకీస్ క్రాస్ రోడ్

**వేలం సహిత అమ్మకపు ప్రకటన**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద క్ర.సం. 1 అయిన రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు తెలియజేయునది ఏమనగా ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా బకాయి పూర్తిగా చెల్లించమని కోరుతూ, విఫలమైనచో బకాయి వసూలు కొరకు క్రింద తెలిపిన తేదీన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని రూల్ 8 సబ్ రూల్ 6 యొక్క సెక్షన్ 13(4)లోని నిబంధనల క్రింద వివరణాత్మకముగా తెలిపినట్లు క్రింద తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను బహిరంగ వేలం ద్వారా అమ్మబడునని ఈ అమ్మకపు నోటీసు జారీచేయుచున్నాము. మరియు సదరు చట్టం క్రింద క్ర.సం. 1లోని రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు వేలం నోటీసుగా కూడా జారీచేయుచున్నాము.

| క్ర. సం. | రుణ ఖాతా నెం. | రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/లు & హామీదారు/లు ల పేరు | స్థిరాస్తి వివరణ | స్వాధీనతా తేది | రావలసిన బకాయి మొత్తం రూ.లలో | రిజర్వు ధర మరియు ధరావత్తు సొమ్ము రూ.లలో | ఆస్తి తనిఖీ తేది | వేలం తేది & సమయం |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | NLAP0111 011721 | బ్యాగరి భూమన్న, బ్యాగరి పుష్ప & పర్శ ప్రసాద్ | తెలంగాణ, పిన్-503213, నిజామాబాద్, యెల్మల్ బిఓ, నందిపేట్ పిఓ, వాటర్ ట్యాంక్ దగ్గర, నందిపేట్ మండలం, వెల్మల్ గ్రామం వద్ద గల జి.పి. నెం. 437/14 తో గల యావదాస్తి. | 09-11-2024 | Rs. 859978/- | Rs. 6617376/- & Rs. 1654344/- | 18-12-2024 | 13.01. 2025న మ॥ 3.00 గం॥ల వరకు |

**వేలం ప్రదేశము: మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇ.నెం. 2-4-95, మహిళా పోలీస్ స్టేషన్ దగ్గర, బోయిగల్లీ, వీక్లి బజార్, శివాజీనగర్, నిజామాబాద్-503001**

నియమ నిబంధనలు: (1) వేలంలో పాల్గొనుటకు ఔత్సాహిక బిడ్డర్లు ధరావత్తు సొమ్మును "మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున డిడి తీసి డిపాజిట్ చేయవలెను. (2) విజేత బిడ్డరు బిడ్డు మొత్తములో 25%ను అతను/ఆమె పేరున అమ్మకం నిర్ణయించిన తరువాత ధరావత్తు సొమ్మును మినహాయించి డిపాజిట్ చేయవలెను మరియు అమ్మకంలోని బ్యాలెన్స్ మొత్తమును అమ్మకం ముగిసిన తేది నుండి 15 రోజులలోగా చెల్లించవలెను. (3) విజేత బిడ్డరు అమ్మకం రిజర్వు ధర అనుసరించి మిగిలిన మొత్తమును చెల్లించుటలో విఫలమైనచో అతను/ఆమె అంతకు ముందు చెల్లించిన డిపాజిట్లు అన్నియూ రద్దగును మరియు రద్దు అయిన మొత్తముపై ఎటువంటి క్లయిములకు హక్కు లేదు. (4) ఏదైనా కారణం చేత బహిరంగ వేలం రోజున రిజర్వు ధరకు మించి అమ్మకం కానిచో అనంతరం సంబంధిత ఆస్తిపై సౌకర్యవంతమైన తేదిన రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/లు, హామీదారు/లకు మరియు సాధారణ ప్రజానీకమునకు ఎటువంటి తదుపరి నోటీసు లేకుండా ప్రైవేట్ ఒప్పందం/ టెండర్లు కోరుటకు అధీకృత అధికారికి పూర్తి హక్కులు కలవు. (5) సదరు అమ్మకం "ఎక్కడ ఎలా ఉందో" మరియు "ఏది ఎలా ఉందో అది అలానే" ప్రాతిపదికన నిర్వహించబడును. ఆసక్తి గల వ్యక్తులు ఆస్తికి సంబంధించి ప్రభుత్వ/ ప్రభుత్వ రంగ శాఖల నుండి ఏవైనా క్లయిములు/బకాయిలపై మరియు ఆస్తి యొక్క టైటిల్ గురించి వారంతటవారే క్షుణ్ణముగా విచారించుకోవలెను. సదరు ఆస్తులపై ఏవైనా చట్టబద్ధ లేదా ఇతర బకాయిలను కొనుగోలుదారులు/ బిడ్డర్లు మాత్రమే భరించవలెను. స్టాంప్ డ్యూటీ మరియు రిజిస్ట్రేషన్ ఛార్జీలు, బదిలీ ఫీజు మొ॥గు॥ వంటి వాటితో కలుపుకొని ఏవైనా అన్ని వ్యయములను కొనుగోలుదారు మాత్రమే చెల్లించి మరియు ఆస్తిని బదిలీ చేయించుకోవలెను మరియు వాటికి సంబంధించి కంపెనీ వారు బాధ్యత వహించరు. (6) ఎటువంటి ముందస్తు కారణం తెలుపకుండా అన్ని లేదా ఏవైనా బిడ్లను స్వీకరించుటకు లేదా నిరాకరించుటకు లేదా వేలం రద్దు చేయుటకు/ వాయిదా వేయుటకు అధీకృత అధికారికి పూర్తి హక్కులు కలవు మరియు ఎటువంటి నోటీసు లేకుండా అమ్మకం ఈ ప్రకటనలోని నియమ నిబంధనలలో ఏవైనా తీసివేయుటకు లేదా కలుపుటకు అధీకృత అధికారి విచక్షణ మేరకు అతనిదే బాధ్యత. (7) ఔత్సాహిక బిడ్డరు ధరావత్తు చెల్లింపు సమయంలో వేలం తేదీ కంటే ముందుగా కార్యాలయ పనివేళలలో కంపెనీ వద్ద గల ఆస్తి పత్రముల కాపీలను తనిఖీ చేసుకోవచ్చును. (8) ఈ ప్రకటన వేలం/ బిడ్డింగ్‌లో పాల్గొనుట ద్వారా కొనుగోలుకు ఆఫర్ చేస్తూ ప్రజానీకము నుండి ఆహ్వానము కోరుట మాత్రమే తప్ప పైన తెలిపిన ఆస్తిపై అమ్ముటకు ఆఫర్ కాదని గమనించగలరు.

తేది: 13.12.2024
ప్రదేశము: తిరుమల టాకీస్ క్రాస్ రోడ్
సం/- అధీకృత అధికారి,
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున


## తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు పెన్షన్

### కలెక్టర్లకు సీఎం చంద్రబాబు ఆదేశాలు - జిల్లా కలెక్టర్లతో సీఎం చంద్రబాబు సమావేశం



**అమరావతి:** ఏపీ సీఎం చంద్రబాబు మానవతా దృక్పథంతో ఆలోచించి కీలక నిర్ణయం తీసుకున్నారు. తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు పెన్షన్ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్లతో రెండో రోజు కూడా సీఎం చంద్రబాబు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగానే, తల్లిదండ్రులు లేని పిల్లల పరిస్థితి పట్ల కలెక్టర్లతో చర్చించారు. రాష్ట్రంలో తల్లిదండ్రులు లేని పిల్లలను గుర్తించే ప్రక్రియ 3 నెలల్లో పూర్తి చేయాలని, వారికి నెలనెలా పెన్షన్ అందించాలని స్పష్టం చేశారు. ప్రతి ఏటా ఇలాంటి పిల్లల జాబితాను అప్ డేట్ చేయాలని సూచించారు.

# ప్లాన్ ఏలా చేయాలని చూపించటానికే భిక్షగాడి హత్య



**అమరావతి:** తాను బెదిరించి లొంగదీసుకున్న మహిళతో ఆమె భర్తను హత్య చేయించేందుకు ఓ వైసీపీ నేత అమాయకుడైన ఓ బిక్షగాడిని హత్య చేశాడు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో గుంటూరు రూరల్ మండలం వెంగళాయపాలెంకు చెందిన ఆ పార్టీ నేత దేవరకొండ నాగేశ్వరరావు అలియాస్ ఓంకార్ సాగించిన అకృత్యాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఇతని ఆరాచకాలపై బాధిత కుటుంబం ఈ నెల 2న గుంటూరు జిల్లా ఎస్పీని ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. బాధితులు ఫిర్యాదుతో నగరంపాలెం పోలీస్ స్టేషన్లో ఓ కేసు, మహిళా పోలీస్ స్టేషన్లో మరో కేసు నమోదు చేశారు. ఎస్పీ కార్యాలయాన్ని ఆశ్రయించిన తర్వాత కేసులైతే నమోదు చేశారు గానీ ఇంతవరకు నిందితుడిని అదుపులోకి తీసుకోలేదు. ఇప్పటికీ కొందరు గుర్తుతెలియని వ్యక్తులు బాధిత కుటుంబం నిర్వహించే దుకాణం వద్ద, ఇంటి సమీపంలో రెకీ నిర్వహిస్తుం డటంతో ఆ కుటుంబం హడలిపోతోంది. బాధిత మహిళ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నగరంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని చిలకలూరిపేట రోడ్డులో దుకాణం నిర్వాహకురాలిని లొంగదీసుకునేందుకుగానూ నిందితుడు నాగేశ్వరరావు తన అనుచరులతో మూడు దఫాలు దొంగతనాలు చేయించాడు. బాధిత మహిళ నగరంపాలెం స్టేషన్లో ఫిర్యా దు చేయగా కేసులు కూడా నమోదు చేశారు. కానీ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఓ మహిళను లొంగదీసుని వారు ఏకాంతంగా ఉన్న సమయంలో తీసిన ఫొటోలు, వీడియోలను అడ్డుపెట్టుకొని ఆమెను బ్లాక్ మెయిల్ చేసి ఆమె ద్వారానే ఆమె భర్తను హత్య చేయించేందుకు ఆ వైసీపీ నేత కుట్ర పన్నాడు. ఇందుకు గానూ ఓ బిక్షగాడిని కడతేర్చాడు. భర్తను చంపకపోతే ఆమెను, ఆమె పిల్లల్ని చంపేస్తానంటూ బెదిరించాడు. ఎవరికి అనుమానం రాకుండా, చేతికి మట్టి అంటకుండా ఎలా చంపాలి అనేది ఆమెకు తెలియజెప్పడానికి ఏకంగా ఓ బిక్షగాడిని సైనెడ్ ఇచ్చి చంపేసినట్లు బాధిత మహిళ ఆరోపిస్తుంది. చిలకలూరిపేట వెళ్లే జాతీయ రహదారిపై కాటూరి మెడికల్ కళాశాల సమీపంలోని సర్వీసు రోడ్డులో ఓ బిక్షగా డు గోనె పట్టాలతో డేరా కట్టుకొని నివాసం ఉండేవాడు. దారిన వచ్చి పోయేవారు ఇచ్చే వాటితో కడుపు నింపుకునేవాడు. అయితే వైసీపీ నేత నాగేశ్వరరావు ఓ బంగారు షాపులో పనిచేసే వ్యక్తి వద్ద నుంచి సైనెడ్ తెప్పించి బిక్షగాడికి నీటిలో కలిపి తాగించాడు. దీంతో అతను చనిపో యాడు. ఈ మొత్తం వ్యవహారాన్ని తన సెల్ ఫోన్లో వీడియో తీసి ఆమెకు చూపించాడు. ఇదే విధంగా ఆమె భర్తను చంపాలని ఆమెను బెదిరిం చాడు. దీంతో భయపడిన మహిళ తన భర్తకు ఆహారంలో సైనెడ్ కలిపింది. అయితే ఆ ఆహారం నోట్లో పెట్టుకోగానే వికారంగా ఉండటంతో భర్త దానిని ఊసేశాడు. దీంతో ఏమాత్రం అనుమానం రాకుండా ఆమె వెంటనే ఆహార పదార్థాలను బయట పడేసింది. ఈ ప్రయత్నం విఫలం కావడంతో ఆ తర్వాత విజయవాడలో కుక్కలు పట్టుకునే వారి వద్ద నుంచి తీసుకొచ్చిన ఇంజక్షన్ ఆమెకు ఇచ్చి భర్త నిద్రపోయే సమయంలో చేయా లంటూ బెదిరించాడు. కానీ ఆమె ఇంజక్షన్ చేయలేకపోయింది. భర్తతో ద్విచక్ర వాహనంపై వచ్చే సమయంలో నీ చేతిలో ఉన్న సంచి కింద పడేసుకుంటే దానికోసం బండి ఆపుతాడని, ఆ సమయంలో తాము వచ్చి అతనికి ఇంజక్షన్ గుచ్చి వెళ్తామని చెప్పాడు. ఆ విధంగా చేయాలని నాగే శ్వరావు ఒత్తిడి తెచ్చినా బాధిత మహిళ అంగీకరించలేదు. దీంతో హత్య చేయడానికి నాగేశ్వరావు తన అనుచరులతో స్వయంగా రంగంలోకి దిగాడు.

## ప్రతిభను వెలికి తీసేందుకే

# సీఎం కప్ టోర్నమెంట్






- విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్, మధుసూదన్ రెడ్డి

**చేవెళ్ల, డిసెంబర్12(నినాదం న్యూస్):** గ్రామీణ ప్రాంతాల్లోని యువత విద్యార్థుల ప్రతిభను వెలికి తీసిందుకె సీఎం కప్ టోర్నమెంట్ క్రీడాలను నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే కాలే యాదయ్య పేర్కొన్నారు. గురువారం చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలం,శంకర్ పల్లి మండలాలలో నిర్వహించిన సీఎం కప్ క్రీడల ముగింపు కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం విజేతలుగా గెలిచిన జట్లకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉండే యువతీ యువకులు విద్యార్థులలో ప్రతిభను వెలికి తీసిందికి సీఎం కప్ క్రీడాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. ఈ క్రీడలు ఆడడం వలన ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని,మానసికంగా శేర్యకంగా ఎదగడానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు నాయకులు షాబాద్ దర్శన్, వేణుగోపాల్ ,లక్ష్మణ్ గారు,మహేందర్ ముదిరాజ్, రామ్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, రాఘవరెడ్డి, రాజు గౌడ్, ప్రవీణ్, వివిధ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

### భారతీయ సంస్కృతిని ప్రతిబింబించేదిగా కార్యక్రమాలు




**అల్వాల్, డిసెంబర్ 12( నినాదం న్యూస్)**
అల్వాల్ లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో భారతీయ సంస్కృతిని సాంప్రదాయాలను ప్రతిబింబించే కార్యక్రమాలు నిర్వహించారు. భారత దేశం చరిత్రలో అదర్శనీయులైన మహనీయులను స్మరిస్తూ, మనదేశ సంస్కృతి, సాంప్రదాయాలను ముందుతరాలకు అందించాలనే సదుద్దేశంతో "భారతీయం" పేరుతో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని మల్కాజ్ గిరి మండల విద్యా అధికారి జ్యోతి తెలిపారు. కార్యక్రమంలో డీఎమ్ఇఓ రవీందర్ రాజు, ప్రధానోపాధ్యాయురాలు సంధ్యా రాణి, బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

### చోరీ కేసులో వ్యక్తికి 15నెలల జైలు శిక్ష...

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం న్యూస్):**
దొంగతనం కేసులో ఓ వ్యక్తికి ఏడాది మూడు నెలల జైలు శిక్ష విధిస్తూ భూపాలపల్లి కోర్టు తీర్పు ఇచ్చింది. కాటారం మండల కేంద్రంలోని గారెపల్లి ఆదర్శ నగర్లో ముస్కాల సురేందర్రెడ్డి, సమీపంలోని రేపాల వేణుగోపాల్ ఇండ్లలో ఎవరు లేని సమయంలో దొంగతనానికి పాల్పడిన చింతకింది సతీష్ అను దొంగకు భూపాలపల్లి జిల్లా అడిషనల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ జి.అఖిల ఏడాది మూడు నెలల జైలు శిక్ష విధించారు. ఆదర్శ కాలనీలోని ముస్కాల సురేందర్ రెడ్డి, రేపాల వేణుగోపాల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కాటారం ఎస్ఐ అభినవ్ కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా మంచిర్యాల జిల్లా నీల్వాయి గ్రామానికి చెందిన చింతకింది సతీష్ దొంగతనాలకు పాల్పడినట్లు గుర్తించారు. రెండు ఇండ్లలో దొంగతనాలకు పాల్పడిన సతీష్ను భూపాలపల్లి ఏజెఎఫ్ఎంసీ కోర్టులో హాజరు పరిచి రిమాండ్కు తరలించారు. అయితే దర్యాప్తు పూర్తి చేసి చార్జి షీట్ దాఖలు చేయగా ఈ కేసుపై కోర్టు కానిస్టేబుల్ రాజేందర్ సాక్షులను ప్రవేశపెట్టి పబ్లిక్ ప్రాసెస్యూటర్ అర్థ కుమార్ చే కోర్టు ట్రయల్ జరుగగా జిల్లా అడిషనల్ జుడీషియల్ మెజిస్ట్రేట్ జి.అఖిల దొంగతనం చేసిన వ్యక్తి చింతకింది సతీష్ అని నిర్ధారించి అతనికి ఒక సంవత్సరం మూడు నెలల జైలు శిక్ష విధించారు.

## మేయర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన కుంచపు రమ



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 12 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ని నూతనంగా నియమితులైన అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు కుంచపు రమ మర్యాదపూర్వకంగా కలిసి ఆశిస్సులు పొందారు. ఈ సందర్భంగా మేయర్ కుంచపు రమను శాలువాతో సత్కరించి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజల సమస్యలపై

# సిపిఐ 100 ఏళ్ల పోరాటం

- చేవెళ్లలో సిపిఐ శతజయంతి ఉత్సవాలు
- బస్తేపూర్ గ్రామంలో సిపిఐ జెండా ఆవిష్కరించిన, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి



**చేవెళ్ల, డిసెంబర్ 12(నినాదం న్యూస్):** ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన సిపిఐ పార్టీ 100 ఏళ్ల ఆవిరవ దినోత్సవాలను ఘనంగా నిర్వహించాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రామస్వామి అన్నారు. చేవెళ్ల మండలంలోని బస్తేపూర్ గ్రామంలో గ్రామ శాఖ కార్యదర్శి ఒగ్గు సత్యనారాయణ అధ్యక్షతన సిపిఐ పార్టీ జెండా ఆవిష్కరణ సిపిఐ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నియోజకవర్గం ఇన్చార్జి కె రామస్వామి హాజరై సిపిఐ పార్టీ జెండాను ఆవిష్కరించి గ్రామంలో ఉన్న పార్టీ కార్యకర్తలకు పార్టీ సభ్యత్వ నమోదు కార్డులను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి 100 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా గ్రామ గ్రామాన గ్రామ శాఖ ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ జెండాలను ఎగురవేయాలని పార్టీ సభ్యత్వాన్ని ప్రజా సంఘాల నిర్మాణాన్ని ప్రతి ఒక్కరూ కృత నిశ్చయంతో చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి మహిళా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల లలిత సుగుణమ్మ రఘు మల్లేష్ వడ్డే పెద్ద అనంతయ్య వడ్డే చిన్న అనంతయ్య బి మానయ్య డివిటల్ అయ్యా సువర్ణ వెంకటమ్మ జంగయ్య డి జంగయ్య తదితరులు పాల్గొన్నారు

## పార్టీ కోసం పనిచేసిన వారిని పట్టించుకోరా?

- తమకు సమాచారం ఇవ్వకుండానే ఫైనల్ చేస్తారా?
- సొంత పార్టీ నేతలపై జగ్గారెడ్డి ఆగ్రహం



**హైదరాబాద్, డిసెంబర్ 12(నినాదం న్యూస్):** పార్టీ కోసం పని చేసిన వారిని, ఎన్నికల్లో గెలిచేందుకు కృషి చేసిన వారిని ఎవరూ పట్టించుకోరా? అని తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సొంత పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఏఐసీసీ కార్యదర్శి విష్ణు, దీపాదాస్ మున్షిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలో తాము సీనియర్లమని, తమను సంప్రదించకుండానే నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. కొత్త వారికి ప్రాధాన్యత ఇచ్చే విషయం ఖరారయ్యే వరకు తమకు సమాచారం ఇవ్వరా? అని నిలదీశారు. పార్టీ కోసం పని చేసిన వారిని, ఎన్నికల్లో గెలిచేందుకు కృషి చేసిన వారిని పట్టించుకోవాలన్నారు. అసలు విష్ణు ఏఐసీసీ కార్యదర్శిగా ఉన్నారా? లేక వేరే రాష్ట్రానికి వెళ్లిపోయారా? అని నిలదీశారు. మెదక్ జిల్లాను తానే చూస్తున్నానని చెప్పిన విష్ణు ఎక్కడకు వెళ్లారని ప్రశ్నించారు. దీపాదాస్ కూడా తెలంగాణ రాష్ట్రానికే పని చేస్తున్నారా? వేరే రాష్ట్రానికి వెళ్లారా? అని చురక అంటించారు.

### సీఎం కప్ విజేతలకు బహుమతులు



**కారేపల్లి, డిసెంబర్ 12 (నినాదం న్యూస్):** కారేపల్లి మండలస్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు గురువారం ముగిశాయి. మూడు రోజులుగా కారేపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, పరుగు పందెలను నిర్వహించారు. ఈక్రీడలలో విజేతలకు ఎంపీడీవో జీ.సురేందర్, తహసీల్దార్ ఎస్.సంపత్‌కుమార్, ఎంఈవో జయరాజు, ఎంపీడీవో సూపర్నిటెండెంట్ రమేష్లు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో ప్రతిభ ను వెలికి తీయటానికి ప్రభుత్వం ఈ క్రీడలను నిర్వహిస్తుందన్నారు. క్రీడలు ద్వారా క్రమశిక్షణ అవర్చుకోవచ్చాన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు సీహెచ్.కృష్ణయ్య, సరస్వతి, బాబు, రామారావు, సీతారాం, మోసా తదితరులు పాల్గొన్నారు.



### ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగానికి వ్యతిరేకం

- ఏకసభ్య కమిటీకి కారేపల్లి నాయకులు వినతి



**కారేపల్లి, డిసెంబర్ 12 (నినాదం న్యూస్):** ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగానికి వ్యతిరేకమని కారేపల్లి మాలమహానాడు నాయకులు సోమందుల నాగరాజు, మద్దెల సాయికుమార్లు అన్నారు. గురువారం ఖమ్మం కలెక్టరేట్లో ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిటీ విచారణకు హాజరైన వారు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పేరుతో ఐక్యంగా ఉన్న ఎస్సీ కులాలను విడదీస్తున్నారన్నారని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ను చింపపర్చమేటన్నారు. వర్గీకరణ చట్టవిరుద్ధమని ఏకసభ్య కమిటీకి విన్నవించినట్లు వారు తెలిపారు.

### శుభకార్యాలలో పాల్గొని ఆశీస్సులు అందజేసిన సొంటిరెడ్డి పున్నారెడ్డి

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 12 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో వివిధ శుభకార్యంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంటి రెడ్డి పున్నా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని శుభాకాంక్షలు శుభాశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దండే రాజు, పవన్, ముర్లింగా, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

### వివాహ వేడుకకు హాజరైన కొలను హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 12 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ డి.పోచంపల్లి కౌన్సిలర్ బొంగునూరి రమా మాధవ రెడ్డి కుమారుడి వివాహ వేడుకలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి హాజరై నూతన వధువారులను ఆశీర్వదించి శుభాశీస్సులు శుభాకాంక్షలు అందజేశారు.

## డీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నూతన మండల కమిటీ ఎన్నిక





**మహాముత్తారం, డిసెంబర్ 12 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల డీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి, కార్యదర్శి బోజ్యా నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికలో మండల అధ్యక్షుడిగా జే. రాంసింగ్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా బి. విజయ్ కుమార్, ఉపాధ్యాక్షులుగా జి. భాస్కర్, ఎండీ షరీఫ్, ఏ. తిరుపతి కార్యదర్శులుగా సీహెచ్. విజయ్ కుమార్, బి. మంజుల, అపర్ణ, ప్రవీణ్, చైతన్య, జిల్లా కౌన్సిలర్లుగా తిరుపతి, ప్రభాకర్, దేవ్ సింగ్, రత్నకుమారి, ప్రకాష్, మల్లేశ్, ఆడిట్ కమిటీలో రాజు, వెంకటేష్, రాజబాబు, అమ్రీన్ సుల్తానా, వెంకటేష్‌లను ఎన్నుకున్నారు.

## గణితంతోనే మంచి భవిష్యత్



**నూతనకల్ డిసెంబర్ 12(నినాదం న్యూస్):** గణితం తోనే మంచి భవిష్యత్తు ఉంటుందని జిల్లాస్థాయి గణితంలో రెండవ స్థానంలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో ఎన్నికైన మండల పరిధిలోని తాళ్ళసింగారం పాఠశాల విద్యార్థి పవన్ సూర్యను ప్రధానోపాధ్యాయుడు గోపగాని సోమయ్య గౌడ్ విద్యార్థిని అభినందించారు. గ్రామీణ ప్రాంతంలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులు గణితంలో పట్టు సాధిస్తే భవిష్యత్తులో రాణించగలరని అన్నారు. ఈనాటి కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థికి అభినందించారు.

## ఆయుర్వేద వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**చింతపల్లి, డిసెంబర్ 12 ( నినాదం న్యూస్):** ఆయుర్వేద వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనంజయ్య అన్నారు. మండల కేంద్రంలోని షిరిడి సాయిబాబా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆయుర్వేద వైద్య శిబిరాన్ని గురువారం ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యం దీర్ఘకాలిక రోగాలను దూరం చేయడంలో ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. ఆయుర్వేద వైద్యానికి ఇటీవల కాలంలో ప్రజల నుంచి స్పందన లభిస్తుందన్నారు. శిబిరంలో ప్రజలకు కావలసిన మందులను ఉచితంగా ఇవ్వడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ఇందిర, ఆలయ కమిటీ సభ్యుడు కుంభం పుల్లారెడ్డి, తడకమల్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## దీపం అంటుకొని ఇల్లు దగ్ధం

### -30 లక్షల ఆస్తి నష్టం జరిగిందని వాపోయిన బాధితుడు



**కోదాడ, డిసెంబర్ 12(నినాదం న్యూస్):** అయ్యప్ప మాల వేసుకున్న వ్యక్తి పూజ కోసం ఇంటిలో వెలిగించిన దీపం అంటుకొని ఇల్లు పూర్తిగా కాలిపోయింది. ఈ ఘటన కోదాడ పట్టణంలోని సాయి నగర్లో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు.. స్థానికంగా నివాసం ఉంటున్న తోగరు సైదయ్య అయ్యప్ప మాల ధరించాడు. కాగా గురువారం ఇంట్లో పూజ చేసి కుటుంబంతో కలిసి ఇరుముడి పూజకు సూర్యాపేట వెళ్లగా ఈ ఘటన జరిగింది అని, సుమారు రూ.30 లక్షల ఆస్తి నష్టం జరిగిందని బాధితులు వాపోయారు.

## మీ సేవలో 9 రకాల నూతన సర్వీసులు ప్రారంభం

- త్వరలో మరికొన్ని సర్వీసులు మీ సేవలో
- జిల్లాలోని ప్రజలందరూ ఈ నూతన సర్వీసులను వినియోగించుకోవాలి
- ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీకాంత్

**భూపాలపల్లి డిసెంబర్ 12 (నినాదం న్యూస్):** ప్రభుత్వ ఆధీనంలోని మీసేవ వెబ్సైట్లో మరో నూతన 9 సర్వీసులను అందుబాటులకు తెచ్చినట్లు ఈ-డిస్ట్రిక్ శ్రీకాంత్ తెలిపారు. కొత్తగా రెవెన్యూ డిపార్ట్మెంట్ నుండి 6 రకాల సర్వీసులు, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ నుండి 2 రకాల సర్వీసులు మరియు ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్, సీనియర్ సిటిజన్ డిపార్ట్మెంట్ నుండి ఒక సర్వీసు అందుబాటులోకి వచ్చాయని ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీకాంత్ చెప్పారు. వాటి వివరాలు కింది విధంగా ఉన్నాయి. 1. గ్యాప్ సర్టిఫికేట్ (రెవిన్యూ) 2.నేమ్ చేంజ్ అఫ్ సిటిజన్ (రెవిన్యూ) 3.లోకల్ కాండిడేట్ సర్టిఫికేట్ (రెవిన్యూ) 4.మైనారిటీ సర్టిఫికేట్ (రెవిన్యూ) 5.సర్టిఫికేట్ పునః జారీ (ఆదాయం, కులం) (రెవిన్యూ) 6.క్రీమీ లేయర్, నాన్-క్రీమీ లేయర్ సర్టిఫికేట్ (రెవిన్యూ)7.సీనియర్ సిటిజెన్ మెయిన్టనేన్సు మోనిటరింగ్ సిస్టం అప్లికేషను ( డబ్ల్యూసిడి అండ్ సిఎస్)8.వన్యప్రాణులచే చంపబడిన మానవ/పశువులకు పరిహారంనకు అప్లికేషను (ఫారెస్ట్) 9.సమ్మిల్ /టింబర్ డిపో ఫ్రెష్ రెన్యువల్‌కు అప్లికేషను (ఫారెస్ట్) జిల్లాలోని ప్రజలందరూ ఈ నూతన సర్వీసులను వినియోగించుకోవాలని తెలిపారు. అలాగే మీ సేవా సెంటర్ కి వచ్చిన ప్రతి సిటిజన్ కి నూతన సర్వీసుల గురించి అవగాహన కల్పించాలని మీ సేవా ఆపరేటర్లని ఆదేశించారు. ఎలాంటి తప్పులు లేకుండా అప్లికేషను చేయాలని, ప్రతి ఒక్క మీసేవా సెంటర్లో సిటిజెన్ చార్టర్ , మీసేవ ఫ్లెక్సీస్, స్టేషనరీ తప్పకుండా ఉండాలని, దరకాస్తుదారునితో దురుసుగా ప్రవర్తించవద్దని తెలిపారు. నిర్ణయించిన రుసుము కంటే ఎక్కువగా తీసుకున్నట్లయితే చర్యలు తీసుకుంటామని మీసేవా యజమానులను హెచ్చరించారు.

## ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంక్వైయిరిని పరిశీలించిన తహసీల్దార్



**చౌటుప్పల్, డిసెంబరు 12(నినాదం న్యూస్):** చౌటుప్పల్ మండలం రెడ్డిబావి గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంక్వైయిరిని తహసీల్దార్ హరికృష్ణ పరిశీలించారు. లబ్ధిదారుల యొక్క అప్లికేషన్స్ సంబంధించి దగ్గరుండి వారి వివరాలను తెలుసుకొని మొబైల్లో అప్లోడ్ చేసి లబ్ధిదారులతో మాట్లాడారు. ఒక ఇంటికి పదినిమిషాలు చొప్పున సమయం పడుతుందని, ఈ కార్యక్రమం నెల 20 తారీకు వరకు ఉంటుందన్నారు. ప్రతిరోజు 25 లబ్ధిదారుల అప్లికేషన్ పూర్తి చేయాలని, ప్రజాపాలన కార్యక్రమంలో అప్లికేషన్ పెట్టుకున్న ప్రతి లబ్ధిదారుని యొక్క పూర్తి వివరాలను తప్పకుండా నమోదు చేయాలని అధికారులకు సూచించారు.

# ఈ పరిశ్రమ మాకొద్దు సార్

- ఇథనాల్ పరిశ్రమ అనుమతులు తక్షణమే రద్దు చేయాలి
- మోతె మండలం రావిపహాడ్ సమీపంలో కొనసాగుతున్న పనులు
- ప్రజా అభిప్రాయం లేకుండానే పరిశ్రమ ఏర్పాటు చేస్తున్నారంటూ రైతుల ఆందోళన
- కంపెనీ చుట్టూ 10కి పైగా గ్రామాలు
- వేలాది ఎకరాల వ్యవసాయ భూమి కనుమరుగయ్యే ప్రమాదం...?
- రైతులకు మద్దతుగా సిపిఐ (ఎంఎల్) నాయకుల ఆందోళన




**కోదాడ/మోతే, డిసెంబర్ 12(నినాదం న్యూస్):** సూర్యాపేట జిల్లా మోతే మండలం రావిపహాడ్ లో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ కంపెనీపై ప్రజలు, రైతుల నుండి తీవ్ర వ్యతిరేకత నెలకొన్నది. ప్రజాభిప్రాయం లేకుండానే ఈ కంపెనీ నిర్మాణానికి గత రాష్ట్ర ప్రభుత్వం 2019లో అనుమతులు జారీ చేసినట్లు రైతులు, ప్రజలు పేర్కొంటున్నారు. పంట పొలాల్లో నిర్మిస్తున్న ఈ కంపెనీని సమీప గ్రామాల రైతులు వ్యతిరేకిస్తున్నారు. ఏపీకి చెందిన ఓ వ్యాపారవేత్త సుమారు 16 ఎకరాల విస్తీర్ణంలో రూ.150 కోట్ల పెట్టుబడితో కంపెనీ నిర్మాణం చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. భూగర్భ కలుషితమవుతాయని రైతులు, వాపపక్ష పార్టీలు ఆందోళన చేస్తున్నాయి. ఈ కంపెనీలో ఫ్యూయల్ ఇథనాల్ మాత్రమే ఉత్పత్తి చేయనున్నట్లు కంపెనీ వర్గాలు తెలుపుతున్నాయని రైతులు అంటున్నారు. కానీ ప్రారంభించిన తర్వాత ఏమి తయారు చేస్తారో తెలియని పరిస్థితి ఉందంటు రైతుల ఆరోపణ చేస్తున్నారు...

**వ్యర్థాలతో భూగర్భ జలాలు కలుషితం!**

ఈ కంపెనీ ద్వారా వచ్చే వ్యర్థాలతో పంట పొలాలలకు నష్టం జరిగే అవకాశం ఉందని రైతులు అంటున్నారు. ఇథనాల్ తయారీకి బియ్యం, నూకలు, మక్కలు ఉపయోగిస్తారు. ఇక్కడ ఏర్పాటు చేస్తున్న కంపెనీలో రోజుకు లక్ష 50 వేల లీటర్ల ఇథనాల్ ఉత్పత్తికి అను మతులు తీసుకున్నారని తెలుస్తోంది. ఒక లీటర్ ఇథనాల్ ఉత్పత్తికి సుమారు 10 లీటర్లనీరు అవసరం. ఈ నీటిని పాలేరు నుంచి తీసుకోనున్నట్లు తెలుస్తోంది. అయితే ప్రాసె సింగ్ అనంతరం అధిక మోతాదులో వ్యర్థాలు ఉత్పత్తి అవుతాయి. ఈ వ్యర్థాలను భూమిలోకి పంపిస్తే పంటపొలాలు దెబ్బ తినే అవకాశముంది అనీ రైతుల అభిప్రాయపడుతున్నారు.

**విత్తనాల కంపెనీ పేరుతో భూ సేకరణ?**

2019లో రావిపహాడ్ సమీపంలో విత్తనాల కంపెనీ పేరుతో రైతుల నుంచి సుమా రు 16 ఎకరాల భూమిని సేకరించినట్లు ప్రచారం జరుగుతున్నది. మరో 16 ఎకరాల భూమిని సేకరించేందుకు సిద్ధం అవుతున్నా రని ప్రచారం. 2022లో కంపెనీ నిర్మాణ.పనులు ప్రారంభమయ్యాయి. ఇటీవల కాలంలో సీపీఐ(ఎంఎల్) నాయకులు ఇథనాల్ కంపెనీ అని అందోళన చేపట్టడంతో ఈ విషయం రైతులు చేరింది. నింబంధనల ప్రకారం గ్రామానికి 10 కిలోమీటర్ల దూరం లో కంపెనీ ఏర్పాటు చేయాలి. ఈ కంపెనీకి సుమారు కిలో మీటర్ నుంచి 1.5 కిలో మీటర్ దూరంలో 10కి పైగా గ్రామాలు ఉన్నాయి. ఆయా గ్రామాల రైతులు ఆందో ళన చెందుతున్నారు. మామూళ్లకు కక్కుర్తిపడి అధికారులు అనుమతులు జారీ చేశారనే ఆరోపణలు వెలువడుతున్నాయి.

**దొడ్డిదారిన అనుమతులు పొందారు...**

**మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య...**

ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా దొడ్డి దారిన అనుమతులు తీసుకొచ్చి నిర్మాణం చేస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీని వెంటనే రద్దు చేయాలి.సూర్యాపేట జిల్లా మోతే మండలం రావిపహాడ్ లో నిర్మాణం చేస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీని వెంటనే రద్దు చేయాలని సిపిఐ ఎంఎల్ పార్టీ,అఖిల పక్షం ఆధ్వర్యంలో ఫ్యాక్టరీ ముందు గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ ఉద్యమం చేసిన తెలంగాణ ప్రకటనలో సిపిఐ(ఎంఎల్) పార్టీ పాత్ర కీలకమైందన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత గ్రామాల్లో ఫ్యాక్టరీలు రావడం సహజమేనని కానీ వాటిని ఏర్పాటు చేసే సమయంలో ప్రజాపభిప్రాయ సేకరణ చేసి తగిన అనుమతులు ఇవ్వాల్సిన అధికారులు దొడ్డి దారిన అనుమతులు ఇస్తున్నారని ఆరోపించారు. ప్రజల సంక్షేమానికి చర్యలు తీసుకోవాల్సిన గత ప్రభుత్వాలు తీసుకోకపోగా ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుంది అన్నారు. ఈ ఫ్యాక్టరీ వల్ల పంట పొలాలతోపాటు చుట్టుపక్కల నాలుగైదు గ్రామాల ప్రజలకు అంటువ్యాధులు ప్రమాదం ఉందన్నారు. ఫ్యాక్టరీ అనుమతులు వెంటనే రద్దు చేయాలని లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామన్నారు

## సింగరేణిలో ఘనంగా 55వ వార్షిక భద్రతా పక్షోత్సవాలు



**భూపాలపల్లి డిసెంబర్ 12 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని సింగరేణి కేటీకే 8 ఇన్క్లైన్‌లో 55వ వార్షిక భద్రతా పక్షోత్సవాలు( సేఫ్టీ వీక్) ఉత్సాహభరి తంగా, ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమాన్ని గని కమిటీ సమక్షంలో నిర్వహించగా ముఖ్య అతిథులుగా బి సైదులు (జిఎం పర్యావరణం,), ఎ. రాజేశ్వర్ రెడ్డి, జనరల్ మేనేజర్ (భూపాలపల్లి)లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భద్రతా నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ఉద్యోగులకు భద్రతా ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఉద్యోగులు భద్రతా నియమాలను అనుసరించడంలో నిర్లక్ష్యం చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఉద్దేశించారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా, కమిటీ సభ్యులు వివిధ భద్రతా ప్రాంతాలను సందర్శించి చెక్‌లిస్ట్ ప్రకారం తనిఖీలు నిర్వహించారు. ఈ ప్రాంతాలలో భద్రతా ప్రమాణాలు పాటించడం, భవిష్యత్తులో మరింత మెరుగ్గా అమలు చేయడం కోసం మార్గదర్శకాలను అందజేశారు. ట్రేడ్ టెస్ట్‌లలో ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు బహుమతులు ప్రదానం చేసి, వారి నైపుణ్యాలను అభినందించారు. ఈ సందర్భంగా, కమిటీ సభ్యులంతా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి కృషి చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ . భద్రతా ప్రమాణాల అమలు ద్వారా ప్రతి ఒక్కరూ క్షేమంగా ఉండేలా చూడాలని జిఎం రాజేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు.

## ప్రతి ఒక్కరికి వైద్య సేవలు అందించడమే లక్ష్యం

- అంబులెన్స్‌లు ప్రారంభించిన మంత్రి ఉత్తమ్ కుమార్



**కోదాడ, డిసెంబర్ 12(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి వైద్య సేవలను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని నీటిపారుదల,పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో నూతన అంబులెన్సను మంత్రి ప్రారంభించారు. అంబులెన్స్ లు కోదాడ నియోజకవర్గం లోని మండలాలలోని ప్రజలకు ఎల్లప్పుడూ సేవలు అందించేందుకు సిద్ధంగా ఉంటాయని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి పేదవాడికి కార్పొరేటర్ స్థాయి వైద్యం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఆ ప్రక్రియలో భాగంగానే ప్రభుత్వ ఆసుపత్రులను పూర్తిస్థాయిలో మెరుగుపరుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్వి నందులాల్ పవార్, ఆర్డీవో సూర్యనారాయణ పిసిసి డెలిగేట్ లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ సామినేని ప్రమీల ,గ్రంధాలయ చైర్మన్ రామారావు ఉన్నారు

## ఇండ్ల సర్వేని పకడ్బందీగా నిర్వహించాలి



**కోదాడ, డిసెంబర్ 12(నినాదం న్యూస్):** ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పకడ్బందీగా చేయాలని సర్వే అధికారులను సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్వి నందులాల్ పవార్ ఆదేశించారు. గురువారం కోదాడ పట్టణంలోని అధికారులు నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించి, ఇళ్ల కోసం దరఖాస్తున్న చేసుకున్న ధరఖాస్తు ధారులతో వివరాలు తెలుసుకున్నారు. అదే విధంగా సర్వే అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక విషయంలో జాగ్రత్తలు పాటించాలని, ఏదైన అనుమానం వస్తే తోటి అధికారులు లేదా తహసీల్దార్, ఎంపీడీవో, ఎంపీవో ఇతర అధికారులను అడిగి తెలుసుకొవాలని కలెక్టర్ సూచించారు. ఆయన వెంట ఆర్డీవో సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, ఎమ్మార్వో వాజిద్ అలీ ఉన్నారు.

## అమరజీవి కామ్రేడ్ సోమ రాజన్న త్యాగ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మిద్దాం





- నర్సంపేటలో సోమ రాజన్న 10 వ వర్ధంతి సభ
- యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి

**నర్సంపేట డిసెంబరు 12 (నినాదం న్యూస్ ) :** యంసిపిఐ (యు) వ్యవస్థాపక నేతల్లో ఒకరైన కామ్రేడ్ సోమ రాజన్న త్యాగాలను పోరాటాలను ఆదర్శంగా తీసుకుని ప్రజా ఉద్యమాలను నిర్మించడమే ఆ మహానుభావుడికి అర్పించే నిజమైన నివాళులు అని యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. నర్సంపేట ఓంకార్ భవన్ లో గురువారం కొత్త కొండ రాజమౌళి అధ్యక్షతన సోమ రాజన్న 10 వ వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా హాజరైన పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ నర్సంపేట మండలం మాదన్న పేట గ్రామంలో జన్మించిన సోమరాజన్న పీడిత ప్రజల పక్షాన గొంతు కలిపి అనేక దాడులు దౌర్జన్యాలు నిర్బంధాన్ని జైలు జీవితాన్ని ఎదుర్కొని పోరాడిన కష్టజీవుల కడలి తరంగం అని అన్నారు. వరంగల్ జిల్లా నర్సంపేట ప్రాంతంలో అమరజీవి మద్ది కాయల ఓంకార్ తో కలిసి రైతు, కూలీల ను ఏకం చేసి భూస్వామ్య జమీందారీ వ్యవస్థపై ప్రజా తిరుగుబాటు కు నాయకత్వం వహించారన్నారు. సుమారు లక్ష ఎకరాల భూస్వాముల భూములు పంచరాయి పోరంబోకు ప్రభుత్వ మిగులు భూములు ప్రజల పరం చేసారని అన్నారు. దీనితో కక్ష కట్టిన భూస్వామ్య నరహంతక గుండాలు సోమరాజన్న పై ఐదు సార్లు హత్యా ప్రయత్నం చేశారన్నారు. చివరగా ములుగు రామచంద్ర పురంలో సమావేశం లో ఉండగా నాడు సాయుధ ముఠా సోమరాజన్న ను హత్య చేయడానికి వచ్చి జరిపిన కాల్పుల్లో మహ్మద్ సర్వర్ హత్య చేయబడగా మరో ముగ్గురు కార్యకర్తలు తీవ్ర గాయాలతో బయటపడ్డారని అన్నారు. సోమరాజన్న పేద ప్రజలకు విద్య వైద్యం గృహవసతి పోలీసు స్టేషన్ యం ఆర్ వో ఆర్ డి వో కలెక్టర్ ఎక్సైజ్ ఆఫీసు కోర్టు సమస్యలు ఏదైనా అక్కడ కార్యకర్తల అండగా నిలిచి సాధించిన మహా నాయకుడు అని గుర్తు చేశారు. ఆయన త్యాగం ఎంత గొప్పది అంటే ఏ ప్రజా పదవి నీ కూడా ఆశించకుండా ప్రజలకోసమే జీవితాన్ని అంకితం ఇచ్చిన నాయకుడు సోమ రాజన్న అని కొనియాడారు. రానున్న కాలంలో సోమరాజన్న దారిలోనే ప్రజా ఉద్యమాలు ఉధృతంగా నిర్మాణం చేయాలని పిలుపునిచ్చారు. యంసిపిఐ (యు) పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ సీనియర్ నాయకులు నాగెల్లి కొమురయ్య నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శికొత్త పాల్గొన్నారు.

## ఐఎంఏ అగ్రస్థానంలో నిలవాలి

### -కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి



**కోదాడ, డిసెంబర్ 12(నినాదం న్యూస్):** సామాజిక సేవలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అగ్రస్థానంలో నిలవాలని కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి అన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఏర్పడి 50 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా కోదాడలో బుధవారం రాత్రి నిర్వహించిన వేడుకల్లో ఆయన మాట్లాడారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా డా. సుబ్బారావు, ప్రధాన కార్యదర్శిగా జనార్దన్ రావు, ఉపాధ్యక్షుడిగా మనోహర్, కోశాధికారిగా డా. పుల్లారావు ఎన్నికయ్యారు.

## ఆంధ్ర సినిమా నటుల ఆస్తులను జప్తు చేయాలి

### -రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ డిమాండ్



**కరీంనగర్, డిసెంబర్ 12(నినాదం న్యూస్):** సినీ నటుడు మోహన్ బాబు కుటుంబ వివాదం వ్యక్తిగతంగా చూడండి అంటున్నారు. మోహన్ బాబు కుటుంబ వివాదం జరిగింది రోడ్లు పైనే రెండు సంఘటనలు జరిగింది రోడ్లు పైనే పుష్ప 2 సినిమా ప్రీమియర్ షో సందర్భంగా ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి సంఘటనతో మారో సినీ నటుడు అల్లు అర్జున్ కు సంబంధం లేదని అంటున్నారు. ఈ సినీ నటులు ప్రజల నుండి నటన పేరుతో డబ్బులు సంపాదించి వెయిల కోట్ల రూపాయలను కూడబెట్టుకొని ప్రజల తోటే ప్రచారాలు చేయిస్తూ. ప్రజలను, జర్నలిస్టులను కొట్టడం ఏమిటి నటన పేరుతో నటులుగా పేరు తెచ్చుకొని ప్రేక్షకులను. ప్రజల నుండి సినిమా పేరుతో డబ్బులు వసూలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న సినిమా నటులపైప్రభుత్వం క్రిమినల్ కేసు పెట్టి జైలుకు పంపాలి అని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ డిమాండ్ చేశారు. వారి ఆస్తులను ప్రభుత్వం జప్తు చేసి నిరుపేద ప్రజలకు పంచిపెట్టాలని డిమాండ్ చేశారు. ఇన్కమ్ టాక్స్ డిపార్ట్ మంట్ కి లక్షల కోట్ల రూపాయలను ఎగవేస్తు. లక్షల కోట్ల రూపాయలు సంపాదించిన సినిమా నటులపై ప్రభుత్వం దాడులు చేసి వారి లక్షల కోట్ల రూపాయలు దాచిపెట్టుకున్న డబ్బులు ప్రజలకు చెందాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల డబ్బుతో ఎదిగిన సినిమా నటులు ప్రజలను అటు జర్నలిస్టులపై దాడులు చేసి కొట్టడం కరెక్టు కాదని వెంటనే ప్రభుత్వం చర్య తీసుకోవాలని లేకుంటే ఆర్.పి.ఐ పార్టీ అధ్వర్యంలో రాష్ట్ర ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.

## ఘనంగా మహా పడిపూజ కార్యక్రమం



**చౌటుప్పల్, డిసెంబరు12 (ని నాదం న్యూస్):** చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని కంచరకుంట్ల కాలనీలో వెంకటరెడ్డి గురుస్వామి, కంచరకుంట్ల రామిరెడ్డిస్వామి వారి స్వగృహంలో శ్రీ అయ్యప్ప స్వామి వారి మహా పడిపూజ కార్యక్రమం బొబ్బిళ్ళ మురళీ గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ అయ్యప్ప స్వామి వారికి పంచామృతాభిషేకము సహస్రనామ స్తోత్రం అయ్యప్ప స్వామి అష్టోత్తరము నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో వేలాదిమంది అయ్యప్ప భక్తులు భక్తులు పాల్గొన్నారు పూజా కార్యక్రమంలో గురు స్వాములు తూర్పాటి శంకర్ గురు స్వామి కామిశెట్టిభాస్కర్ గురుస్వామి, నామిరెడ్డి ధర్మారెడ్డి స్వామి, చౌటుప్పల పట్టణ గురు స్వాములు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుకూరి ప్రభాకర్ రెడ్డి రాజు గౌడ్ ఆకుల ఇంద్రసేనారెడ్డి సుర్వినరసింహ గౌడ్, బోయ దేవేందర్, ముగుదాల రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

# తప్పిదాలకు తావివ్వొద్దు

• ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నమోదును తనిఖీచేసిన కలెక్టర్ ప్రతీక్ జైన్

**కొడంగల్, డిసెంబర్ 12 (నినాదం న్యూస్):** ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న మొబైల్ యాప్ సర్వేను కలెక్టర్ ప్రతీక్ జైన్ పరిశీలించారు. కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలో 8వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజాపాలన సందర్భంగా దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సర్వేయర్లు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా దరఖాస్తుదారుల ఇళ్లను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సొంత స్థలం కలిగి ఉన్నారా, ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇంటి యజమాని ఎవరు, పాత పెంకుటింట్లో ఉంటున్నారా లేక పక్కా



గృహమా, నివేశన స్థలానికి సంబంధించి ఏమైనా ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయా? తదితర అంశాలను పరిశీలిస్తూ మొబైల్ యాప్ లో వివరాలు నమోదు చేయించారు. ఒక్కో దరఖాస్తుదారుడి వివరాలను నమోదు చేసేందుకు ఎంత సమయం పడుతోంది, రోజుకు సగటున ఎన్ని కుటుంబాల వివరాలు నమోదు చేస్తున్నారు, సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా? ఇప్పటివరకు ఎంతమంది వివరాలను సేకరించారు, ఆన్లైన్లో ఎన్ని వివరాలను అప్లోడ్ చేశారని అధికారులను కలెక్టర్ వివరాలు అడిగి, వారికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, తప్పిదాలకు తావులేకుండా వివరాలను సేకరిస్తూ ఆన్లైన్ యాప్ లో నమోదు చేయాలని సూచించారు. పురాతన, శిథిలావస్థకు చేరిన పాతకాలం నాటి ఇళ్లలో నివాసం ఉంటున్న వారు ఎవరైనా వాటి స్థానంలో కొత్త ఇళ్లను నిర్మించుకునేందుకు ముందుకు వస్తే, అలాంటి వారి వివరాలను కూడా సర్వే యాప్ లో పొందుపర్చాలని అన్నారు. అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వపరంగా లబ్ధి చేకూరేందుకు వీలుగా వివరాల నమోదులో అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

• ఎమెల్సీ శంభీపూర్ రాజు





**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 12 (నినాదం న్యూస్):** ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, ఎమెల్సీ శంభీపూర్ రాజు తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు గురువారం శంభిపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. అందుకు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్న ట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తా మన్నారు.అదేవిధంగా పలు శుభాకార్యాల వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరవ్వాలని ఆహ్వాన పత్రికలు అందజేశారు.

## భోజన ప్రియులకు నాణ్యమైన ఆహార పదార్ధాలు అందించాలి

• సన్‌రైస్ రెస్టారెంట్‌ను ప్రారంభించిన కార్పొరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 12 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ మహాదేవ పురంలో ఎస్బిఐ బ్యాంక్ భవనంలో శ్రీకాంత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, నరసింహారెడ్డి, కొండల్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి లు నూతనంగా ఏర్పాటు చేసిన సన్ రైస్ రెస్టారెంట్ ప్రారంభోత్సవానికి గాజులరామారం డివిజన్ కార్పొరేటర్,బిజెపి నేత రావుల శేషగిరిరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సన్ రైస్ రెస్టారెంట్ యాజమాన్యం భోజన ప్రియులకు రుచి, సుచి శుభ్రతతో కూడిన నాణ్యమైన ఆహార పదార్థాలను అందిస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. రెస్టారెంట్ త్వరితగతిన అభివృద్ధి సాధించాలంటే రెస్టారెంట్‌కు వచ్చే భోజనప్రియలతో యాజమాన్యం స్నేహపూర్వకంగా మసులుకోవాలని పేర్కొన్నారు. రెస్టారెంట్ పరిసరాలు పరిశుభ్రతతో కూడిన పచ్చదనం, ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేసి మనసుకు ఆకలాదం కలిగించే విధంగా ఏర్పాట్లు చేయాలని కార్పొరేటర్ రెస్టారెంట్ యాజమాన్యానికి సూచించారు. ఈ కార్యక్రమంలో మహాదేవపురం ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి,మల్లారెడ్డి, శ్రీనివాస్ రావు, రాజేందర్ రెడ్డి,యాదగిరి రెడ్డి,వెంకట్ రెడ్డి, కృష్ణారెడ్డి, వెంకట్ రెడ్డి,నరేందర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి. నాగరాజు రెడ్డి, ఉదయ్ రంజన్ రెడ్డి. దేవేందర్ రెడ్డి. కిష్టారెడ్డి, యాదయ్య, ప్రవీణ్ రెడ్డి, సతీష్ రెడ్డి,బాలరాజు,లక్ష్మారెడ్డి,నరసిం, శ్రీను, నాగూర్, మహాదేవపురం పాల్గొన్నారు.

## సెలూన్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే




**అల్వాల్, డిసెంబర్ 12 (నినాదం న్యూస్):** మచ్చ బొల్లారం డివిజన్ సిటిజన్ కాలనీలో కేశాది సెలూన్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు స్థానిక కార్పొరేటర్ రాజు జితేంద్రనాథ్ నిర్వాహకులు హరీష్ కోలకొండ బ్రదర్స్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ స్థానికులకు సరసమైన ధరలకు అందుబాటులో ఉండాలని కస్టమర్ల మన్నలను పొందాలని నిర్వాహకులను కోరారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ సీఐ రాహుల్ దేవ్, లక్ష్మీకాంతరెడ్డి నిమ్మ అశోక్ రెడ్డి, బొబ్బిలి సురేందర్ రెడ్డి, కృష్ణ గౌడ్, ఉదయ్, శేఖర్, సంతోష్ రెడ్డి, మధు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు



**అల్వాల్, డిసెంబర్ 12 (నినాదం న్యూస్):** బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి గురువారం వెంకటేశ్వర స్వామిని పల్లకి సేవలో పురవీధులలో ఊరేగించారు స్వామివారి దివ్య రథోత్సవము శుక్రవారం సాయంత్రం కొనసాగే ప్రక్రియలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రథోత్సవం కార్యక్రమమును జయప్రదం చేయాలని వంశపారంపర్య చైర్మన్ రాజా గోపాల్ సైన్చార్ ఈవో వీరేశం నేతృత్వంలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాల లో మాజీ ఎమ్మెల్సీ దిలీప్ కుమార్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి, యజ్ఞాచార్యులు విజయ సారథి అర్చకులు రఘు పంతులు, శ్రీనివాస్ పంతులు, రమణ పంతులు, సిబ్బంది వెంకటరెడ్డి ,స్వామి ,శ్రీకాంత్, రాజు సేవకులు వెంకటరామిరెడ్డి ,శివరామకృష్ణ, రామచంద్ర రావు, రాజు భక్తులు పాల్గొన్నారు.

## సొంత స్థలం ఉన్న వారిని పరిశీలించాలి

• కలెక్టర్ నారాయణ రెడ్డి



**రంగారెడ్డి, డిసెంబర్ 12 (నినాదం న్యూస్) :** ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు లబ్ధిదారులను మొదటి విడతలో సొంత ఇంటి స్థలం ఉన్న వారిని పరిశీలించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న మొబైల్ యాప్ సర్వేపై సంబంధిత అధికారులతో జూమ్ సమావేశం ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి దశలో స్వంత స్థలం కలిగి ఉన్న వారిని, ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారిని క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. ప్రజాపాలనలో జిల్లాలో 3 లక్షల 75 వేల 1300 దరఖస్తులు రావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. పంచాయతీ కార్యదర్శి, వార్డు అధికారితో పాటు ఇతర అధికారులను కూడా నియమించడం జరిగిందని, ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలిన కార్యక్రమాన్ని ఈ నెలాఖరు వరకు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి నియోజక వర్గానికి 3500 ఇండ్లను నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఇండ్ల నిర్మాణానికి బేస్మెంట్ స్థాయిలో కొంత, రూఫ్ లెవెల్ లో కొంత మొత్తంగా ప్రతి ఒక ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా స్థలంలేని నిరుపేదలకు కూడా రెండవ దశలో ఇండ్ల నిర్మాణానికి అవకాశం కల్పిస్తుందని తెలిపారు. మండల స్థాయి నుండి ఇద్దరు చోప్పున, మున్సిపాలిటీల నుండి నలుగురు చొప్పున ఎంపిక చేసి మాస్టర్ ట్రైనర్ల చేత శిక్షణ ఇవ్వడం జరిగిందని, ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, తప్పిదాలకు తావులేకుండా వివరాలను సేకరిస్తూ ఆన్లైన్ యాప్ లో నమోదు చేయాలని సూచించారు. అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వపరంగా లబ్ధి చేకూరేందుకు వీలుగా వివరాల నమోదులో అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఇందిరమ్మ ఇంటింటి సర్వేను ఒక ప్రణాళికా పరంగా నిర్వహించాలని అన్నారు. సర్వే నమోదులో ఏదైన సమస్యలు వస్తే, నివృత్తి చేయడానికి ప్రతి మండలంలో, మున్సిపాలిటీ పరిధిలో కంట్రోల్ రూంలు, అదే విధంగా కలెక్టరేట్ లో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా సందేహాలను నివృత్తి చేస్తారని అన్నారు. ఈ నెల 16 వ తేదీ నుండి క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రారంభం అవుతుందని అన్నారు. సర్వే నిర్వహించి లబ్దిదారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఈ నెల 15, 16వ తేదీలలో గ్రూప్-%××% పరీక్షల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ముందుగానే కేంద్రాలకు వెళ్ళి ఏర్పాట్లను చూడాలని అన్నారు. రూట్ ఆఫీసర్లు, పోలీస్ నోడల్ అధికారులు, చీఫ్ సూపరిండెంట్లు, డిపార్ట్మెంట్ అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా స్పెషల్ అధికారులు, హౌసింగ్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపేట స్పోర్ట్స్ కరాటే డు అసోసియేషన్ (క్యూ) కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 12 (నినాదం న్యూస్):** నారాయణపేట జిల్లా కేంద్రంలో గురువారం రోజు శాసన్ పల్లి రోడ్ లో గల లక్ష్మీ బంక్వెట్ హాల్ (స్విమ్మింగ్ పూల్)లో నారాయణపేట స్పోర్ట్స్ కరాటే డు అసోసియేషన్ క్యూ కార్యవర్గాన్ని నారాయణపేట స్పోర్ట్స్ కరటే అసోసియేషన్ (క్యూ) జిల్లా అధ్యక్షులు లొట్టి శ్రీను(ఎల్ ఏస్) ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా సలాం బిన్ ఉమర్ (మక్తల్), కోశాధికారిగా సయ్యద్ ఇస్మాయిల్ (మక్తల్), ఉపాధ్యక్షులుగా గౌని వెంకట్రాములు(ధన్వాడ), సీతారాములు (నారాయణపేట), అమ్రేష్ (మక్తల్), అశోక్ (నారాయణపేట), సహాయ కార్యదర్శులుగా సలీం (మక్తల్), నానక్ రామ్ (నారాయణపేట), కృష్ణయ్య (మద్దూర్), ఎండి ఆరిఫ్(మక్తల్), ఆర్గనైజ్ మెంబర్స్ రేణివట్ల నరసింహ (దామరగిద్ద), అనురాధ మడివాల్ (నారాయణపేట), ఎండి ముజ్బీర్ రహమాన్ (మక్తల్) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నారాయణపేట స్పోర్ట్స్ కరాటే డు అసోసియేషన్ క్యూ కమిటీ జిల్లా అధ్యక్షులు లొట్టి శ్రీను మాట్లాడుతూ ఇంతవరకు నారాయణపేట జిల్లాలో ప్రభుత్వం దగ్గర మూడు ఆటలకు సంబంధించినవి మాత్రమే రిజిస్ట్రేషన్ చేసి ఉన్నాయి. అథ్లెటిక్, రెజ్లింగ్, నెట్ బాల్, ఇప్పుడు కొత్తగా కరాటే ను చేర్చడం జరిగింది. ఇది చారిత్రాత్మకమైన రోజు అని అభివర్ణించారు.



అలాగే తెలంగాణ ముఖ్యమంత్రి కప్ (సీఎం కప్) లో భాగంగా ఈనెల 20న మక్తల్ నియోజకవర్గం కేంద్రంలోని స్టేడియం గ్రౌండ్లో కరాటే సెలక్షన్స్ నిర్వహించబడతాయని తెలియజేశారు. ఈ అవకాశాన్ని నారాయణపేట జిల్లాలోని కరటే విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అండర్ 14-15 వారికి 2009 సంవత్సరం లో జన్మించి ఉండాలి, అండర్ 16 -17 వారికి 2008, అండర్ 17 -18 వారికి 2007 వ సంవత్సరం వర్తిస్తుందని తెలిపారు. రాబోయే రోజుల్లో కరాటే కు సంబంధించి ఉత్తమమైన క్రీడాకారులను రాష్ట్రానికి అందజేస్తామని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని కరాటే క్రీడాకారులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## తెలంగాణ వైతాళికుడు కె.వి రంగారెడ్డి





• చేవెళ్లలో ఘనంగా జయంతి వేడుకలు

**చేవెళ్ల, డిసెంబర్12 (నినాదం న్యూస్):** సమైక్య రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి కొండ వెంకట రంగారెడ్డి రంగారెడ్డి 133వ జయంతి ని చేవెళ్ల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొండా వెంకట రంగారెడ్డి కుమారుడు డాక్టర్ లక్ష్మారెడ్డి, కూతురు డాక్టర్ సాధన, మనవడు రాందేవ్ రెడ్డి, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక కొండా వెంకట రంగారెడ్డి అని అన్నారు. రెవెన్యూ మంత్రిగా ఎన్నో విప్లవాత్మక భూసంస్కరణలు తీసుకువచ్చారని తెలియజేశారు. కౌలు దారుల హక్కుల చట్టాన్ని రూపొందించి భూమి కోసం జరిగిన పోరాటాల్లో దున్నేవాడికే భూమి అనే గొప్ప నినాదాన్ని నిజం చేసిన వ్యక్తిగా కీర్తిఘట్టించారని తెలిపారు. కొండా వెంకట పేరు మీదుగానే రంగారెడ్డి జిల్లాకి ఆ పేరు వచ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి, బిఎస్ఎన్ఎల్ బోర్డు సభ్యుడు మాణిక్య రెడ్డి, చేవెళ్ల బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పాండురంగారెడ్డి, కార్యదర్శి అనంతరెడ్డి, నాయకులు ఉపాధ్యక్షుడు మల్లారి వైభవరెడ్డి, కృష్ణ గౌడ్, వెంకట్ రాంరెడ్డి, శర్వలింగం, ప్రభాకర్ రెడ్డి, అడ్డేడ్ల శ్రీనివాస్, కృష్ణ, ఆంజనేయులు గౌడ్, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## డైట్ చార్జీల పెంపు ప్రారంభం ఘనంగా నిర్వహించాలి

• కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



**రంగారెడ్డి, డిసెంబర్ 12 (నినాదం న్యూస్) :** సంక్షేమ గృహాలు, పాఠశాలలలో డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు కార్యక్రమమును పండుగ వాతావరణంలో ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి జూమ్ మీటింగ్ ద్వారా సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పిల్లలకు అందించే డైట్ చార్జీలను 40 శాతం పెంచిందని, డైట్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఈనెల 14న శనివారం నాడు జిల్లాలో గల 57 రెసిడెన్షియల్ పాఠశాలల్లో, 99 సంక్షేమ హాస్టల్స్ లో పండుగ వాతావరణంలో కార్యక్రమాన్ని నిర్వహించాలని, అందుకు అధికారులు తగిన ఏర్పాట్లను ముందుగానే చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆర్డీవోలు, జిల్లా అధికారులు మరియు పంచాయతీ అధికారులు, జిల్లా స్థాయి స్పెషల్ అధికారులు తమ పరిధిలోని సంక్షేమ హాస్టల్స్, రెసిడెన్షియల్ పాఠశాలల్లో అన్ని రకాల పాఠశాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలను పర్యవేక్షించాలన్నారు. హాస్టల్స్, రెసిడెన్షియల్ పాఠశాలల పరిసరాలను, తరగతి గదులను, మరుగుదొడ్లను, పరిశుభ్రంగా ఉంచాలన్నారు. తాగునీరు, విద్యుత్ సౌకర్యం ఉండేలా హాస్టల్ వార్డెన్స్, పాఠశాల ప్రిన్సిపల్స్, అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలల విద్యార్థుల తల్లిదండ్రులను కూడా కలిసి భోజనం చేసే విధంగా, అందుకు అనుగుణంగా విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులకు ముందస్తు ఆహ్వానాలు పంపాలని, విద్యాసంస్థ ఆవరణలో శానిటేషన్ చేయాలన్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు డైట్ చార్జీల పెంపు కార్యక్రమం జరగాలని, తదుపరి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, నాణ్యమైన ఆహార పదార్థాలతో రుచికరమైన భోజనం సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల పై ప్రత్యేక దృష్టి పెట్టి పిల్లలకు నాణ్యమైన ఆహారం అందిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధనలు అందించుటకు కృషి చేస్తుందని, అందులో భాగంగానే జిల్లాలో ప్రతి హాస్టల్ కి ఒక అధికారిని నియమించి ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. అధికారులందరు సమన్వయంతో పని చేసి జిల్లాలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా స్పెషల్ అధికారులు, ఎంపీడీఓలు, హాస్టల్ వార్డెన్స్, రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపల్స్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పడిపూజ



**అల్వాల్, డిసెంబర్ 12 (నినాదం న్యూస్):** అల్వాల్ పట్టణ పరిధిలోని మచ్చ బొల్లారంలో మహేష్ స్వామి స్వగృహం నందు అయ్యప్ప స్వామి పడిపూజ భక్తిశ్రద్ధలతో శరణు ఘోష ధ్వనులతో భజన కీర్తనలతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. సురేష్ సేవా సమితి వ్యవస్థాపకుడు నర్ల సురేష్ గురు స్వామి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దీక్ష చేయడం వల్ల మనలో మార్పు ఎంతగానో వస్తుందని పెద్దలను గౌరవించటం క్రమశిక్షణ అందరి పట్ల సమానత్వం ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత జీవితం గడప కలుగుతం అంతేకాకుండా ఒక కుటుంబంలో ఒకరు మాల వేయడం వల్ల కుటుంబం అందరికీ వారి వంశీయులందరికీ శుభం అన్నారు. ఈ పూజా కార్యక్రమంలో పురుషోత్తం స్వామి, భాను స్వామి, సుదర్శన్ స్వామి, మహేష్ స్వామి, శ్రీనివాస్, ఎల్లయ్య, అధిక సంఖ్యలో స్వాములు భక్తులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే శారీరక మానసిక ప్రశాంతత

- ఎంపీడీవో భీమేష్
- సీఎం కప్ విజేతలకు బహుమతుల ప్రధానం




**జమ్మికుంట, డిసెంబర్ 12 (నినాదం న్యూస్):** క్రీడల ద్వారానే శారీరక, మానసిక ఆరోగ్యం కలుగుతుందని జమ్మికుంట మండల అభివృద్ధి అధికారి భీమేశ్ విద్యార్థులకు పిలుపునిచ్చారు.స్థానిక జిల్లాపరిషత్ బాలుర పాఠశాలలో జరుగుతున్న సీఎం కప్ క్రీడా పోటీలలో గెలుపొందిన విజేత లకు బహుమతులు అందజేస్తూ వారు మాట్లాడారు. పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులను క్రీడారంగంలో అత్యద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని ఈ ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులను చూస్తే అర్థమవుతుందని వారు తెలియజేశారు.ఖో, ఖో పోటీలలో మండల ప్రథమ స్థానం పొందిన కొత్తపల్లి పాఠశాల విద్యార్థులను వారు అభినందించారు.బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో మండల విద్యాధికారి హేమలత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర ప్రధానోపాధ్యాయులు సదానందం, సీఎం కప్ ఆటల పోటీల ఇంచార్జ్ శ్రీలత, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రేమలత, రేణుక, ఆఫ్షా, శ్రీనివాస్, భగత్ వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జమ్మికుంట మండలంలో బిజెపి బూత్ కమిటీల ఎన్నిక

- పార్టీ అభివృద్ధి కోసం కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి
- బిజెపి ఎన్నికల అధికారి అలువేలి సమ్మిరెడ్డి



**జమ్మికుంట, డిసెంబర్ 12 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మండలంలోని బిజెపి పోలింగ్ బూత్ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియ గురువారం వావిలాల గ్రామంలోని పోలింగ్ బూత్ నంబర్ 143,144 పోలింగ్ అధ్యక్షులు బూత్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. పోలింగ్ బూత్ అధ్యక్షులుగా మేడిపల్లి సమ్మయ్య, రాగళ్ల మహేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, సభ్యత ఇంచార్జ్ ఆకుల రాజేందర్, విరగొని రాజన్న, తూడి గణేష్, తోడేటి శ్రీనివాస్ , మేడిపల్లి పద్మ ,రుద్రవరం సదాశివ చారి, కొండా హరీష్, మల్లన్న, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి ఎన్నికల అధికారి సమ్మిరెడ్డి మాట్లాడుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బూత్ అధ్యక్షుల పాత్ర కీలకమని పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కొరకు కష్టపడి పని చేయాలని సూచించారు. క్రమశిక్షణకు మారుపేరైన బిజెపి పార్టీలో ఎక్కడ ఎలాంటి పొరపాట్లు లేకుండా కార్యకర్తలకు నాయకులు అండగా నిలవాలని ప్రతి ఓటు కీలకమని బూత్ స్థాయిలో ప్రతి ఒక్కరిని కలిసి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు తెలియ పరచాలని ఆయన సూచించారు.

## మాదిగల్లారా ఏకంకండి

- ఈ నెల 15న మాదిగ ఐక్యవేదిక రౌండ్ టేబుల్ సమావేశం
- బండ శ్రీనివాస్, తిప్పారపు సంపత్ పిలుపు



**జమ్మికుంట, డిసెంబర్ 12 (నినాదం న్యూస్):** మాదిగ కులస్తులంతా ఏకం కావాలని, మన హక్కుల కోసం పోరాడాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్,తిప్పారపు సంపత్ లు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... మాదిగల హక్కుల సాధనకై మాదిగలను ఏకతాటికి తీసుకు రావడానికి వివిధ రాజకీయ పార్టీలలో, ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు,ప్రజా సంఘాలలో, కుల సంఘాలలో, పనిచేస్తున్న మాదిగలంతా ఏకం చేయడంలో భాగంగా ఈనెల 15న స్థానిక మధువని గార్డెన్ లో ఉదయం 10:30 రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎన్నో ఏళ్లుగా అణచివేతకు గురై జీవితాలను వెల్లదిస్తున్న మాదిగలంతా ఏకమై తమ గొంతును వినిపించేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పోరాటాలతోనే మాదిగ జాతి సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో మాదిగల హక్కులు కీలక అంశాలపై తీర్మానాలు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు రామచంద్రం, మాదిగ మేధావుల ఫోరం గౌరవ అధ్యక్షులు వేల్పుల రత్నం, ప్రజా సంఘల నాయకులు వేల్పుల ప్రభాకర్ పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అల్ఫోర్స్ అధినేత



**కరీంనగర్, డిసెంబర్ 12(నినాదం న్యూస్ ):** మండలంలోని వంకాయ గూడెం శివారులోని అయ్యప్ప స్వామి ఆలయంలో అల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి గురువారము ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పోలోజ్ సుమన్ శాస్త్రి ,గురు స్వామి చింతం సత్యనారాయణ, మాతంగి శ్రీనివాస్, అయ్యప్ప స్వాములు అయ్యప్ప మాల ధారణలో ఉన్న నరేందర్ రెడ్డి కి పూర్ణకుంభంతో ఆలయంలోకి స్వాగతం పలికారు.అయ్యప్ప స్వామి ఆలయంలో నరేందర్ రెడ్డి కి ప్రత్యేక పూజలు చేసి శాల తో సన్మానం చేశారు. అనంతరం స్వాములతో కలిసి అయ్యప్ప ఆలయంలో బిక్ష చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప టెంపుల్ విరి స్వాములు పాల్గొన్నారు.

## మ్యాడంపెల్లిలో విషాదం

-షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం
-ఓ వ్యక్తి సజీవ దహనం



**మల్యాల, డిసెంబర్ 12 (నినాదం న్యూస్) :** షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగి వ్యక్తి సజీవ దహనం అయిన ఘటన మల్యాల మండలంలోనీ మ్యడంపెళ్ళిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మ్యాడంపెల్లి గ్రామానికి చెందిన గాతం తిరుపతి(42) అన్న వ్యక్తి ట్రాక్టర్ డ్రైవర్ గా పని చేస్తూ జీవనాన్ని కొనసాగిస్తున్నాడు. అతనికి ఇద్దరు కుమారులు కాగా అతని భార్య కొడిమ్యాల పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ కరీంనగర్లో నివాసం ఉంటున్నారు. వ్యవసాయ పనులు మొదలు కావడంతో తన స్వగ్రామమైన మ్యాడంపెల్లికి వచ్చాడు. వ్యవసాయ పనులు పూర్తి చేసుకుని ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో అర్ధరాత్రి సమయంలో షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగడంతో మంటల్లో చిక్కుకొని సజీవ దహనమయ్యాడు. మంటలను గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పి వేసి మృతదేహాన్ని బయటకు తీశారు. సంఘటన స్థలాన్ని సీఐ నీలం రవి పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం కు తరలించారు. మృతి కి గల కారణాలను ఇంకా పూర్తిగా తెలియాల్సి ఉంది.

# ఆలయ అభివృద్ధికి సహకరిస్తా

- అన్నపూర్ణ సేవా సమితి సభ్యుల సేవలు హర్షనీయం
- జమ్మికుంట శివాలయం ట్రస్ట్ కొండూరి దుర్గాప్రసాద్
- అట్టహాసంగా రెండవ వార్షికోత్సవ వేడుకలు



**జమ్మికుంట, డిసెంబర్ 12 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలోని శివాలయం (బొమ్మల గుడి) లో అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన కార్యక్రమం రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుని మూడో సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా గురువారం ఆలయంలో అన్న ప్రసాద వితరణ తో పాటు రెండవ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గత రెండు సంవత్సరాలగా నిర్విరామంగా ప్రతిరోజు ఉదయం 11 గంటలకు అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో సుమారు 150 మందికి ప్రతిరోజు అన్నదానం చేస్తూ ఎంతో మంది పేదల ఆకలిని తీరుస్తున్న అన్నపూర్ణ సేవాసమితి సభ్యులు తమ ద్వితీయ వార్షికోత్సవాన్ని అట్టహాసంగా ఆలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆలయ ట్రస్ట్ కొండూరి దుర్గాప్రసాద్ హాజరై కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఆ పరమశివుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ప్రతి రోజు నిత్యాన్నదానం చేస్తూ ఎంతో మంది పేదల ఆకలి తీరుస్తున్న అన్నపూర్ణ సేవా సమితి సభ్యుల సేవలు అద్భుతం అని ఆయన కొనియాడారు. గత రెండు సంవత్సరాలుగా వారు అందిస్తున్న ఈ సేవలు మరిచిపోలేనివి అని భవిష్యత్తులో కూడా వీరి సేవలు ఇలాగే కొనసాగించాలని ఆయన అన్నారు. ఆలయ అభివృద్ధికి తప్పకుండా సహకరిస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

**దాతల సహకారంతోనే ఇది సాధ్యం.**
**అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు.**

నిరుపేదలకు ఒక పూట అన్నం పెట్టడమే లక్ష్యంగా గత రెండు సంవత్సరాలుగా దాతల సహాయ సహకారాలతో ప్రతిరోజు అన్నదానం చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి దాతల సహాయ సహకారాలు మర్చిపోలేని వని వారు తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా మేము చేస్తున్న సేవలకు దాతల సహకారం తోపాటు ఆలయ ట్రస్ట్ కుటుంబ సభ్యుల సహకారం మరువలేనిదని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా కొనసాగించడానికి మా ప్రయత్నం చేస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు బచ్చు భాస్కర్ ప్రముఖ వ్యాపారులు బచ్చు వీర లింగం అయిత యుగంధర్ ఓల్లాల బాబు శెట్టి, పలువురు దాతలు అన్నపూర్ణ సేవా సమితి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మాజీ సర్పంచ్

- రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి తీవ్ర గాయాలు
- తన సొంత కారులో హాస్పటల్‌కు తరలింపు
- శాలపల్లి, ఇందిరా నగర్ వద్ద ఘటన



**జమ్మికుంట, డిసెంబర్ 12 (నినాదం న్యూస్) :** రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వృద్ధుడిని తన సొంత కారులో హాస్పటల్ కు తరలించి వైద్య సేవలు అందించి తన మానవత్వాన్ని చాటుకున్న ఇందిరానగర్ మాజీ సర్పంచ్ భర్త కోడిగూటి ప్రవీణ్. వివరాల్లోకి వెళితే గురువారం ఉదయం సుమారు 11 గంటల ప్రాంతంలో శాలపల్లి ఇందిరా నగర్ స్టేజి వద్ద న్యూ ఇందిరా నగర్ కాలనీకి చెందిన సముద్రాల కనకయ్య అనే సుమారు (73) సంవత్సరాల వృద్ధుడు తన సొంత పని నిమిత్తం జమ్మికుంటకు వెళ్లి ఒక వాటర్ పైప్ కొనుగోలు చేసి తిరిగి తన ఇంటికి ఆటోలో బయలుదేరారు. ఇందిరానగర్ స్టేజి వద్దకు రాగానే కనకయ్య ఆటో దిగి తన పైపుతో రోడ్డు దాటుతున్న సమయంలో జమ్మికుంట నుండి హుజరాబాద్ వైపు వస్తున్న భారత్ గ్యాస్ కు సంబంధించిన లారీ కనకయ్యను ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషయం స్థానికులు సర్పంచ్ భర్త ప్రవీణ్ కు సమాచారం అందించగా హుటాహుటిన ఘటన స్థలానికి వచ్చిన ప్రవీణ్ వృద్ధుడిని తన సొంత కారులో హుజురాబాద్ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించి అక్కడ ప్రథమ చికిత్స ఇచ్చిన అనంతరం మెరుగైన వైద్యం కోసం హనుమకొండ లోని మరొక ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించి వైద్యం అందిస్తున్నారు. వృద్ధుడి పరిస్థితి విషమంగానే ఉందని తన వంతు ప్రయత్నం చేశానని ప్రవీణ్ తెలిపారు. అయిన వాళ్లే పట్టించుకోని ఈ రోజుల్లో తన గ్రామ సమస్యల కోసం గ్రామస్తుల కోసం అహర్నిశలు కష్టపడే సర్పంచ్ దంపతులు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడంలో ఎప్పుడూ ముందు ఉంటారని గ్రామస్తులు తెలిపారు. ఆ దేవుడి దయ వల్ల గాయపడ్డ కనకయ్య త్వరగా కోలుకొని రావాలని వారు ఆ భగవంతుని ప్రార్థించారు.

## సమగ్ర శిక్షణ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

- సర్పంచుల పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలి
- ప్రతి ఉద్యోగికి జీవిత బీమా 10 లక్షలు ఆరోగ్య బీమా ఐదు లక్షల ఇవ్వాలి
- పట్టభద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



**కరీంనగర్, డిసెంబర్ 12(నినాదం న్యూస్ ):** తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కై మూడవరోజు నిరవధిక సమ్మె చేస్తున్న తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులను కలసి తన పూర్తి మద్దతును తెలిపిన పట్టభద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు,కరీంనగర్ లోని కలెక్టరేట్ ముందు నిర్వహిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల రెగ్యులరైజ్ మూడవరోజు నిరసన సమ్మె శిబిరాన్ని సందర్శించి ట్రస్మా సంఘం తరపున 33 జిల్లాల్లో సంపూర్ణ మద్దతు తెలిపిన పట్టభద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు. గత ప్రభుత్వము ఇచ్చిన న్యాయమైన హామీలను వెంటనే నెరవేర్చి తమను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.ప్రతి ఉద్యోగికి జీవిత బీమా 10 లక్షలు ఆరోగ్య బీమా ఐదు లక్షల సౌకర్యాలు కల్పించాలని కోరారు.12 నెలల వేతనముతో పూర్తి జీతభత్యాలు చెల్లించాలని,మహిళలకు 180 రోజుల తో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు 61 సంవత్సరాలు నిండిన ఉద్యోగులకు 20 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్ వచ్చేలా కృషి చేయాలని కోరారు.మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు 15 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని కోరారు.గత ప్రభుత్వ హయాంలోనూ ప్రస్తుత ప్రభుత్వ హయాంలోనూ సర్పంచుల పరిస్థితులు దయనీయ స్థితిలో ఉన్నాయని వాళ్లకు న్యాయపరంగా వచ్చే పెండింగ్ బిల్లులను వెంటనే రిలీజ్ చేసి సర్పంచుల సమస్యలను తీర్చాలని డిమాండ్ చేశారు. సర్పంచుల పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని డిమాండ్ చేశారు సర్పంచుల పొట్ట కొట్టడం ఓ ప్రభుత్వం ఇది మీకు న్యాయమా అని ప్రశ్నించారు. దేశం అభివృద్ధి చెందాలంటే గ్రామాభివృద్ధి కీలకం గ్రామ అభివృద్ధికై పరితపించే సర్పంచుల పెండింగ్ బిల్లులు ఆపడం ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. పల్లెల్లో వెలుగులు నింపిన సర్పంచులకు వారి జీవితాల్లో చీకటిని ఇవ్వడం న్యాయమా అని ప్రశ్నించారు.సర్పంచుల పెండింగ్ బిల్లులని వెంటనే రిలీజ్ చేసి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పచ్చునూరి సురేందర్,జీలని,మహేష్, రాజు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితురాలికి బంగారు ఆభరణాల అప్పగింత



**కరీంనగర్, డిసెంబర్ 12(నినాదం న్యూస్ ):** ఆటో లో ప్రయాణించి ఒక మహిళ తన హ్యాండ్ బ్యాగ్ పోగొట్టుకొని అందులో 10 తులాల బంగారు ఆభరణాలు ఉన్నాయని, బుధవారంనాడు రాత్రి కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసిందని, గంటల వ్యవధిలోనే అట్టి ఆటోను గుర్తించి ఆభరణాలు బాధితురాలికి గురువారంనాడు అప్పగించామని కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ తెలిపారు.వివరాల్లోకి వెళితే జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం బొమ్మన గ్రామానికి చెందిన మామిడిపల్లి హేమశ్రీ (25) తన భర్త గణేష్ తో కలిసి కరీంనగర్ లోని ఒక పెళ్లి వేడుకకు హాజరైంది. తిరిగి జగిత్యాలకు వెళ్లేందుకు ఫంక్షన్ హాలు నుండి బస్ స్టాండ్ కు ఆటోలో ప్రయాణించింది. ఆటో దిగి బస్ స్టాండ్ లోకి వెళ్లిన మహిళ కొద్దిసేపటికి తన బ్యాగును ఆటోలోనే మరిచి దిగిందని గ్రహించి అందులో 10 తులాల బంగారు ఆభరణాలు ఉన్నాయని కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసింది. వెంటనే స్పందించిన కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ తన క్రైమ్ సిబ్బందిని అప్రమత్తం చేసి రెండు బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. సీసీ కెమెరాల ఇతర సాంకేతిక ఆధారంగా ఆటోను గుర్తించిన పోలీసులు సంబంధిత ఆటో డ్రైవర్ నుండి బ్యాగును, అందులోని 10 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. అట్టి బంగారు ఆభరణాలను గురువారం నాడు కరీంనగర్ అడిషనల్ డీసీపీ శాంతిభద్రతలు ఏ లక్ష్మీనారాయణ చేతుల మీదుగా బాధితురాలికి అందజేశారు. బంగారు ఆభరణాలు గుర్తించి పట్టుకునేందుకు కృషి చేసిన కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్, అతని సిబ్బంది అయిన క్రైమ్ కానిస్టేబుళ్లు కుమార్, సంపత్ లను కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి గురువారం నాడు వారికి రివార్డులు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు.

## రేకుర్తి ఆసుపత్రిని సందర్శించిన అంతర్జాతీయ ప్రతినిధి



**కరీంనగర్, డిసెంబర్ 12(నినాదం న్యూస్ ):** లయన్స్ అంతర్జాతీయ ప్రతినిధి తాష హెడంరిచ్, గ్లోబల్ గ్రాంట్స్ స్పెషలిస్ట్ అమెరికా నుండి లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డా .భాస్కర్ మదేకర్ ఉదార నేత్ర వైద్యశాలను సందర్శించారు . లెన్సో మీటర్ పరికరాన్ని ప్రారంభించారు . ఆ తరువాత ఆసుపత్రిలోని పలు విభాగాలను సందర్శించి ఆసుపత్రి పని విధానాన్ని, శుభ్రతను అభినందించారు. ఆసుపత్రికి లయన్స్ అంతర్జాతీయ సంస్థ ద్వారా సహకారం అందిస్తామని తెలియచేసారు. కొండ వేణు మూర్తి, చిదుర సురేష్, బొమ్మ పవన్ కుమార్, ప్రకాష్ హెూళ్ళ, డాఆర్ మురళీధర్ రావు, కోల అన్నారెడ్డి పాల్గొన్నారు.

## చదరంగం పోటీలో రజత పతకం సాధించిన అల్ఫోర్స్ విద్యార్థి



**కరీంనగర్, డిసెంబర్ 112(నినాదం న్యూస్):** ప్రపంచంలో చదరంగ క్రీడకు ప్రత్యేకత ఉన్నదని విశ్వఖ్యాతిని పొందవచ్చని, గ్రహణశక్తి సామాజిక పరస్పర చర్యను మెరుగు పరుస్తుంది అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా వి.నరేందర్ రెడ్డి అన్నారు. ఇటీవల మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని నర్మదాపురంలో జరిగిన 68వ ఎస్జి.ఎఫ్ జాతీయ స్థాయి పాఠశాల అండర్ 17 చదరంగ పోటీల్లో రజత పతకం సాధించిన వావిలాలపల్లి అల్ఫోర్స్ టైనీ టాట్స్ పాఠశాలకు చెందిన 10వ తరగతి చదువుతున్న విద్యార్థి సుప్రీత్ను అల్ఫోర్స్ చైర్మన్ డా వి.నరేందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినం దించారు. అలాగే క్రీడల్లో రానిస్తున్నా విద్యార్థి యొక్క తల్లితండ్రులను కూడా అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలపట్ల అవగాహన కల్పించడమే కాకుండా వాటిల్లో పాల్గోనడానికి అవకాశాలు కల్పిస్తూ చేయూతస్తున్నామని చెప్పారు.

## కురుమ ఆత్మగౌరవ భవన ప్రారంభోత్సవాన్ని జయప్రదం చేయండి

-కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అయిలన్న కురుమ



**కరీంనగర్, డిసెంబర్ 12(నినాదం న్యూస్ ):** కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అయిలన్న కురుమ, రాష్ట్ర కార్యదర్శి ఎలుకపెల్లి లచ్చయ్య కురుమ, కురుమ పంచాయతీ కమిటీ జిల్లా అధ్యక్షులు కోరే గట్టయ్య కురుమ కడారి వీరయ్య కురుమ కరీంనగర్లో మీడియాతో మాట్లాడుతూ తేది 14 డిసెంబర్ 2024 శనివారం రోజున హైదరాబాద్ కోకపేటలోని తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘ దొడ్డి కొమురయ్య కురుమ ఆత్మగౌరవ భవనము ప్రారంభోత్సవము తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నరన్నారు. రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు ఎమ్మెల్సీ యేగ్గె మల్లేశం కురుమ ఆధ్వర్యంలో జరగనున్న ఇట్టి కార్య క్రమమునకు ముఖ్య అతిథులుగా హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ కురుమ, కర్ణాటక రాష్ట్ర ముఖ్య మంత్రి సిద్ధరామయ్య కురుమ, తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ అండ్ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పౌర సరఫరాల శాఖ శాసనసభ వ్యవహారాల శాఖ రాష్ట్ర మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు , ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య కురుమ, హాజరు కానున్నారన్నారు. ఇట్టి ప్రారంభోత్సవమునకు కరీంనగర్ జిల్లా నలుమూలల నుండి కురుమ సోదరసోదరీమణులు సకాలంలోహాజరై విజయవంతం చేయగలరని కోరుచున్నాము. ఇట్టి కార్యక్రమములో ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం అధ్యక్షులు కడారి రాయుడు కురుమ, డైరెక్టర్ ఈరెళ్ళ అంజయ్య, కడారి మల్లేశం, పెద్దిగారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-2 పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలు

- ఎస్పీ డివి. శ్రీనివాసరావు

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 12(నినాదం న్యూస్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో డిసెంబర్ 15,16 తేదీలలో జరిగే టీజీ పీఎస్సీ గ్రూప్-2 పరీక్షల నేపథ్యంలో ఆయా పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.డిసెంబర్ 15 తేదీ నుండి 16 వరకు జిల్లావ్యాప్తంగా 18 పరీక్షా కేంద్రాలలో నిర్వహించే గ్రూప్- 2 పరీక్షల సందర్భంగా డిసెంబర్ 15 తేదీ ఉదయం 6 గంటల నుంచి డిసెంబర్ 16 తేదీ సాయంత్రం 6 గంటల వరకు అంక్షలు అమలులో ఉంటాయని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని, ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు.

## పుట్ట గొడుగులు..
# పుట్టెడు మేలు

శీతాకాలంలో వచ్చే అనేక ఆరోగ్య సమస్యలకు పుట్టగొడుగులు చెక్ పెడతాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. రోగనిరోధక శక్తిని పెంచడంతోపాటు గుండె, జీర్ణ సమస్యలు, మధుమేహం వంటి దీర్ఘకాలిక సమస్యల నుంచి పుట్టగొడుగులు కాపాడతాయి. ఈ చలికాలం పుట్టగొడుగులతో రకరకాల పదార్థాలు చేసుకొని, ఆరగించినట్లయితే.. రుచితోపాటు ఆరోగ్యాన్నీ పొందొచ్చు.



పుట్టగొడుగుల్లో యాంటి ఆక్సిడెంట్లు, బీటా %-% గ్లూకాన్ వంటి పోషకాలు ఎక్కువ. ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. చలికాలంలో ఎదురయ్యే ఇన్‌ఫెక్షన్ల నుంచి పోరాడే శక్తినిస్తాయి. ఇందులో ఉండే సెలినియం లాంటి శక్తివంతమైన యాంటి ఆక్సిడెంట్లు.. శరీరంలోని ఫ్రీరాడికల్స్‌ను తగ్గిస్తాయి.

వీటిల్లో కేలరీలు, కొలెస్ట్రాల్ తక్కువగా ఉంటాయి. ఫలితంగా, గుండె జబ్బుల నివారణలో కీలకంగా పనిచేస్తాయి. మానసిక ఒత్తిడి, కీళ్ల నొప్పులు, మధుమేహం లాంటి దీర్ఘకాలిక సమస్యల నుంచి పుట్టగొడుగులు గట్టెక్కిస్తాయి.

పుట్టగొడుగుల్లో లభించే పాలీశాకరైడ్స్.. శరీరంలో క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తాయని వివిధ పరిశోధనల్లో వెల్లడైంది. ముఖ్యంగా.. రొమ్ము క్యాన్సర్, ప్రొస్టేట్, పెద్దపేగు క్యాన్సర్ నుంచి కాపాడటంలో పుట్టగొడుగులు ముందుంటాయి.

సోడియం తక్కువగా ఉండటంతో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలోనూ ముందుంటాయి. బరువు తగ్గించేందుకు, జీర్ణ సమస్యల నుంచి బయట పడేందుకూ పుట్టగొడుగులు సాయపడుతాయి. పేగుల ఆరోగ్యాన్ని కాపాడి.. జీర్ణ సమస్యల నుంచి విముక్తికల్పిస్తాయి.

మష్రూమ్స్‌లో రిబోఫ్లావిన్, నియాసిన్, పాంటోథినిక్ యాసిడ్‌లు, విటమిన్లూ.. ఎక్కువే! ఇవి జీవక్రియ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలకంగా వ్యవహరిస్తాయి.

# వేడి.. వెరీ డేంజర్

**చలికాలంలో వేడినీటితో స్నానం చేయడం సహజం!**

**చలికాలంలో వేడినీటితో స్నానం చేయడం సహజం! అయితే.. వేడి ఎక్కువైతే మాత్రం చాలా ప్రమాదం! చలినుంచి ఉపశమనం ఏమోగానీ.. చర్మానికి ఎంతో హానికరం! వేడినీటి స్నానానికి ఉపయోగించే నీళ్ల ఉష్ణోగ్రత..36 డిగ్రీల నుంచి 40 డిగ్రీల సెంటీగ్రేడ్ మధ్యలో ఉండాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. అంతకుమించితే.. చర్మానికి హానికరమని హెచ్చరిస్తున్నారు.**



చలికాలంలో సాధారణంగానే చర్మం పొడిబారుతుంది. ఇక వేడినీటితో స్నానం చేయడం వల్ల.. చర్మం తేమను పూర్తిగా కోల్పోతుంది. డీహైడ్రేటెడ్‌గా మారిపోయి.. సమస్య మరింత తీవ్రమవుతుంది.

వేడినీటి స్నానం.. శరీరంలో సెబమ్ ఉత్పత్తికి ఆటంకం కలిగిస్తుంది. ఫలితంగా.. చర్మంలోని సహజమైన నూనెలు తగ్గిపోయి, ఇన్‌ఫెక్షన్లు పెరుగుతాయి. దురద, చర్మంపై మంట, పగుళ్లు వచ్చే అవకాశాలు ఉంటాయి.

నీటి ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటే.. జుట్టుకు కూడా చేటే! వేడి వల్ల జుట్టులో కెరోటిన్, లిపిడ్ దెబ్బతింటుంది. దాంతో.. వెంట్రుకలు బలహీన పడటం, జుట్టురాలడం ఎక్కువవుతుంది.

వేడినీటితో స్నానం చేయడం వల్ల శరీర ఉష్ణోగ్రత ఒక్కసారిగా పెరుగుతుంది. ఫలితంగా, రక్తపోటు వచ్చే ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా అప్పటికే బీపీ, గుండె సంబంధిత సమస్యలు ఉంటే.. పరిస్థితి మరింత ప్రమాదకరంగా తయారవుతుంది.

నీళ్లు మరీ వేడిగా ఉంటే.. శరీరం త్వరగా అలసిపోతుంది. మొద్దుబారినట్లుగా అనిపిస్తుంది. ఇంకొందరిలో తల తిరగడం కూడా కనిపిస్తుంది.

ఎక్కువ వేడిగా ఉండే నీటితో స్నానం చేయడం వల్ల తలనొప్పి, డీహైడ్రేషన్, వికారం లాంటి సమస్యలు ఉత్పన్నమయ్యే ప్రమాదం ఉంది.

# బ్రేక్‌ఫాస్ట్‌లో అవకాడోలను తింటే ..



**మార్కెట్‌లో మనకు తినేందుకు అనేక రకాల పండ్లు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో అవకాడోలు కూడా ఒకటి. ఇవి ఎక్కువగా మనకు సూపర్ మార్కెట్‌లలో లభిస్తాయి. ఇవి ధర కాస్త ఎక్కువే ఉంటాయి. కానీ ఈ పండ్లు అందించే ప్రయోజనాలు బోలెడు అనే చెప్పాలి. అవకాడోలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల ఎన్నో ఆరోగ్యకరమైన ప్రయోజనాలను పొందవచ్చు. అవకాడోలు మనకు పోషణను అందిస్తాయి. రోగాలను నయం చేస్తాయి. ఇంకా ఎన్నో లాభాలను అందిస్తాయి. అవకాడోలను నేరుగా తినవచ్చు. లేదా స్మూతీలు, సలాడ్స్ రూపంలోనూ తీసుకోవచ్చు. దీంతో అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉండవచ్చు.**




### కొలెస్ట్రాల్ స్థాయిలు..

అవకాడోలను ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో భాగంగా తినాల్సి ఉంటుంది. దీంతో రోజంతా ఉత్సాహంగా ఉంటారు. యాక్టివ్‌గా పనిచేసారు. ఎంత పనిచేసినా అలసిపోరు. అలాగే ఈ పండ్లలో మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ముఖ్యంగా ఓలియిక్ యాసిడ్ ఉంటుంది. ఇది మన శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్)ను తగ్గిస్తుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్)ను పెంచుతుంది. దీంతో ఆరోగ్యంగా ఉంటారు. గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు.


### రోగ నిరోధక శక్తికి..

ఒక మీడియం సైజు అవకాడోను తినడం వల్ల విటమిన్ కె సమృద్ధిగా లభిస్తుంది. ఇది మనకు రోజుకు కావల్సిన విటమిన్ కె లో 20 శాతంతో సమానం. విటమిన్ కె గాయాలు అయినప్పుడు తీవ్ర రక్త స్రావం అవకుండా రక్తం గడ్డ కట్టేందుకు ఎంతగానో సహాయ పడుతుంది. తరచూ అవకాడోలను తినడం వల్ల ఎముకలు సైతం ఆరోగ్యంగా ఉంటాయి. దీంతో ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల వ్యాధులు రాకుండా జాగ్రత్త పడవచ్చు.



అవకాడోలలో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. 100 గ్రాముల అవకాడోలతో సుమారుగా 10 మిల్లీగ్రాముల మేర విటమిన్ సి లభిస్తుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను మెరుగ్గా పనిచేసేలా చేస్తుంది. దీంతోపాటు చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. కనుక అవకాడోలను రోజూ తింటుంటే అనేక విధాలుగా ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

### అధిక బరువు తగ్గుతారు..



అవకాడోలలో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. 100 గ్రాముల అవకాడోలను తింటే సుమారుగా 7 గ్రాముల మేర ఫైబర్ లభిస్తుంది. ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీంతో సుఖ విరేచనం అవుతుంది. మలబద్దకం తగ్గుతుంది. షుగర్ లెవల్స్ సైతం కంట్రోల్ అవుతాయి. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయకుండా ఉంటుంది. దీంతో అధిక బరువు తగ్గుతారు. బరువు నియంత్రణలో ఉంటుంది. అవకాడోలలో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. 100 గ్రాముల అవకాడోలను తింటే సుమారుగా 485 మిల్లీగ్రాముల మేర పొటాషియం లభిస్తుంది. ఇది బీపీని నియంత్రిస్తుంది. కండరాల నొప్పులను తగ్గిస్తుంది. నాడులు సక్రమంగా పనిచేసేలా చేస్తుంది. దీంతో కాలి పిక్కలు పట్టుకుపోకుండా చూడవచ్చు. నొప్పులు కూడా తగ్గుతాయి.




# పతనమైన ఎఫ్‌ఎంసీజీ.. ఐటీ షైనింగ్..
## అయినా నష్టాల్లోనే ఇండెక్స్ సూచీలు..!

దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాలతో ముగిశాయి. బీఎస్‌ఈ ఇండెక్స్ సెన్సెక్స్ ట్రేడింగ్ ముగిసే సమయానికి 236.18 పాయింట్లు (0.29 శాతం) నష్టంతో 81,289.96 పాయింట్ల వద్ద స్థిర పడింది. అంతర్గత ట్రేడింగ్‌లో 81,211.64 పాయింట్ల అత్యంత కనిష్ట స్థాయి నుంచి 81,680.97 పాయింట్ల గరిష్టం మధ్య తచ్చాడింది. బీఎస్‌ఈ-30లో 18 స్టాక్స్ పతనాలతోనే ముగిశాయి. మరోవైపు ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 93.10 పాయింట్లు (0.38శాతం)నష్టంతో 24,548.70 పాయింట్ల వద్ద ముగిసింది. ఇంట్రాడే ట్రేడింగ్‌లో 24,675.25 పాయింట్ల నుంచి 24,527.95 పాయింట్ల మధ్య తచ్చాడింది. బ్రాడర్ మార్కెట్లలో నిఫ్టీ మిడ్ క్యాప్ -100 0.46 శాతం, నిఫ్టీ స్మాల్ క్యాప్-100 0.9 శాతం నష్టపోయాయి.

ఎన్ఎస్ఈ-50లో 35 స్టాక్స్ నష్టాలతో ముగిశాయి. ఎన్టీపీసీ, హిందూస్థాన్ యూనీ లివర్, కోల్ ఇండియా, హీరో మోటో కార్ప్, బీపీసీఎల్ తదితర స్టాక్స్ 2.63 శాతం వరకూ నష్టపోయాయి. మరోవైపు అదానీ ఎంటర్ ప్రైజెస్, భారతీ ఎయిర్ టెల్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, టెక్ మహీంద్రా, అదానీ పోర్ట్స్ స్టాక్స్ 1.90 శాతం వరకూ లాభ పడ్డాయి. నిఫ్టీ ఐటీ, నిఫ్టీ మెటల్ ఇండెక్సులు 0.77 శాతం వరకూ



లాభాలతో ముగిశాయి. నిఫ్టీ ఎఫ్ఎంసీజీ 1.09 శాతం నష్టపోగా, వాటిలో హిందూస్థాన్ యూనీ లివర్, గోద్రేజ్ ప్రాపర్టీస్, కోల్గేట్ పామోలివ్ స్టాక్స్ పతనం అయ్యాయి. ఫారెక్స్ మార్కెట్లో అమెరికా డాలర్ పై రూపాయి మారకం విలువ 84.87 పాయింట్ల వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 73.68 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతున్నది. మరోవైపు, ఔన్స్ బంగారం 2747 డాలర్ల వద్ద కొనసాగుతున్నది.

అంతకు ముందు మధ్యాహ్నం మూడు గంటల సమయానికి బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 297.52 పాయింట్లు (0.36శాతం) నష్టపోయి 81,228.62 పాయింట్ల వద్ద స్థిర పడింది. మరోవైపు ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 110.70 పాయింట్లు (0.45 శాతం) పాయింట్ల పతనంతో 24,531.10 పాయింట్ల వద్ద ముగిసింది. బీఎస్ఈ-30లో సగానికి పైగా స్టాక్స్ నష్టాలతో ముగిశాయి. ఎన్టీపీసీ 2.61 శాతం, హిందూస్థాన్ యూనీ లివర్, లార్సెన్ అండ్ టర్బో, టాటా మోటార్స్, మారుతి సుజుకి ఇండియా తదితర స్టాక్స్ నష్టాలతో ముగిశాయి. మరోవైపు అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ 2.21 శాతం, ఇండస్‌ఇండ్ బ్యాంక్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, భారతీ ఎయిర్‌టెల్ స్టాక్స్ లాభ పడ్డాయి. ఇక ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ-50లో సుమారు 34 స్టాక్స్ నష్టాల్లోనే సాగాయి. ఎన్టీపీసీ, హిందూస్థాన్ యూనీ లివర్ 2.41 శాతం చొప్పున, హీరో మోటో కార్ప్, టాటా కన్జూమర్ ప్రొడక్ట్స్, లార్సెన్ అండ్ టర్బో స్టాక్స్ నష్టాల్లో ముగిశాయి.

ఐటీ, మెటల్ ఇండెక్సులు మినహా అన్ని స్టాక్స్ నష్టాలతోనే సరిపెట్టుకున్నాయి. ఐటీ ఇండెక్స్ 1.05 శాతం, మెటల్ ఇండెక్స్ 0.36 శాతం లాభ పడ్డాయి. మీడియా ఇండెక్స్ గరిష్టంగా 1.84 శాతం, ఎఫ్ఎంసీజీ 0.95, ఆటో 0.80, పీఎస్‌యూ బ్యాంకు 0.69 శాతం, ఆయిల్ అండ్ గ్యాస్ 0.62 శాతం నష్టాలతో ముగిశాయి. గురువారం సాయంత్రం వెలువడే నవంబర్ రిటైల్ ద్రవ్యోల్బణంపైనే ఇన్వెస్టర్ల దృష్టి కేంద్రీకరించారు. గురువారం ఉదయం నుంచి స్టాక్ మార్కెట్ల ఇండెక్సులు ఫ్లాట్‌గా ట్రేడింగ్ అయ్యాయి. తర్వాత అంతర్జాతీయంగా వచ్చిన మిశ్రమ సంకేతాలకు అనుగుణంగా లాభాల్లోకి మళ్లాయి .

**సాంకేతిక లోపంతో చాట్‌జీపీటీ సేవల్లో**
## అంతరాయం.. ఇబ్బందుల్లో యూజర్లు..!




ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) బేస్డ్ చాట్‌బోట్ చాట్‌జీపీటీ సేవల్లో అంతరాయం ఏర్పడింది. ఫలితంగా లక్షలాది మంది యూజర్లు చాట్‌జీపీటీ సేవలు లభించక పోవడంతో ఇబ్బందుల పాలవుతున్నారు. దీనిపై యూజర్లకు 'ఎక్స్ (మాజీ ట్విటర్)' వేదికగా క్షమాపణ చెప్పిన ఓపెన్ ఏఐ.. సమస్య గుర్తించామని, దాని పరిష్కారానికి ప్రయత్నిస్తున్నామని తెలిపింది. త్వరలోనే చాట్‌జీపీటీ గ్లోబల్ ఔటేజ్‌పై అప్‌డేట్ ఇస్తామని పేర్కొంది. స్థానిక కాలమానం ప్రకారం గురువారం తెల్లవారు జాము నుంచి చాట్‌జీపీటీ సేవల్లో అంతరాయం ఏర్పడింది. చాట్‌జీపీటీతోపాటు సంస్థకు చెందిన ఏపీఐ, సోరా సేవల్లో ఈ సమస్య తలెత్తిందని ఓపెన్ ఏఐ తెలిపింది. అయితే, ఎప్పటిలోగా సమస్య పరిష్కారం అవుతుందో వెల్లడించలేదు. దీనివల్ల ఓపెన్ ఏఐ చాట్‌జీపీటీపై ఆధార పడిన సంస్థల కార్యకలాపాలపై ప్రభావం పడుతుందని చెబుతున్నారు. 2022 చివర్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారంగా పని చేసే చాట్‌జీపీటీని ఓపెన్ ఏఐ అందుబాటులోకి తెచ్చింది. ఈ చాట్‌బోట్ సాయంతో యూజర్లు తమకు అవసరమైన ఖచ్చితమైన సమాచారాన్ని సెకన్లలోనే అందుకోవచ్చు. కాగా, బుధవారం రాత్రి మెసేజింగ్ యాప్ వాట్సాప్‌తోపాటు ఇన్ స్టాగ్రామ్, ఫేస్ బుక్ సేవల్లో అంతరాయం నెలకొంది. సాంకేతిక లోపం వల్ల యూజర్లు తమ యాప్స్ సేవలు ఉపయోగించుకోలేదని మెటా పేర్కొంది. సాధ్యమైనంత త్వరగా సేవలు పునరుద్ధరించడానికి ప్రయత్నిస్తున్నామని వివరించింది.

# భారత్ మార్కెట్లోకి టయోటా కమ్రీ.. మైలేజీ ఇలా..
## రూ.48 లక్షల నుంచి షురూ..!

**ప్రముఖ కార్ల తయారీ సంస్థ టయోటా కిర్లోస్కర్ తన సెడాన్ మోడల్ కారు కమ్రీ అప్ డేటెడ్ వర్షన్ ను భారత్ మార్కెట్లోకి తీసుకొచ్చింది. దీని ధర రూ.48 లక్షల నుంచి ప్రారంభం అవుతుంది. సేఫ్టీతోపాటు అదనపు ఫీచర్లు, న్యూ ఇంటీరియర్ లే ఔట్, ఆల్ న్యూ డిజైన్లు ఉన్నాయి. గత మోడల్ కమ్రీ (%ఝుఎతీఎ%) కారు కంటే మైలేజీ ఎక్కువ కావడంతోపాటు ధర కూడా 1.83 లక్షలు ఎక్కువ. ఆసక్తిగల కస్టమర్లు తమకు సమీప డీలర్ వద్ద గానీ, టయోటా ఆన్ లైన్ లోగా ప్రీ బుకింగ్స్ నమోదు చేసుకోవాలని సూచించింది. తక్షణం కార్ల డెలివరీ ప్రారంభం కానున్నట్లు టయోటా కిర్లోస్కర్ తెలిపింది.**

న్యూ టయోటా కమ్రీ 9-జనరేషన్ కారు టీఎన్జీఏ-కే ప్లాట్‌ఫామ్‌పై రూపుదిద్దుకున్నది. లెక్సస్, అల్ ఫార్డ్, స్లెన్నా, వెంజా, లెక్సస్ ఈఎస్, లెక్సస్ ఆర్ఎక్స్ తదితర మోడల్ కార్ల స్ఫూర్తితో డిజైన్ చేశారు టయోటా న్యూ కమ్రీ కారు. ఫిఫ్త్ జనరేషన్ హైబ్రీడ్ సిస్టమ్ (టీహెచ్ఎస్ -5)తోపాటు 2.5 లీటర్ల పెట్రోల్ ఇంజిన్ ఉంటుంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 230 హెచ్పీ పవర్ వెలువరించడంతోపాటు లీటర్ పెట్రోల్ మీద 25 కి.మీ మైలేజీ ఇస్తుంది. ఈ-సీవీటీ గేర్ బాక్స్‌తోనూ వస్తుందీ కారు.

న్యూ టయోటా కమ్రీ 9-జనరేషన్ కారు ఫ్రంట్‌లో న్యూ హెడ్ ల్యాంప్ డిజైన్ ఇంటిగ్రేటెడ్ విత్ బ్లాక్ ఎలిమెంట్, హనీ కాంబ్ ప్యాటర్న్ గ్రిల్లె, మోర్ స్లోప్డ్ రూఫ్ లైన్స్, రీడిజైన్డ్ టెయిల్ ల్యాంప్స్, రేర్ బంపర్ ఉంటాయి. ఇంటీరియర్‌గా 7.0 అంగుళాల డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, ఫ్లోటింగ్ 12.3 అంగుళాల టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్, నైన్ స్పీకర్ జేబీఎల్ ఆడియో సిస్టమ్, వెంటిలేటెడ్ సీట్స్, 360 డిగ్రీ కెమెరా, వైర్ లెస్ ఆపిల్ కార్ ప్లే, ఆండ్రాయిడ్ ఆటో, హెచ్‌యూడీ డిస్ ప్లే, త్రీ జోన్ క్లైమేట్ కంట్రోల్, 10-వే




పవర్డ్ ఫ్రంట్ సీట్స్ విత్ హీటెడ్ అండ్ వెంటిలేటెడ్ ఫంక్షన్, ఎలక్ట్రిక్ సన్ రూఫ్ తదితర ఫీచర్లు ఉన్నాయి.

టయోటా కమ్రీ 9-జనరేషన్ కారులో సేఫ్టీ సెన్స్ 3.0 అడాస్ సూట్, ప్రీ కొల్లిషన్ అసిస్ట్ విత్ పెడెస్ట్రియన్ డిటెక్షన్, అడాప్టివ్ క్రూయిజ్ కంట్రోల్, లేన్ కీప్ అసిస్ట్, రోడ్ సైన్ రికగ్నిషన్, ఆటోమేటిక్ హై బీమ్, 9-ఎయిర్ బ్యాగ్స్ తోపాటు ఫ్రంట్ అండ్ బ్యాక్ పార్కింగ్ సెన్సర్లు, 360-డిగ్రీ కెమెరా ఉంటాయి. స్కోడా సూపర్బ్ మోడల్ కారుతోపాటు ఆడి ఏ4, మెర్సిడెజ్ సీ-క్లాస్, బీఎండబ్ల్యూ3 సిరీస్ గ్రాన్ లిమోసిన్ కార్లతో టయోటా కమ్రీ 9- జనరేషన్ కారు పోటీ పడుతుంది.

# 14న 'కామన్ డైట్ లాంచ్'కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- పిల్లల తల్లిదండ్రులను కామన్ డైట్ లాంచ్ కార్యక్రమానికి ఆహ్వానించాలి
- పౌష్టికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలి
- కామన్ డైట్ మెనూ అమలు పై సంబంధిత అధికారులతో సమీక్ష
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




**పెద్దపల్లి, డిసెంబర్ 12 (నినాదం న్యూస్ )**
డిసెంబర్ 14న కామన్ డైట్ లాంచ్ కార్యక్రమానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవి, మాడల్ స్కూల్స్, ఆశ్రమ పాఠశాలల్లో కామన్ డైట్ మెనూ అమలు పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ. హర్ష మాట్లాడుతూ, డిసెంబర్ 14 న ప్రభుత్వ ఆదేశాల మేరకు కామన్ మెనూ కార్యక్రమం లంచ్ ఉంటుందని,విద్యార్థులకు కామన్ డైట్ ప్లాన్ డిసెంబర్ 14 నుంచి అమలులోకి వస్తుందని అన్నారు.కామన్ డైట్ ప్లాన్ పై విస్తృతంగా ప్రచారం కల్పించాలని, పిల్లల తల్లిదండ్రులను ఆహ్వానించి లంచ్ కార్యక్రమం చేయాలని కలెక్టర్ సూచించారు.ప్రతి హాస్టల్ లో ఒకే రకమైన ఆహారం విద్యార్థులకు అందించడం జరుగుతుందని అన్నారు.కిచెన్,డైనింగ్ ఏరియా నిర్వహణ మెరుగు పరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. డిసెంబర్ 14న ఉదయం 11 గంటలకు వి.ఐ.పి.రెసిడెన్షియల్ పాఠశాలలకు చేరుకుంటారని,11 నుంచి 12 గంటల వరకు పాఠశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తారని,12 నుంచి 12.30 గంటల వరకు పిల్లలతో ఇంటరాక్షన్,సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.అనంతరం కామన్ డైట్ ప్లాన్ సంబంధించిన బ్యానర్ ముఖ్య అతిథి చే ఆవిష్కరించి ప్రసంగిస్తారని, అనంతరం 1 గంటలకు ముఖ్య అతిథి,పిల్లలు పిల్లలు తల్లి దండ్రులతో పాటు భోజనం చేస్తారని కలెక్టర్ తెలిపారు.శనివారం కామన్ డైట్ లంచ్ కార్యక్రమం ఉన్నందున ఆరోజు నాన్ వెజ్ ఆదివారం మెనూ తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. గతంలో ఉన్న డైట్ చార్జీలు 8 సంవత్సరాల తర్వాత 40 శాతం ప్రస్తుత ప్రభుత్వం పెంచిందని, కాస్మెటిక్ చార్జీలను 16 సంవత్సరాల తర్వాత 200 శాతం పెంచినట్లు, పాఠశాలలో చదివి విద్యార్థుల ఎదుగుదల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం అత్యంత శ్రద్ధ వహిస్తుందని పేర్కొన్నారు.యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం గురించి తల్లిదండ్రులకు కామన్ డైట్ లంచ్ సందర్భంగా తెలియజేయాలని అన్నారు.రాష్ట్రం మొత్తం మీద ఒకే డైట్ ప్లాన్ అమలు అవుతుందని, పిల్లలకు పౌష్టికరమైన రుచికరమైన ఆహారం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పాఠశాలలకు సరుకులు ఏ విధంగా వస్తున్నాయి కిచెన్ లో ఏ విధంగా భద్రపరచాలి,విద్యార్థులకు రుచికరమైన ఆహారం తీసుకోవాల్సిన చర్యలు అంశాల పై సిబ్బందికి అవసరమైన శిక్షణ అందిస్తున్నామని కలెక్టర్ సూచించారు.కిచెన్,డైనింగ్ ఏరియా లను శుభ్రం చేయాలని,ఆ ప్రాంతాలను ఎప్పుడు శుభ్రంగా ఉంచుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలు పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జె రంగారెడ్డి,జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## 17న జాబ్ మేళా

### -జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు

**పెద్దపల్లి, డిసెంబర్ 12 (నినాదం న్యూస్):**
జిల్లాలోని నిరుద్యోగ యువకులకు హైదరాబాద్ లోని మెడ్ ప్లస్ లో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 17న మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రూమ్ నం.225 నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.మెడ్ ప్లస్ సంస్థలో 20 ఫార్మసిస్ట్,30 కష్టం సేల్స్ అసోసియేట్,50 జూనియర్ అసిస్టెంట్,15 ఆడిట్ అసిస్టెంట్ పోస్ట్ లు ఖాళీలు ఉన్నాయని,సేల్స్ ఫార్మసిస్ట్ పోస్టులకు డిప్లొమా,డిగ్రీ ఇన్ ఫార్మసీ, జూనియర్ అసిస్టెంట్,కస్టమర్ సేల్స్ అసోసియేట్, ఆడిట్ అసిస్టెంట్లకు 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు ఫార్మసిస్టులకు,ఆడిట్ అసిస్టెంట్,పెళ్ళి కాని వారు18 నుంచి 30 సం,లోపు,జూనియర్ అసిస్టెంట్, కస్టమర్ సేల్స్ అసోసియేట్లకు 18 నుంచి 28 లోపు ఉండాలని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు డిసెంబర్ 17 నఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో సమీకృత జిల్లా కలెక్టరేట్ కు వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని,మరిన్ని వివరాలకు 9392310323,8985336947, 8121262441 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ఆ ప్రకటనలో తెలిపారు.

## ముగిసిన సీఎం కప్ ఆటల పోటీలు

**ధర్మారం డిసెంబర్ 12 ( నినాదం న్యూస్) :**

మండలంలో సీఎం కప్పు ఆటల పోటీలు బుధవారం గురువారం నిర్వహించగా వివిధ గ్రామాల నుండి విద్యార్థిని విద్యార్థులు వివిధ విభాగాలలో ఆటల పోటీలల్లో పాల్గొన్నారు. బాలుర కబడ్డీ విభాగంలో ప్రథమ బహుమతి లంబడి తండా (బి )గ్రామం గెలుచుకోగా దొంగ తుర్తి ద్వితీయ స్థానంలో నిలిచింది. కోకో లో నంది మేడారం ప్రథమ బహుమతి గెలుచుకోగా లంబడి తండ(బీ) స్థానంలో నిలిచింది. వాలీబాల్ విభాగంలో కమ్మరిఖాన్పేట్ ప్రథమ బహుమతి నంది మేడారం ద్వితీయ బహుమతి. బాలికల విభాగంలో కబడ్డీ ప్రథమ బహుమతి నంది మేడారం ద్వితీయ బహుమతి మల్లాపూర్ కోకో నంది మేడారం పదవి బహుమతి బహుమతి మల్లాపూర్ వాలీబాల్ విభాగంలో మల్లాపూర్ ప్రథమ బహుమతి ,కమ్మరి కాన్ పెట్ ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. ఆటలలో గెలుపొందిన జట్లకు ఏఎంసీ చైర్మన్ రూపుల నాయక్ వైస్ చైర్మన్ అరిగ లింగయ్య బహుమతులను ప్రదానం చేశారు ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ వీర బుచ్చయ్య, మండల డెవలప్మెంట్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ తహసిల్దార్ ఆరిపోద్దీన్ , మండల విద్యాధికారి పి ఛాయాదేవి,ఎంపిఓ రమేష్, ప్రిన్సిపాల్ విద్యాసాగర్ వ్యాయామ ఉపాధ్యాయులు ఎన్ శ్రీనివాస్ సౌజన్య గట్టయ్య శ్రీధర్ పాల్గొన్నారు.

## జూలపల్లి పోలీసుల పనితీరు బేష్

- జూలపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ
- రిసెప్షన్ రికార్డ్స్,స్టేషన్ పరిసరాలు పరిశీలన
- పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్

**పెద్దపల్లి రూరల్,డిసెంబర్ 12 (నినాదం న్యూస్):**

రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ పెద్దపల్లి సబ్ డివిజన్ పరిధిలోని జూలపల్లి పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ పెద్దపల్లి డీసీపీ చేతనతో కలిసి గురువారం సందర్శించారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న సీ.పీ. ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.రిసెప్షన్ సందర్శించి రికార్డు లు పరిశీలించారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పిర్యాదు ల విషయం లో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు.పోలీస్ స్టేషన్ రికార్డ్స్, పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు,వారు చేస్తున్న విధులు,పని తీరు అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ పరిధి బౌగోలిక పరిస్థితులు,ఈ ప్రాంతంలో ఉన్న మావోయిస్టుల, కుటుంబ సభ్యుల వివరాలు,ఇక్కడ ఉండే ప్రజల గురించి,గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయని వివరాలు ఎస్ఐ ని అడిగి తెలుసుకున్నారు.ట్రైనింగ్ పూర్తి చేసుకొని కొత్తగా వచ్చిన పోలీసు కానిస్టేబుల్ లను తక్కువ ఫోర్స్ ఉన్న పోలీస్ స్టేషన్ లకు పోస్టింగ్ ఇవ్వడం జరిగింది.పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి లా అండ్ ఆర్డర్,పొలిటికల్ సమస్యలు లేవు, నేరాలు కూడా గతం లో కంటే తగ్గడం జరిగిందన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి గ్రామాలలోని ప్రజల సమస్యలు, పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించడం జరుగుతుందని అన్నారు.అదేవిదంగా ప్రజల తో మంచి సత్సంబంధాలు ఏర్పరచుకుని ప్రతిష్ట మైన ఇన్ఫర్మేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. అధికారులు మరియు సిబ్బంది ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకుని శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూసుకోవాలని,స్టేషన్ రికార్డ్స్ ను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని, అక్రమ రవాణా పై పూర్తి నిఘా ఉంచి నియంత్రించాలని,విజిబుల్ పోలీసింగ్ ను పెంచాలని సూచించారు.పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ , సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, ఎస్ఐ నరేష్ ఉన్నారు.

## జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలి

### -ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్

**జమ్మికుంట, డిసెంబర్ 12 (నినాదం న్యూస్):**

ఎస్ఎఫ్ఐ జమ్మికుంట మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేసి అనంతరం విద్యార్థులతో కళాశాల కమిటీ ఎన్నుకోవడం జరిగిందని శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డప్పుడు విద్యార్థులకు మధ్యాహ్న భోజనము అమలు చేస్తా అని చెప్పి ఇంతవరకు కూడా దానిపైన ఎలాంటి ఊసే లేకుండా పోయిందని ఆయన అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జూనియర్ కళాశాల విద్యార్థులకు రావలసిన స్కాలర్షిప్లు దాదాపు పెండింగ్లో ఉన్న పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా ఉందని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ప్రభుత్వ కళాశాల లో చదువుతున్న విద్యార్థులకు ఫ్రీ బస్ పాస్ లు అందజేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నూతనంగా కళాశాల అధ్యక్ష కార్యదర్శులు గా అంజి, రాకేష్, ఉపాధ్యక్షులు అజయ్, రం చరణ్, సహాయ కార్యదర్శి శౌర్య తేజ, వివేక్ సభ్యులు చరణ్ పవన్, వినయ్, కలీం, శ్రీహిత్ పాల్గొన్నారు.

## జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా ఉపాధ్యక్షులుగా లత రెడ్డి

**జమ్మికుంట, డిసెంబర్ 12 (నినాదం న్యూస్):**

పేద ప్రజల సమస్యల పరిష్కారమే ద్యేయంగా లీగల్ ప్రొసీజర్ తో బలమైన ప్రోటోకాల్ సిస్టంతో ఏర్పాటైన జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా కమిటీ ఉపాధ్యక్షురాలుగా హుజురాబాద్ కి చెందిన పులుగు లత రెడ్డి ని నియమిస్తూ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఇమ్మడి ప్రణయ్ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలని అన్నారు. రాష్ట్ర కమిటి సభ్యులు విలాసాగరం పృధ్విరాజ్ ఎం.డి హబీబ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలుగా నియామకమైన పులుగు లత రెడ్డి మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని తెలుపుతూ తనకు ఈ పదవి రావడానికి కృషిచేసిన కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఇమ్మడి ప్రణయ్, కందుగుల మాజీ వార్డ్ మెంబర్ కాట్కూరి నాగరాజు కు కృతజ్ఞతలు తెలిపారు.

## కెరీర్ గైడెన్స్ పై విద్యార్థులకు అవగాహన

**మంథని టౌన్ డిసెంబర్ 12 (నినాదం న్యూస్ ) :**

మంథని పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో గురువారం ఇండియ లిటరసీ ప్రాజెక్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై కెరీర్ గైడ్ కోట కిషోర్ బాబు విద్యార్థులకు పదవ తరగతి తరువాత వివిధ కోర్సులు,విద్య అవకాశాలవంటి,పలు అంశాలు పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పాఠశాలప్రధానోపాధ్యాయురాలు ఎస్ .సుమలత మాట్లాడుతూ విద్యార్థుల జీవితాల్లోపదవ తరగతి తరువాత వేసే అడుగు చాలా కీలకమైనదని దాదాపు భవిష్యత్ మొత్తం ఇక్కడే నిర్ణయం అవుతుందనిఆమె అన్నారు.రోజురోజుకీ పోటీ తీవ్రమవుతున్న ప్రస్తుత ప్రపంచంలో ఏం చదవాలి, ఏం చేయాలి ,ఏ కోర్సులో చేరితే ఏమవుతుంది,ఏ ఉద్యోగాలకు డిమాండ్ ఉంది పదవ తరగతి తర్వాత చేయడానికి ఉద్యోగాలు ఏమైనా ఉన్నాయా ఇలా రకరకాల ప్రశ్నలు అందరినీ వేధిస్తూ ఉంటాయని తెలిపారు. అందుకే అందుబాటులో ఉన్న అనేక అవకాశాలపై అవగాహన కల్పించి సరైన నిర్ణయం టెన్త్ తర్వాత ఏం చేయాలి అనే సందేహంతో ఉన్న ప్రతి విద్యార్థి కి ఒక దిశ నిర్దేశం చేసేలా విద్యార్థులకు వివిధ కోర్సుల గురించి తెలియ చేయడమే కాకుండా విద్యార్థులకు ఎప్పుడు అందుబాటు ఉండేందుకు డిజిటల్ రిసోర్స్ అయిన చాట్ బొట్ నంబర్,హెల్ప్ లైన్ నంబర్ , వెబ్సైట్ ఉపయోగించి కెరీర్ పై మరింత అవగాహన పెంచుకోవడానికి ఈ ప్రోగ్రాం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఇండియా లిటరసీ ప్రాజెక్టు వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలోఉపాద్యాయులు గీట్ల భరత్ రెడ్డి, పరంజ్యోతి,పోచయ్య,కుమార్ , విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## వకీల్ పల్లి గనిలో మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యుల సమావేశం

- లక్ష్య సాధనకు రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలి
- ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ బి.వెంకటయ్య



**8 ఇంక్లైన్ కాలనీ,డిసెంబర్ 12,నినాదం న్యూస్:**
సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం ఐఆర్ఎస్ యొక్క ఆదేశాలతో ఈ నెల 10 వ తేదీ నుండి 14 వ తేదీ వరకు మల్టీ డిపార్ట్మెంటల్ టీం సభ్యులు అన్నీ గనులలో కంపెనీ యొక్క స్థితి గతులను గురించి, ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలు తెలియజేస్తూ ఉద్యోగుల అభిప్రాయాలు తెలుసుకొనుటకు ఏర్పాటు చేసిన కార్యక్రమములో బాగంగా ఈ రోజు వకీల్ పల్లి గని లో మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ బి.వెంకటయ్య ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సమావేశములో 2024-25 సంవత్సరంలో కంపెనీ ఉత్పత్తి, ఉత్పాదకత మరియు బొగ్గు రవాణా. 2025-26 సంవత్సరంలో కంపెనీ లక్ష్యాలు, భూగర్భగనుల యంత్రముల వినియోగం, ఉపరితల గనుల భారీ - యంత్రముల వినియోగం, సింగరేణి సంస్థలో అమలుచేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, కంపెనీ భవిష్యత్ ప్రణాళికలు మరియు ముందున్న సవాళ్లు, కంపెనీ లక్ష్యాలను సాధించడానికి మనమేం చేయాలి? తదితర అంశాలపైన మల్టీ డిపార్ట్మెంటల్ టీం సభ్యులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఉద్యోగులకు వివరించి ఉద్యోగుల నుండి వారి అభిప్రాయాలు, సూచనలు సలహాలు తీసుకొవడం జరిగింది. మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యులకు ఉద్యోగుల విలువైన సూచనలు సలహాలను పరిగణలోనికి తీసుకొని సంస్థ అభివృద్ధికి నిర్దేశించిన లక్ష్యాల సాధనకు అంకితభావంతో సమిష్టి కృషితో నాణ్యత ఉత్పత్తి ఉత్పాదకతలను పెంచుకుంటూ సంస్థను ముందుకు తీసుకు ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ బి.వెంకటయ్య సూచించారు. ఉత్తమంగా పని చేసిన ఉద్యోగులకు బహుమతులను అందజేశారు. అనంతరం వారు రక్షణ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యులు ఏరియా ఇంజినీర్ నరసింహారావ్, ఎస్ఓ టు జీఎం ఏ.రాముడు, డిజిఎం (పర్సనల్) అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజిఎం (ఐఈ) మురళీకృష్ణ, ఫైనాన్స్ అధికారి తిరుపతి రెడ్డి, వకీల్ పల్లి ప్రాజెక్ట్ అధికారి ఏ.నెహ్రూ, గని మేనేజర్ రవి కిరణ్, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, గని రక్షణ అధికారి రామ్ కుమార్, డివైపిఎం శ్యామ్ ప్రసాద్ మరియు వకీల్ పల్లి గని ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## 17న జరిగే ధర్మాగ్రహ దీక్షకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో రావాలి

**పెద్దపల్లి,డిసెంబర్ 12(నినాదం న్యూస్):**


పెండింగ్లో ఉన్న 4 డీఏలు,పీఆర్సీ వెంటనే ప్రకటించాలని,పెండింగ్ బిల్లులన్ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 17 న తపస్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద చేపట్టనున్న ధర్మాగ్రహ దీక్ష కు అధిక సంఖ్యలో తరలిరావాలని తపస్ పెద్దపల్లిజిల్లా అధ్యక్షులు ముస్కుల సునీల్ రెడ్డి పిలుపునిచ్చారు.రాష్ట్ర స్థాయి ధర్నా, దర్మాగ్రహ దీక్ష కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను జిల్లా కేంద్రంలోని ఎం ఆర్ సి ఆవరణలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం లో అయినా మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పెండింగ్ బిల్లుల సమస్యలన్ని పరిష్కారమవుతా యని ఆశించామని, కానీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం పూర్తయినా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నందున తపస్ ఆధ్వర్యంలో ఉద్యమ కార్యచరణ రూపొందించి, దశల వారిగా పాఠశాలల్లో నల్లబ్యాడ్జీలతో నిరసన,మండల స్థాయిలో తహసీల్దార్లకు వినతిపత్రం సమర్పణ,జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ల వద్ద ధర్నా లు నిర్వహించామన్నారు. అయిన ప్రభుత్వం సమస్యలు పరిష్కరించలేదని, ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా డిసెంబర్ 17 న ఇందిరాపార్క్ వద్ద వేల మంది ఉపాధ్యాయులతో ధర్మాగ్రహ దీక్ష చేపడుతున్నామని తెలిపారు.ఈ దీక్షకు జిల్లానుంచి పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు హాజరు కావాలని పిలుపునిచ్చారు. జీవో 317 సమస్యపై పాత జీవోలు ఇచ్చి నిరాశపరిచారని, అశాస్త్రీయమైన జీవో 317 ను రద్దు చేసి స్థానికతకు ప్రాధాన్యత ఇవ్వాలని, జోనల్ వ్యవస్థను పునః సమీక్షించి ఉపాధ్యాయ పోస్టులను జోనల్ పోస్టులుగా మార్చాలని అన్నారు. న్యాయమైన సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు ఎలగం కనుకయ్య, జిల్లా అదనపు ప్రదాన కార్యదర్శి వెంకటేశ్వర్లు,జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు సతీశ్ బాబు, జిల్లా సంఘటన కార్యదర్శి శెంద్రశేఖర్, జిల్లా మహిళా ప్రముఖ సుమిత్ర, జిల్లా కార్యదర్శి ఐలయ్య వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అనిల్ ప్రసాద్, వీరస్వామి,గణేష్,రాజేందర్,సంతోష్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు రజిత,లక్ష్మీ,స్రవంతి, శ్రీలత, రజిత,మల్లిఖార్జున్,నర్సింగం, శ్రీధర్ రెడ్డి,జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏబూషి రామస్వామి మరణం బాధాకరం

**జమ్మికుంట, డిసెంబర్ 12 (నినాదం న్యూస్) :**

జమ్మికుంట మాజీ ఎంపీపీ విద్యోదయ స్కూల్స్ వ్యవస్థాపకుడు యేబుషి రామస్వామి మృతి బాధాకరమని జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ అన్నారు. గురువారం రామస్వామి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న జడ్పిటిసి మాట్లాడుతూ, రాజకీయ నాయకుడిగా విద్యాసంస్థల యజమానిగా ఎంతోమందికి సుపరిచితుడైన రామస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని ఆయన అన్నారు. ఆయన లేని లోటు ఎవరు తీర్చలేరని రామస్వామి భౌతికంగా మన మధ్య లేనప్పటికీ ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు శ్యామ్ తెలిపారు. అనంతరం ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించి రామస్వామి కుమారుడు కౌశిక్ ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సదానందం వినోద్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రణవ్ పి ఆర్ ఓ రవీందర్ జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, డిసెంబర్ 12 (నినాదం న్యూస్) :**
కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ వ్యక్తిగత సహాయకులు ఒల్లాల రవీందర్ గౌడ్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు జమ్మికుంటలో లో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ మండల అధ్యక్షుడు కొల్లూరి కిరణ్ ఆధ్వర్యంలో రవీందర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతినిత్యం ప్రజలకు కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు అందుబాటులో ఉంటూ ప్రణవ్ బాబు కార్యక్రమాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ మీడియాకు ప్రణవ్ బాబుకు వారధిలా పని చేస్తున్న రవీందర్ జన్మదిన వేడుకలను నిర్వహించడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని వారు ఈ సందర్భంగా ఆకాంక్షించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రణవ్ బాబు వ్యక్తిగత సహాయకులు మధుకర్ రెడ్డి, నాయకులు కిరణ్ రెడ్డి, మాసాల శ్రీనివాస్ రాకేష్ మైనార్టీ నాయకులు ఎండి అఫ్సర్ పాల్గొన్నారు

## పార్టీలో బూత్ కమిటీల పాత్ర కీలకం

### -బిజెపి ఎన్నికల అధికారి రంగు భాస్కరాచారి



**జమ్మికుంట, డిసెంబర్ 12 (నినాదం న్యూస్):**
ఇల్లందకుంట మండల కేంద్రంలోని కనగర్తి గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కర చారి పర్యవేక్షణలో 239 బూత్ నుండి ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి,240 నుండి బండి సాంబరాజు ను ఆయా బూత్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎన్నికల పర్యవేక్షకులు రంగు భాస్కరాచారి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి సాంబరాజు మాట్లాడుతూ సంస్థగతంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ రంగు భాస్కరాచారి, కొత్త శ్రీనివాస్ మట్ట పవన్ రెడ్డి మట్ట బాల్ రెడ్డి బండిరాజు రామాంచ సంపత్ దురిశెట్టి ఓంకార్ కిరణ్ మల్లయ్య సతీష్ రాజమహేందర్ రంజిత్ సంపత్ సదానందం శంకర్ ప్రదీప్ సందీప్ తదితరులు పాల్గొన్నారు

## జాతీయ విపత్తులపై ప్రజలకు అవగాహన



**మంథని టౌన్ డిసెంబర్ 12 (నినాదం న్యూస్ ):**
పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయా శ్రీహర్ష ఆదేశాల మేరకు గురువారం మంథని మున్సిపల్ పరిధిలోని 4వ వార్డు లైన్ గడ్డలో జాతీయ విపత్తుల పై నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్డిఆర్ఎఫ్)ఆధ్వర్యంలోకమ్యూనిటీ అవేర్నెస్ ప్రోగ్రాంను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకృతి వైపరీత్యాలకు సంబంధించిన వరదలు, భూకంపాలు వచ్చినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలు అలాగే పాము కాటు, తేలు కుట్టడం లాంటి ప్రమాదాలు జరిగినప్పుడు చేయవలసిన ప్రథమ చికిత్సల గురించి లైన్ గడ్డ ప్రజలకు అవగాహన కల్పించారు.ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ సురేష్ రెడ్డి, వైస్ ఛైర్మెన్ శ్రీపతి బానయ్య ,కమిషనర్ ఎన్ .మనోహర్, ఆర్డీవో కె. సురేష్ , ఎం ఆర్ వో పాల్గొన్నారు

# ప్రభుత్వ నూతన డైట్ కార్యక్రమాన్ని పండగల నిర్వహించాలి

**వసతి గృహాల్లో ఘనంగా ఏర్పాట్లు చేయాలి - వచ్చే అతిధులకు మంచి భోజనం అందివ్వాలి - జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాలపల్లి డిసెంబర్ 12 (నినాదం న్యూస్) :** ఈ నెల 14వ తేదీన అన్ని సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్, కెజిబివి పాఠశాలల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన డైట్ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.గురువారం క్యాంపు కార్యాలయం నుండి 14వ తేదీన నూతన డైట్ కార్యక్రమం ప్రారంబిం చనున్నందున వసతి గృహల సంక్షేమ అధికారులు, రెసిడెన్షియల్, కెజిబివి పాఠశాలల ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ, కెజిబివి, రెసిడెన్షి యల్ పాఠశాలల విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచిన నేపథ్యంలో ఈ నెల 14వ తేదీన జిల్లాలోని 61 పాఠశాలల్లో నూతన డైట్ కార్యక్రమాన్ని ప్రారంభించాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించి వారి సమక్షంలో వేడుకలను ప్రత్యేకంగా నిర్వహించాలన్నారు. ప్రజా ప్రతినిధులను ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానించాలని సూచించారు. విద్యార్థులకు, వచ్చిన అతిధులకు బగారా రైస్, చికెన్, మిల్ మేకర్, సాంబార్, పెరుగు వంటి ప్రత్యేక వంటకాలతో తయారు చేసిన భోజనం వడ్డించాలని ఆయన స్పష్టం చేశారు. వంట శాలలు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు కార్యక్రమ ప్రత్యేక అధికారులుగా వ్యవహరించాలని సూచించారు. ప్రిన్సిపాల్స్ పిల్లల తల్లి తండ్రులకు సమాచారం ఇచ్చి ఆహ్వానించాలని పేర్కొన్నారు. శాసన సభ్యులు, రాష్ట్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు తదితర ప్రముఖులు వస్తారని లోటు పాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. క్వాలిటీ, క్వాన్టిటి పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారా తల్లులకు వారి పిల్లల ఆహార అలవాట్లపై అవగాహన కల్పించడం, పౌష్టికాహారంపై శ్రద్ధ పెంచడం ప్రధాన ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు. అందుకే ఈ పండుగను పాఠశాలలలోనే కాకుండా విద్యార్థుల కుటుంబ సభ్యులు కూడా సంతోషంగా పాల్గొనేలా నిర్వహించాలని సూచించారు. ఏమి మెనూ ఇస్తున్నామో తల్లితండ్రులకు తెలియాలని, ఆ క్రమంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఈఓ రాజేందర్, ఎస్సీ, బీసీ, ఎస్టీ సంక్షేమ అధికారులు సునీత, శైలజ, పోశంతో పాటు అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, వసతి గృహాలు, రెసిడెన్షియల్, కేజీబీవీ, ప్రత్యేక పాఠశాలల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## సింగరేణిలో మిగిల్చిన

# భూకంప విషాదం

- కొండాపురం భూగర్భ గనిలో భారీ రంధ్రం
- ఎగిసిపడుతున్న వేడి నీరు
- నిలిచిపోయిన బొగ్గు ఉత్పత్తి



**మణుగూరు డిసెంబర్ 12(నినాదం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో ఈ నెల డిసెంబర్ 4 న ఏర్పడిన భూకంపం, సింగరేణి కాలరీస్‌లో భారీ విషాదాన్ని మిగిల్చింది. భూకంప తీవ్రత మూడు సెకండ్లు ఉండటంతో కొండాపురం భూగర్భ గనిలో భారీ రంధ్రం ఏర్పడింది. సంఘటన జరిగిన వారం రోజుల తర్వాత సింగరేణి అధికారులు ఈ ప్రభావాన్ని గుర్తించారు. భారీ రంధ్రం ద్వారా వేడి నీరు పైకి ఎగిసిపడుతుంది. దీంతో కొండాపురం గని నుంచి బొగ్గు ఉత్పత్తికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. పరిస్థితిని అంచనా వేసిన సింగరేణి అధికారులు జువాలజికల్ అధికారులు వేడి నీరు భూగర్భ పొరల నుంచి రావడం, జువాలజిస్ట్ అధికారులు తీవ్రంగా అన్వేషిస్తున్నారు. ఏర్పడిన భారీ రంధ్రం ద్వారా వేడి నీరు 20.60 జిపిఎం గా గుర్తించినట్లు సింగరేణి అధికారులు తెలిపారు. భూకంపం అనంతరం గనిలో పనిచేస్తున్న కార్మికులను ఈ వేడి నీటి ప్రభావం నుంచి సురక్షితంగా కార్మికులను బయటకు రప్పించారు. దీంతో గనిలో ఎటువంటి ప్రమాదం జరగకపోగా సింగరేణి సంస్థకు భారీ నష్టం జరిగినట్టు అధికారులు పేర్కొన్నారు. దీంతో బొగ్గు ఉత్పత్తి పూర్తిగా నిలిచిపోయింది ఇక్కడి నుంచి ప్రతి రోజు 500 టన్నుల బొగ్గు ఉత్పత్తి జరుగుతూ ఉండేదని, ఈ భూకంప విస్ఫోటనానికి బొగ్గు ఉత్పత్తి పూర్తిగా నిలిచిపోయినట్లు అధికారులు ప్రకటించారు. గనిలో అధికారులు ఎమర్జెన్సీ ప్రకటించి భారీ రక్షణ వ్యవస్థల మధ్య గనిలో జువాలజిస్ట్ శాస్త్రవేత్తలు ప్రయోగాలు జరుపుతున్నారు. గనిలో ఏర్పడిన వేడి నీటిని 1800 జిపిఎం నీటిని బయటకు పంపించేశారు. అయినా గనిలో ఇంకా లక్ష గ్యాలర్ నీటి నిల్వ ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. గనిలో భారీ రంధ్రం ద్వారా అత్యధిక ఉష్ణోగ్రత కలిగిన వేడి నీరు

పైకి వెదజల్లడంతో పనులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. భూకంపం అనంతరం భూ పొరల్లో నుంచి వేడినీటి రావడంపై సింగరేణి అధికారుల సమక్షంలో భూగర్భ శాఖ శాస్త్రజ్ఞులను రప్పించి తీవ్రంగా అన్వేషిస్తున్నట్లు సింగరేణి అధికారులు పేర్కొన్నారు.

# ఘనంగా గీతా జయంతి ఉత్సవాలు

## మన గీతను మార్చేది భగవద్గీత : మాదాడి కృష్ణారెడ్డి

**హైదరాబాద్, (నినాదం న్యూస్) :** ప్రముఖ రియల్టర్, సమాజ సేవకులు మాదాడి కృష్ణారెడ్డి గీతా జయంతి సందర్భంగా డిసెం బరు 11వ తేదీ బుధవారం రోజున స్థానిక ఈఎస్ఐ హాస్పిటల్ వద్ద గల విజయలక్ష్మి దేవాలయంలో భగవద్గీత పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవం తుడైన శ్రీకృష్ణుడు చెప్పినటువంటి భగవద్గీత ప్రజలందరికీ ఆచరణ నీయమైనదని, గీతోపదేశం వల్ల సర్వ మానవ సమాన త్వాన్ని, నిశ్చల ధ్యాన విధానాన్ని అనుసరించటం ద్వారా కర్మ ఫల త్యాగ వైభవాన్ని అనుభవించవచ్చునని, అది మనందరి తలరా తలను మార్చి సన్మార్గంలో నడిపిస్తుందని ఆయన అన్నారు. జగద్గురువు అయినటువంటి శ్రీకృష్ణ పరమాత్మ దయవల్ల ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, భగవంతుడు కరుణిస్తే వచ్చే సంవత్సరం కూడా మరింత ఘనంగా గీతా జయంతి ఉత్సవాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.




## మద్యం త్రాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

### ట్రాఫిక్ ఎస్ఐ రవికాంత్



**సుల్తానాబాద్, డిసెంబర్ 12 (నినాదం న్యూస్):** మద్యం త్రాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని ట్రాఫిక్ ఎస్ఐ రవికాంత్ అన్నారు. గురువారం సాయంత్రం పట్టణంలో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని ట్రాఫిక్ సిఐ అనిల్ ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వాహనాలను ఆపి వాహనాల పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, రాంగ్ రూట్‌లో ప్రయాణం నేరమని, వాహనాల కు తప్పనిసరిగా ఇన్సూరెన్స్‌తో పాటు డ్రైవింగ్ లైసెన్స్ కలిగిఉండాలనిఅన్నారు. మద్యం త్రాగి వా హనాలు నడిపితే ఇటీవల కోర్టులో ప్రవేశపెట్టగా జైలు శిక్ష విధించారని ఎస్ఐ పేర్కొన్నారు. వాహ నాలను నడిపేటప్పుడు నెమ్మదిగా వెళ్లాలని అతి వేగంతో ప్రయాణిస్తే ప్రమాదాల బారిన పడి కుటుంబ పరంగా, ఆర్థికపరంగానష్టపోతారని సూచించారు. వాహనాలనుజాగ్రత్తగానడిపి క్షేమంగాగమ్యం చేరాలని వాహనదారులకు ఎస్ఐ సూచించారు. ఎస్సై రవికాంత్ సిబ్బంది సంజీవ్, మహేష్ తదిత రులు ఉన్నారు.



## వివాహబంధంతో ఒక్కటైన కీర్తిసురేశ్ - ఆంథోని తటిల్

నేషనల్ అవార్డ్ విన్నింగ్ బ్యూటీ కీర్తిసురేశ్ -ఆంథోని తటిల్ వివాహబంధంతో ఒక్కటయ్యారు. సౌతిండియా సంప్రదాయ పద్ధతిలో కీర్తిసురేశ్ మెడలో మూడు ముళ్లు వేశాడు ఆంథోని తటిల్. కొత్త జీవితంలోకి అడుగుపెడుతున్న కీర్తిసురేశ్ దంపతులకు కుటుంబసభ్యులు, ఇండస్ట్రీ ప్రముఖులు, స్నేహితులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. సంప్రదాయ వస్త్రధారణలో వధూవరులిద్దరు మెరిసిపోయారు. కొత్త జీవితాన్ని మొదలుపెడుతున్న క్షణాలకు సంబంధించిన ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ.. హ్యాష్‌ట్యాగ్ జత చేసింది కీర్తిసురేశ్. బాలీవుడ్ నటుడు వరుణ్ ధవన్‌తో కలిసి కీర్తిసురేశ్ నటిస్తోన్న బేబిజాన్ సినిమా డిసెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. కీర్తిసురేశ్‌కు ఇది హిందీలో తొలి సినిమా.



## 20న ప్రేక్షకుల

# ముందుకు ఉపేంద్ర

వినూత్న కథాంశాలను ఎంచుకొని సినిమాలు చేస్తుంటారు కన్నడ అగ్రనటుడు ఉపేంద్ర. ఆయన పోషించే పాత్రలు కూడా విలక్షణంగా అనిపిస్తాయి. ఈ నేపథ్యంలో ఉపేంద్ర స్వీయ దర్శకత్వంలో నటిస్తున్న పీరియాడిక్ ఫాంటసీ చిత్రం 'యూఐ'పై ఇప్పటికే భారీ అంచనాలేర్పడ్డాయి. లహరి ఫిల్మ్స్ పతాకంపై జి.మనోహరన్, కేపీ శ్రీకాంత్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ నెల 20న ప్రేక్షకుల ముందుకురానుంది. గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్స్ ఈ చిత్రాన్ని తెలుగులో విడుదల చేస్తున్నది. తాజాగా ఈ సినిమా సెన్సార్ పూర్తయింది. యూ/ఏ సర్టిఫికెట్ లభించింది. చాలా విరామం తర్వాత ఉపేంద్ర దర్శకత్వం వస్తున్న ఈ సినిమాలో ఎన్నో సర్‌ప్రైజ్‌లుంటాయని మేకర్స్ తెలిపారు. సమకాలీన సమాజంలోని సంఘటనలతో పాటు భవిష్యత్తు భారతంలోని సమస్యలను కథాంశంగా తీసుకొని తనదైన శైలిలో ఉపేంద్ర ఈ సినిమాను తెరకెక్కించారని, కొంతభాగం కథ 2040లో నడుస్తుందని, విజువల్స్ అబ్బురపరుస్తాయని చిత్ర బృందం పేర్కొంది. రీష్మా నానయ్య, మురళీ శర్మ, సన్నీ లియోన్, నిధి సుబ్బయ్య తదితరులు ఈ చిత్రలో నటించారు.

## అమ్మతో హ్యాపీనెస్ మార్నింగ్


టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ టైటిల్ రోల్‌లో నటించిన మోస్ట్ ఎవెయిటెడ్ ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్2. సుకుమార్ కాంపౌండ్ నుంచి వచ్చిన ఈ మూవీ డిసెంబర్ 5న తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదలైంది. ఓపెనింగ్ డే నుంచి నేటి వరకు వసూళ్ల వర్షంతో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. ఈ చిత్రం కేవలం 7 రోజుల్లోనే రూ.1000 కోట్ల క్లబ్‌లోకి ఎంటరై రికార్డ్ వసూళ్లతో బాక్సాఫీస్‌పై దండయాత్ర చేస్తోంది. ఈ నేపథ్యంలో విజయోత్సవాల్లో పాల్గొనేందుకు అల్లు అర్జున్ టీం ఢిల్లీకి పయనమైంది. ఈ సంద ర్భంగా గురువారం ఉదయాన్నే తన తల్లి నిర్మలతో కలిసి ఉన్న ఫొటోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశాడు బన్నీ.



ఎంత అందమైన ఉదయం.. బిగ్ డే.. అందమైన ప్రారంభం.. అంటూ క్యాప్షన్ ఇచ్చాడు. అద్భుతమైన విజయాన్ని అందుకున్న కొడుకును చూసి నిర్మల గర్వంగా ఫీలవుతూ సంతోషంలో కనిపించగా..

మరోవైపు తన తల్లిని చూసి ఆనందంలో మునిగిపోయాడు బన్నీ. ఇప్పుడీ ఫొటో నెట్టింట వైరల్ అవుతోంది. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో వచ్చిన సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతి బాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటించారు.

## వైరల్‌గా మంచులక్ష్మి పోస్ట్



మంచు లక్ష్మి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ.. సందేశాత్మక పోస్ట్‌లు పెడుతుంటారు. వృత్తి, వ్యక్తిగత జీవితానికి సంబంధించిన విశేషాలను ఎప్పటికప్పుడు నెటిజన్లతో పంచుకుంటూ ఉంటారు. అయితే, ప్రస్తుతం మంచు కుటుంబంలో తీవ్ర గొడవలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ పరిణామాల వేళ మంచు లక్ష్మి పెడుతున్న పోస్ట్‌లు నెట్టింట వైరల్ అవుతున్నాయి. నిన్న తన కుమార్తె నిర్వాణ నవ్వులు చిందిస్తున్న వీడియో షేర్ చేస్తూ.. పీస్ అని క్యాప్షన్ ఇచ్చిన మంచు లక్ష్మి.. ఇవాళ ఓ మోటివేషన్ కొటేషన్ పంచుకున్నారు. 'ఈ ప్రపంచంలో ఏదీ మనది కానప్పుడు.. ఏదో కోల్పోతావనే భయం నీకెందుకు' అంటూ ఓ రచయిత రాసిన సందేశం షేర్ చేసింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది.

## మీడియాకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన సాయిపల్లవి



అగ్ర కథానాయిక సాయి పల్లవి గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. ప్రేమమ్, ఫిదా, గార్గి సినిమాలతో తనకంటూ స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది. రీసెంట్‌గా అమరన్ సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న ఈ భామ.. ప్రస్తుతం నాగ చైతన్యతో తండేల్ అనే సినిమా చేస్తుంది. అయితే సాయి పల్లవి వెజిటేరియన్ అన్న విషయం తెలిసిందే. ఇప్పటికే చాలా ఇంటర్వ్యూలో ఈ విషయం గురించి ప్రసావించింది. అయితే తాజాగా బాలీవుడ్ రామాయణం సినిమా కోసం సాయి పల్లవి నాన్ వెజ్ మానేస్తుందంటూ తమిళ మీడియా ఒక కథనం ప్రచు రించింది. దీంతో ఈ విషయం వివాదం అవ్వగా.. దీనిపై సాయి పల్లవి స్పందిస్తూ.. మీడి యాకు వార్నింగ్ ఇచ్చింది. తమిళ అగ్ర మీడియా రామాయణ్ సినిమా గురించి రాస్తూ.. "సాయి పల్లవి ఇప్పుడు బాలీవుడ్‌లో రామాయణం అనే ప్రాజెక్ట్‌లో నటించబోతుంది. అలాగే మంసాహారం తినకుండ విదేశాలకు వెళ్లినప్పుడు తనతో పాటు చెఫ్‌ను కూడా వెంట తీసుకువెళుతుంది. ఈ చెఫ్ సాయిపల్లవి కోసం వెజ్ డిన్నర్ తయారు చేస్తారు" అంటూ రాసుకోచ్చింది. అయితే దీనిపై ఘాటుగా స్పందించింది సాయి పల్లవి చాలా సార్లు, దాదాపు ప్రతిసారి.. నా మీద వచ్చే పుకార్లు లేదా తప్పుడు వార్తలను పట్టించుకోను. ఈ విషయం దేవు నికి కూడా తెలుసు. ముఖ్యంగా నా సినిమా రిలీజ్‌లు, అనౌన్స్‌మెంట్‌లు వచ్చినప్పుడు ఇలాం టివి ఎక్కు వగా వ్యాపిస్తాయి. అయితే ప్రతిసారి ఇలా అవుతుంటే మాత్రం స్పందించక తప్పదు. నెక్స్ట్ టైం ఇలాంటి తప్పుడు వార్తలను అగ్ర మీడియాలు కానీ వాటికి చెందిన సోషల్ మీడియా పేజీలు కానీ ప్రచురిస్తే నా తరపు నుంచి చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది అంటూ సాయి పల్లవి రాసుకోచ్చింది.

# నయనతారకు మద్రాసు హైకోర్టు నోటీసులు

బియాండ్ ది ఫెయిరీ టేల్' అనే డాక్యుమెంటరీ విషయంలో లేడీ సూపర్ స్టార్ నయనతార, తమిళ స్టార్ నటుడు ధనుష్ మధ్య వివాదం కొనసాగుతోంది. ఈ డాక్యుమెంటరీలో పర్మిషన్ లేకుండా 'నేనూ రౌడీనే' మూవీలోని మూడు సెకండ్ల క్లిప్పింగ్‌ను వాడుకున్నారంటూ ధనుష్ ఇటీవలే మద్రాసు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. నయన్ దంపతులతోపాటు వారికి చెందిన రౌడీ పిక్చర్స్‌పై దావా వేశారు. దీనిపై తాజాగా మద్రాసు హైకోర్టు విచారణ జరిపింది. ఈ వ్యవహారంపై జనవరి 8వ తేదీ లోపు సమాధానం ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది. ఈ మేరకు నయన్ దంపతులతోపాటు నెట్‌ఫ్లిక్స్‌కు నోటీసులు జారీ చేసింది. విఘ్నేష్ దర్శకత్వంలో వహించిన 'నానుమ్ రౌడీ దాన్'(2016) సినిమా నయన్ జీవితంలో కీలకం. ఈ ట్రైలర్‌లో 'నానుమ్ రౌడీ దాన్' సినిమాలోని మూడు సెకన్ల క్లిప్స్ ఉండటంతో, అందుకు నష్టపరిహారంగా 10కోట్ల రూపాయలు డిమాండ్ చేస్తూ నయనతార టీమ్‌కు ధనుష్ లీగల్ నోటీసులు పంపారు. దాంతో మనసు నొచ్చుకున్న నయనతార.. ధనుష్‌కు భారీ లెటర్‌ని రాసింది. ఇందులో ఆయనపై తీవ్ర విమర్శలు చేసింది. దీంతో ఆగ్రహించిన ధనుష్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు నయన్ దంపతులపై దావా వేశారు.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741